జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 12 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 217 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:08 AM , సూర్యాస్తమయం : 06:03 PM. దిన ఆనందాది యోగము : సౌమ్య యోగము , ఫలితము: సర్వ సౌభాగ్యం, కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## భారత్‌లో అమెరికా రాయబారిగా సెర్గియో గోర్

న్యూఢిల్లీ,అక్టోబరు11(ప్రజాజ్యోతి): భారత్‌లో అమెరికా రాయబారిగా నియమితులైన సెర్గియోగోర్ ప్రధాని నరేంద్రమోదీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్న ఫోటోను బహూకరించారు. అమెరికా రాయబారి గోర్‌తో సమావేశంపై ప్రధాని మోదీ

మిగతా12లో..

## తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్,అక్టోబరు11(ప్రజాజ్యోతి): తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర తమిళనాడు తీరప్రాంతం, పరిసర ప్రాంతాల్లో సగటు

మిగతా 2లో..



‘వ్యవసాయం ఎప్పుడూ మన అభివృద్ధి ప్రయాణంలో కీలకమైన భాగంగా ఉంది. కాలం మారుతున్న కొద్దీ వ్యవసాయానికి ప్రభుత్వ మద్దతు లభించడం చాలా ముఖ్యం. దురదృష్టవశాత్తు గత ప్రభుత్వాలు వ్యవసాయాన్ని విస్మరించాయి. వారి వద్ద దిశా నిర్దేశం లేదు. వ్యవసాయ శాఖలకు సంబంధించిన వివిధ ప్రభుత్వ విభాగాలు తమదైన రీతిలో పని చేశాయి. ఫలితంగా వ్యవసాయ రంగం క్రమంగా బలహీనపడటానికి దారితీసింది. 21వ శతాబ్దపు భారత్ వేగవంతమైన అభివృద్ధి సాధించాలంటే వ్యవసాయ రంగంలో సంస్కరణలు తప్పనిసరి. ఇది 2014లో ప్రారంభమైంది. పూర్వ ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణిని మార్చి, విత్తనం నుంచి మార్కెట్ వరకు అనేక సంస్కరణలు అమలు చేశాం. ఈ మార్పుల ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయి’ - ప్రధాని మోదీ

# వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్య భూమిక

- ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలి
- ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయంసమృద్ధి సాధించాలి
- జీఎస్‌టీ సంస్కరణతో రైతులు, గ్రామీణ రంగానికి ప్రయోజనం
- సాగు వ్యయం తగ్గించేందుకు ఐదేళ్లలో రూ.13లక్షల కోట్ల సబ్సిడీ
- ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన మోదీ

న్యూఢిల్లీ,అక్టోబరు11(ప్రజాజ్యోతి): దేశం వికసిత్ భారత్ వైపు అడుగులు వేయడంలో రైతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే.. కేవలం వరి, గోధుమ పంటల పైనే కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే పప్పులకు సంబంధించిన సాగును మరింత పెంచాలని రైతులకు సూచించారు. ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలన్నారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చులు తగ్గించి.. రైతుల ఆదాయం పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో వ్యవసాయ రంగంలో కేవలం రూ.5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే.. తమ ప్రభుత్వం పదేళ్లలో రైతులకు రూ.13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం నాడు జరిగిన ప్రత్యేక కృషి ప్రోగ్రాంలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా గత నెలలో అమల్లోకి వచ్చిన జీఎస్‌టీ సంస్కరణతో రైతులు, దేశం లోని గ్రామీణ రంగానికి మరింత ప్రయోజనం చేకూరిందని మోదీ చెప్పారు. గత ప్రభుత్వాలకు వ్యవసాయంపై

మిగతా 2లో..

## ప్రధాని మోడీతో రామ్ చరణ్ దంపతుల భేటీ

హైదరాబాద్,అక్టోబరు11(ప్రజాజ్యోతి): భారత ప్రధాని నరేంద్రమోదీని సినీ నటుడు రామ్‌చరణ్ దంపతులు కలిశారు. అనిల్ కామినేని సారథ్యంలో వరల్డ్ ఆర్చరీ ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ప్రధానితో సమావేశమైన చరణ్, ఉపాసన, అనిల్ కామినేనిలు లీగ్‌కు సంబంధించిన వివరాలను



# తెలంగాణ ఐకానిక్‌గా టీ స్క్వేర్ నిర్మాణం

### నవంబర్ నెలాఖరుకల్లా పనులు చేపట్టాలి

### అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్,అక్టోబర్11(ప్రజాజ్యోతి): టీ స్క్వేర్ నిర్మాణం తెలంగాణ ఐకానిక్‌గా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఏఐ హబ్, టీస్క్వేర్ ప్రాజెక్టులపై ఐసీసీసీలో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ, టీజీఐఐసీ సంయుక్తంగా ఈ రెండు ప్రాజెక్టులు చేపడుతున్నాయి. రాయదుర్గం సమీపంలో చేపట్టనున్న టీస్క్వేర్ నిర్మాణ పనులను నవంబర్ నెలాఖరుకు ప్రారంభించాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. టీస్క్వేర్‌లో ఆపిల్ వంటి అంతర్జాతీయ సంస్థల ఔట్‌లెట్లు ఉండాలన్నారు. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ భవనాలను పరిశీలించాలని సూచించారు. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రముఖ ఏఐ సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఐకానిక్ బిల్డింగ్‌గా వి-హబ్ ఉండేలా నిర్మాణం చేయాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో శనివారం మధ్యాహ్నం ఏఐ హబ్, టీస్క్వేర్ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, టీజీఐఐసీ ఎండీ

మిగతా 2లో..

## ఈనెల 15న కేబినెట్ భేటీ..

### స్థానిక ఎన్నికలపై చర్చించే చాన్స్

### హైకోర్టు తీర్పుపైనా సమాలోచనలు

హైదరాబాద్,అక్టోబరు11(ప్రజాజ్యోతి): తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల అంశం రోజుకో మలుపు తిరుగుతోంది. ప్రభుత్వం రిజర్వేషన్లకు సంబంధించి స్పెషల్ జీవోలు తీసుకొచ్చి ఎన్నికలకు సిద్ధమైంది. అటు ఎన్నికల సంఘం సైతం షెడ్యూల్‌తో పాటు నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. అంతా ఎన్నికల మోడ్‌లోకి వెళ్లిన వేళ హైకోర్టు ప్రభుత్వానికి బిగ్ షాక్ ఇచ్చింది. రిజర్వేషన్లను నిలిపివేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. దీంతో హైకోర్టు తీర్పుపై ప్రభుత్వం ఏ విధంగా ముందుగా సాగుతుందనే ఆసక్తి అందరిలో నెలకొంది. ఈ నేపథ్యంలో ఈ నెల 15న తెలంగాణ కేబినెట్ భేటీ కానుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో స్థానిక ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పుపై కేబినెట్ ప్రధానంగా చర్చించనుంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ఉన్న

మిగతా 2లో..



## బెంగాల్లో మరో దారుణ ఘటన

- వైద్య విద్యార్థినిపై గ్యాంగ్ రేప్
- నిందితుల కోసం పోలీసుల గాలింపు

కోల్‌కతా,అక్టోబర్ 11(ప్రజాజ్యోతి): పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మరో గ్యాంగ్ రేప్ ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. దుర్గాపూర్‌లోని ఒక ప్రైవేట్ మెడికల్ కాలేజీ సమీపంలో ఎంబీబీఎస్ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగింది. సదరు విద్యార్థిని ఒడిశా రాష్ట్రం నుంచి వచ్చి పశ్చిమ బెంగాల్‌లో ఎంబీబీఎస్ చదువుతోంది. ఒడిషా రాష్ట్రం జలేశ్వర్ కు చెందిన

మిగతా 12లో..

## కాంగ్రెస్‌లో మరో ఇద్దరు మంత్రుల పంచాయితీ

### మేడారం కాంట్రాక్టుల విషయంలో రచ్చ

### వరంగల్‌లో వేలుపెడుతున్న పొంగులేటి

### మండిపడ్డ కొండా సురేఖ దంపతులు



వరంగల్,అక్టోబర్11(ప్రజాజ్యోతి): మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మధ్య వివాదం మరువక ముందే.. కాంగ్రెస్ క్యాబినెట్ మంత్రుల మధ్య మరో లొల్లి మొదలైంది. మేడారం అభివృద్ధి టెండర్ల విషయంలో వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఆ శాఖకు చెందిన మంత్రుల మధ్య విభేదాలు ముదిరి రచ్చకెక్కాయి. మంత్రి పొంగులేటిపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సీఎం రేవంత్ రెడ్డికి,

మిగతా 12లో..

# రేవంత్ నల్లమల పులి కాదు.. నల్లమల పిల్లి

- రేవంత్ నల్లమల పులి అయితే గర్జించేవాడు
- పిల్లివి, ఎలుకవు కాబట్టే మౌనంగా ఉంటున్నారు
- కృష్ణా, గోదావరి నీళ్లు దోస్తున్నా సీఎంలో ఉలుకేదీ?
- రాష్ట్ర ప్రయోజనాల్ని కాపాడటంతో పూర్తిగా విఫలం
- కృష్ణా, గోదావరి జలాలను తరలించుకుపోతున్నారు
- ఆల్మట్టి డ్యామ్‌తో తెలంగాణ ఎడారిలా మారుతుంది
- రేవంత్‌కి ఢిల్లీకి బ్యాగులు మాత్రమే మోయడమే తెలుసు
- రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు




హైదరాబాద్,అక్టోబరు11(ప్రజాజ్యోతి): మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. హరీష్ రావు మాట్లాడుతూ.. “రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు... నల్లమల పిల్లి” అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పొరుగున ఉన్న రాష్ట్రాలు కృష్ణా, గోదావరి జలాలను తరలించుకుని పోతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి మాత్రం తెలంగాణ ప్రయోజనాల్ని కాపాడటంతో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఇటీవల రేవంత్.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను పరామర్శించేందుకు ఇటీవల కర్ణాటకకు వెళ్లిన రేవంత్ రెడ్డి, అక్కడి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి శివకుమార్‌తో ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపు అంశంపై ఎందుకు మాట్లాడలేదని హరీశ్ రావు ఏకిపారేశారు. ఆల్మట్టి డ్యామ్ వల్ల తెలంగాణ ఎడారిలా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సొంత పార్టీ అధికారంలో ఉన్న మరో రాష్ట్రంకు.. రేవంత్ రెడ్డి కనీసం కూర్చుని మాట్లాడి సమస్య పరిష్కరించలేని స్థితిలో ఉన్నారన్నారు. కనీసం రాహుల్ గాంధీతో అయిన మాట్లాడిఈ సమస్యకు పరిష్కారం కోసం చొరవ చూపలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి కేవలం ఢిల్లీకి బ్యాగులు మోయడమే కాదని, కానీ తెలంగాణ బాగోగులను కూడా పట్టించుకోవాలని సెటైర్ లు వేశారు. ముఖ్యంగా.. ఏపీ 463 టీఎంసీలు, కర్ణాటక 112 టీఎంసీలు,

మిగతా 12లో..

## కృష్ణాగోదావరి జలాల్లో రాజీలేదు

### ఆల్మట్టి ఎత్తును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం

- హరీష్ రావు అబద్దాల ప్రచారం మానుకోవాలి
- పదేళ్లలో కాళేశ్వరం కడితే.. మూడేళ్లకే కూలింది
- అయినా రికార్డుస్థాయిలో ధాన్యం ఉత్పత్తి
- మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్



హనుమకొండ,అక్టోబర్11(ప్రజాజ్యోతి): తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు తాము పోరాడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్రానికి ఇపటికే లిఖిత పూర్వక ఫిర్యాదు చేశామని చెప్పారు. అలాగే ఆలమట్టి ఎత్తు పెంపునకు వ్యతిరేకంగా కూడా తాము ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో కట్టకుండా చూస్తామని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. అయితే నీటి పంపకాల పంచాయతీలో మంత్రి హోదాలో హాజరైన ఏకైక వ్యక్తిని తానేనని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. మీరు నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికి రాకుండా పోయిందంటూ

మిగతా 12లో..

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పోరేషన్

### సీఎం రేవంత్‌కు చిన్నారెడ్డి లేఖ

హైదరాబాద్,అక్టోబరు11(ప్రజాజ్యోతి): ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ జి.చిన్నారెడ్డి కోరారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేస్తూ ఓ లేఖ రాశారు. రాష్ట్రంలో వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్నారు. అయితే, వారిని ప్రైవేటు ఏజెన్సీలు నియమించడం

మిగతా 12లో..

## 14న బీసీ కులాల బంద్..

### కిషన్ రెడ్డి మద్దతు కోరిన కృష్ణయ్య

హైదరాబాద్ ,అక్టోబరు11(ప్రజాజ్యోతి): బీసీ రిజర్వేషన్లకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసనగా ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిస్తున్నట్లు బీసీ సంఘాల నాయకుడు ఆర్ కృష్ణయ్య ప్రకటించారు. అన్ని బీసీ సంఘాల మద్దతుతో బంద్ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అందరూ కలిసి బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు.

మిగతా 12లో..

# ఫార్ములా ఈ రేస్‌తో దేశానికి ఖ్యాతి

- గ్లోబల్ మొబిలిటీహబ్‌గా మారిన హైదరాబాద్
- భారతదేశ ‘మొబిలిటీ వ్యాలీ’గా నగరం
- తొలిసారిగా విజయవంతంగా నిర్వహణ
- హైదరాబాద్ నగరంపై అంతర్జాతీయ దృష్టి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కోయంబత్తూరు ఎఫ్ఎంఏఈకి హాజరు



కోయంబత్తూరు,అక్టోబరు11(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తెలంగాణ ఆవిష్కరణల ప్రస్థానాన్ని జాతీయ వేదికపై చాటిచెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు భారతదేశంలో తొలిసారిగా హైదరాబాద్‌లో విజయవంతంగా నిర్వహించిన ఫార్ములా-ఈ రేస్ నిర్వహణ గురించి ప్రస్తావించారు. తాము నిర్వహించిన ఫార్ములా ఈ రేసు కేవలం ఒక క్రీడా కార్యక్రమం కాదని, ఆవిష్కరణలు, క్లీన్ మొబిలిటీ, అత్యాధునిక సాంకేతికతకు తెలంగాణ కేంద్రంగా ప్రపంచ వేదికపై

మిగతా 2లో..

# సంపాదకీయం

## చేపలను మింగుతున్న కాలుష్యం!

పరిశ్రమల కాలుష్యం నదులను, చెరువులను, చివరకు సముద్రాన్ని కూడా కలుషితం చేస్తోంది. మన జీవితాలు ఏమయితేనేమి అన్న ధోరణిలో పరిశ్రమల యజమానులు కాలుష్యాన్ని విచ్చలవిడిగా వెదజల్లుతున్నారు. ఒకప్పుడు పటాన్ చెరువు కాలుష్యంపై ఏళ్లుగా పోరాటాలు జరిగాయి. తరవాత ఎల్‌బినగర్ సిరిస్ కంపెనీ కాలుష్యంపైనా పోరాటాలు సాగాయి. హుస్సేన్ సాగర్ కాలుష్యం అలాగే ఉండిపోయింది. కొబ్బరినీళ్లలా హుస్సేన్ సాగర్ నీళ్లను చేస్తానన్న కెసిఆర్ కూడా పట్టించుకోలేదు. ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరించినా అడుగులు పడడం లేదు. ఇప్పుడు ఉప్పాడ కాలుష్యం పై మత్స్యకారులు పోరాటం చేస్తున్నారు. దీనిపై డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ గట్టిగానే స్పందించారు. అయితే ఆయన పట్టుదల ఎంతవరకు అన్నది తేలాల్సి ఉంది. పట్టుదలతో కాలుష్యాన్ని అరికట్టగలిగితే చిరస్థాయిగా నిలిచిపోతారు. సముద్రాన్ని కాపాడుకున్నవారం అవుతాం. అలాగే విశాఖలో సముద్రజలాల కాలుష్యం కూడా ఇంతకుమించి ఉంది. వీటిపై ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై కాలుష్య నియతం÷–రణ అధికారులతో పవన్ కళ్యాణ్ చర్చించారు. కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట..మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కళ్యాణ్ తెలుసు కున్నారు. దీనిపై ఎలాంటి అడుగులు వేస్తారన్నది ఇప్పుడు అందరి దృష్టి ఉంది. నిజానికి ఉప్పాడ తీరంలో ఉంటున్న వారంతా సముద్రాన్నే నమ్ముకుని చేపల వేట ద్వారా కుటుంబాలను పోషించుకుంటున్న మత్స్యకారులు. ఏళ్ల తరబడి వేటే ఆధారంగా జీవిస్తున్నారు. వీరి ఉపాధికి ఫార్మా కంపెనీలు గండి కొడుతున్నాయి. ఈ పరిశ్రమల వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెడుతుండడంతో చేపల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడుతోంది. కాకినాడ జిల్లా కెఎస్‌ఇజడ్ పరిధిలో లైఫిజ్, అరబిందో ఫార్మా కంపెనీల నుంచి వచ్చే వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెట్టేందుకు యు.కొత్తపల్లి మండలంలో కోనపాపపేట, తొండంగి మండలం పెరుమళ్లపురం మధ్యలో మూడు కిలోమీటర్ల పొడవున భారీ పైపు లైన్‌ను రెండేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. దీనిద్వారా ఫార్మా వ్యర్థాలు, విషపూరిత జలాలను శుద్ధి చేయకుండా సముద్రంలోకి నేరుగా విడుదల చేస్తున్నారు. అరబిందో పరిశ్రమ నుంచి కూడా భారీ పైపులైను ద్వారా వ్యర్థాలను సముద్రంలోకి విడిచి పెడుతున్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం చేపల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. నిర్వహణ ఖర్చులు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. ఫార్మా కంపెనీలు, తీర ప్రాంతానికి ఆనుకుని ఉన్న హేచరీల ద్వారా రసాయనిక జలాలు, ఇతర వ్యర్థాలు సముద్రంలోకి వదిలేస్తున్నారు. దీనివల్ల చేపలు దూరంగా వెళ్లిపోయాయి. కొన్ని చేపలు చనిపోతున్నాయి. పరిశ్రమల కాలుష్యంపై వైసిపి హయాం నుంచీ పోరాటం చేస్తున్నారు.. ఎవరూ పట్టించుకోవట్లేదు. ప్రభుత్వం మారిన తర్వాతైనా న్యాయం జరుగుతుందని ఆశించారు. వ్యర్థాలను శుద్ధి చేసిన తర్వాతే వ్యర్థాలను సముద్రంలోకి వదలాలని కోరుతున్నారు. యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ నుంచి తొండంగి మండలం అద్దారిపేట వరకు సుమారు 32 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం ఉంది. ఈ రెండు మండలాల్లో 18 గ్రామాలకు చెందిన దాదాపు 50 వేల మంది మత్స్యకారులు చేపల వేటే ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. ఫార్మా కంపెనీల వ్యర్థాల వల్ల చేపలు చనిపోతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు. మూడేళ్ల నుంచి చేపల ఉత్పత్తి తగ్గిపోయిం దని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో చిన్నబోటుపై వేటకు వెళ్తే రోజుకు రూ.5 వేల నుంచి రూ.8 వేల విలువైన మత్స్య సంపద దొరికేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని చెబుతున్నారు. ఒక్కసారి వేటకు వెళ్తే చిన్నబోటుకు రూ.2 వేలు, పెద్ద బోటుకు రూ.25 వేల నుంచి రూ.30వేల వరకూ ఆయిల్‌కు ఖర్చవుతుందని తెలిపారు. పెద్ద బోట్లలో 12 మంది వరకూ వేటకు వెళ్తారని, 15 రోజుల వరకూ సముద్రం లోనే ఉండాల్సి ఉంటుందన్నారు. ఆయిల్, ఐస్, ఇతర నిర్వహణకు మొత్తంగా రూ.1.50 లక్షల వరకూ ఖర్చు అవుతుందని తెలిపారు. ఖర్చులుపోనూ గతంలో రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ ఆదాయం సమకూరేదని, ప్రస్తుతం చేపలు దొరక్కపోవడంతో ఖర్చులు కూడా రావట్లేదని ఉప్పాడ మత్స్యకారులు తెలిపారు.గత జగన్ ప్రభుత్వ హయాం నుంచి ఈ సమస్యల పరిష్కారం కోసం మత్స్యకారులు ఆందోళనలు సాగిస్తున్నారు. మత్స్యకారులు గతేడాది ఏప్రిల్‌లో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. బీచ్ రోడ్డుని పూర్తిగా నిర్బంధించి పది రోజులపాటు నిరసన గళాన్ని వినిపించారు. ఎన్నికల కోడ్‌తో ఆందోళన విరమించారు. ఎన్నికల సమయంలో ఉప్పాడలో నిర్వహించిన బహిరంగ సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడారు. కాలుష్య పరిశ్రమలను నిలిపేస్తామని హామీ ఇచ్చారు. ఆయన డిప్యూటీ సిఎం అయినప్పటికీ హామీ అమలు కాలేదు. దీంతో, మత్స్యకారులు మళ్లీ ఆందోళనబాట పట్టారు. వేల సంఖ్యలో ఉప్పాడ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ స్పందించి ఇటీవలే వారితో చర్చించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి వంద రోజుల సమయం కావాలని కోరారు. న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీ ఎంతవరకు అమలవుతుందో చూడాలి. అయితే వెంటనే అధికారులతో సమస్యపై చర్చించడంతో కొంత ఆశ చిగురిస్తోంది.

# ఈనెల 15న కేబినెట్ భేటీ..


మొదటిపేజీ తరువాయి..

మార్గాలేంటీ అనే అంశంపై చర్చించనున్నారు. అదేవిధంగా రిజర్వేషన్ల అంశంపై సుప్రీం కోర్టులో పోరాడేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. సుప్రీంలో స్పెషల్ లీవ్ పిటిషన్ వేయాలని నిర్ణయించింది. కాగా పాత విధానంలో స్థానిక ఎన్నికలకు అడ్డంకులేవీ లేవని హైకోర్టు తెలిపింది. ఓపెన్ కేటగిరీలో స్థానిక ఎన్నికలు జరుపుకోవచ్చని చెప్పింది. ఎన్నికల ప్రక్రియలో తాము జోక్యం చేసుకోవడం లేదన్న న్యాయస్థానం.. రిజర్వేషన్ల50శాతం పరిమితిని పరిగణనలోకి తీసుకుంటున్నట్లు స్పష్టం చేసింది. ఈ క్రమంలోజీవోలు 9, 41, 42 అమలు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా పాత విధానంలో ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 10శాతం, బీసీలకు 25శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి.

# తెలంగాణ ఐకానిక్‌గా టీ స్క్వేర్ నిర్మాణం

మొదటిపేజీ తరువాయి..

శశాంక, టీ÷ఫైబర్ ఎండీ వేణుప్రసాద్, ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నవంబర్ నెల చివరి కల్లా వి హబ్ పనులు ప్రారంభం



కావాలని అధికారుల ను రేవంత్ రెడ్డి ఆదేశించారు. వి హబ్ నిర్మాణం కోసం జైకా ఫండ్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వి హబ్ నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని.. పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని చెప్పారు. వి హబ్‌లో ఆపిల్ లాంటి ఇంటర్నేషనల్ బ్రాండ్స్ తమ ఔ÷–లటెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. యుటిలిటీ జోన్ ఏర్పాటు చేయడంతోపాటుగా వి హబ్ 24 గంటలపాటు పని చేయాలన్నారు. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీల్లో భవనాలను పరిశీలించాలని ఆదేశించారు. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఏఐ సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు.

# ఫార్ములా ఈ రేస్‌తో దేశానికి ఖ్యాతి



మొదటిపేజీ తరువాయి..

అడుగుపెట్టిందనడానికి ప్రతీక అని కేటీఆర్ స్పష్టం చేశారు. కోయంబత్తూరులో శనివారం జరిగిన 10వ ఎఫ్‌ఎంఎఈ నేషనల్ స్టూడెంట్ మోటార్‌స్పోర్ట్స్ పోటీలు 2025కి ముఖ్య అతిథిగా హాజరైన నగరం వైపు మళ్లించింది" అని పేర్కొన్నారు. ఈ ఫార్ములా-ఈ ఈవెంట్ ఒక ఆరంభం మాత్రమేనని, తెలంగాణ స్థిరమైన, సాంకేతికత ఆధారిత పారిశ్రామిక వృద్ధి లక్ష్యాన్ని కలిగి ఉందని, త్వరలోనే హైదరాబాద్ భారతదేశ



మొబిలిటీ వ్యాలీ'గా ఆవిర్భవించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. మోటార్‌స్పోర్ట్స్ అంటే కేవలం వేగం కాదుబీ అది తమ సామర్థ్యాలను పరీక్షించుకోవడం, హద్దులను ఛేదించడం, ఎంత దూరం వెళ్లగలమో తెలుసుకోవడం అని, జీవితంలో యువత కూడా రేసు కారు మాదిరి దూసుకుపోవాలని కేటీఆర్ అన్నారు.ఐటీ మంత్రిగా తన హయాంలో, ప్రపంచంలోనే అతిపెద్ద స్టార్టప్ ఇంక్యుబేటర్ అయిన టీ-హబ్, భారతదేశంలోనే అతిపెద్ద ప్రోటోటైపింగ్ కేంద్రమైన టీ-వర్క్స్ వంటి సంస్థల ద్వారా తెలంగాణ అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను ఎలా నిర్మించిందో కేటీఆర్ వివరించారు. "ఒక ఆలోచన టీ-హబ్ నుండి టీ-వర్క్స్‌కు వెళ్లడానికి ఒక టీ తాగేంత సమయం మాత్రమే పడుతుంది" అంటూ ఆలోచన అమలు వేగాన్ని చమత్కరించారు.వందలాది మంది యువ ఇంజనీర్లకు సందేశమిస్తూ, అవకాశాల కోసం ఎదురుచూడకుండా, వాటిని మీరే సృష్టించుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. "మీరు సొంతంగా ఒక క్యూను సృష్టించగలిగినప్పుడు, ఇతరులు ఏర్పాటు చేసిన క్యూలో ఎందుకు నిలబడాలి?" అని ప్రశ్నించారు. "ఉద్యోగాలు వెతికేవారుగా కాకుండా, ఉద్యోగాలు ఇచ్చేవారుగా మారండి. మీరు పెద్ద కలలు కనడం ప్రారంభించిన తర్వాత, మీ సొంత సామర్థ్యాన్ని చూసి మీరే ఆశ్చర్యపోతారు" అని ఆయన ఉద్బోధించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ప్రయాణాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తుచేశారు. ఒకప్పుడు రాష్ట్ర ఏర్పాటు సాధ్యం కాదని చాలామంది సందేహించారని, కానీ, "ఇప్పుడు 11 సంవత్సరాల తర్వాత, అనేక రంగాలలో దేశానికి ఆదర్శంగా నిలబడ్డాము. తెలంగాణ సాధించిన ప్రగతి విశ్వాసానికి పట్టుదలకు దర్శనీకత నిదర్శనం అన్నారు. నేటి యువతరం, జెడ్ జెడ్ కు ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తూ, కేటీఆర్... ఆదాయం కంటే ప్రభావానికి, అధికారం కంటే ప్రామాణికతకు ప్రాధాన్యత ఇవ్వాలని, వేగం, విస్తరణ పట్ల ఆకలిని కలిగి ఉండాలని సూచించారు. మీరు ఇతరులు అనుకున్నదాని కంటే తెలివైనవారు, బాధ్యత కలిగినవారు. భారతదేశాన్ని ముందుకు నడిపించేది మీరే" అని విద్యార్థులకు తెలిపారు. మోటార్‌స్పోర్ట్స్ అయినా, పాలన అయినా, జీవితంలో అయినా విజయం కేవలం యాదృచ్ఛికంగా రాదని, "మనం అవకాశాలను రూపొందించుకోవాలి, ధైర్యంతో అమలు చేయాలి. అప్పుడే భవిష్యత్తు ఉంటుందని" కేటీఆర్ స్పష్టం చేశారు.

సందర్భంగా, దేశంలోని యువ ఇంజనీర్లు, ఆవిష్కర్తలను ఉద్దేశించి కేటీఆర్ ప్రసంగించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. 'ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఎలక్ట్రిక్ కార్లు హైదరాబాద్ వీధుల్లో పరుగులు తీసినప్పుడు, భవిష్యత్తు కోసం తెలంగాణ సిద్ధంగా ఉందని రుజువైంది. ఈ ఫార్ములా ఈ రేసు దాదాపు రూ. 700 కోట్ల ఆర్థిక కార్యకలాపాన్ని సృష్టించి, అంతర్జాతీయ దృష్టిని హైదరాబాద్



# వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్య భూమిక

మొదటిపేజీ తరువాయి..

ఎలాంటి విజన్ లేదని విమర్శించారు. రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13లక్షల కోట్ల సబ్సిడీ స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుందని వివరించారు. వ్యవసాయరంగానికి సంబంధించిన వివిధ శాఖలు ఇష్టారీతిలో వ్యవహరించడం వల్ల దేశంలోని వ్యవస్థాయ వ్యవస్థ బలహీనమవుతూ సాధించినంత మాత్రాన తృప్తి పడిపోరాదని సూచించారు. వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి పెట్టినప్పుడే గణనీయమైన ఫలితాలు ఉంటాయన్నారు. ఇవాళ యాస్పిరేషనల్ జిల్లాల్లో ప్రసూతి



ఇచ్చిందని ప్రధాని మోదీ అన్నారు. యూపీఏ పదేళ్లలో రూ.5 లక్షల కోట్లు మాత్రమే సబ్సిడీగా ఇచ్చిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వ్యవసాయరంగానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని వివరించారు. రైతులకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అయితే బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, వచ్చుందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిలో మార్పులు చేస్తూ విత్తనాల దగ్గర నుంచి మార్కెట్ వరకూ రైతులకు ప్రయోజనాలు చేకూరే లెక్కలేనని సంస్కరణలు తెచ్చామని చెప్పారు. దేశ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు దాదాపు రెట్టింపయ్యాయని, ఆహారధాన్యాలు, పళ్లు, కాయగూరల ఉత్పత్తి సుమారు 90 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగిందని, గతంలో ఇది 64 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండేదని చెప్పారు. 2014 నుంచి తేనె ఉత్పత్తి రెట్టింపు అయిందని అన్నారు. అభివృద్ధి భారతాన్ని కోరుకుంటే ప్రతి రంగంలోనూ ఇండియా బలపడాల్సి ఉంటుందన్నారు. ఏవో కొన్ని మరణాలు తగ్గాయని, చైల్డ్ హెల్త్ మెరుగైందని, విద్యాప్రమాణాలు పెరిగాయని చెప్పారు. దీంతో ఈ జిల్లాలు ఇతర జిల్లాల కంటే మెరుగైన రీతిలో దూసుకెళుతున్నాయని, ఈ మోడల్ ఆధారంగా వ్యవసాయంలో వెనుకబడిన 100 జిల్లాలను అభివృద్ధి చేసేందుకు దృష్టి సారించామని, ఇందువల్ల అవి మరింత మెరుగైన జిల్లాలుగా మారనున్నాయని చెప్పారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే అన్ని రంగాల్లో నిరంతరం కొత్త మార్పులు చోటుచేసుకోవాలని ప్రధాని పేర్కొన్నారు. ఈ ఆలోచనలో భాగంగానే ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని

తీసుకువచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనకబడిన జిల్లాలుగా ప్రకటించి.. ఆపై వాటిని పూర్తిగా మరిచిపోయాయని ప్రధాని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ వెనకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టిసారించి, వాటిని ఆశావహ జిల్లాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టులను



అమలుచేస్తోందన్నారు. వీటన్నింటినీ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కిందకు తీసుకువస్తున్నట్లు తెలిపారు. వెనకబడిన జిల్లాలలోని అనేక ప్రాంతాల్లో గత పాలకులు రోడ్లు కూడా వేయించలేదని.. అటువంటి వాటిని తమ ప్రభుత్వం డిజిటల్ ఇండియా దిశగా నడిపిస్తోం దన్నారు. గ్రామీణప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, నివాసం, విద్యుత్, రోడ్డు వంటి అన్నిరకాల సదుపాయాలు కల్పించడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పదకొండేళ్లలో రైతులు పలు విజయాలు సాధించారని.. పదివేలకు పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పడ్డాయన్నారు.

## భారత్‌లో అమెరికా రాయబారిగా సెర్గియో గోర్

మొదటిపేజీ తరువాయి..

సంతోషం వ్యక్తంచేశారు. గోర్ హయాంలో భారత్-అమెరికా మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడుతుందని ప్రధాని ఎక్స్‌లో పోస్టుచేశారు."ప్రధాని మోదీని గొప్ప, వ్యక్తిగత స్నేహితుడిగా అధ్యక్షుడు ట్రంప్ భావిస్తారు. నిజానికి, నేను దిల్లీకి బయలుదేరే ముందు కూడా వారి మధ్య అద్భుతమైన ఫోన్ సంభాషణ జరిగింది. భారత్‌లో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రాయబారిగా పనిచేయడం గౌరవంగా ఉంది. మన రెండు దేశాల మధ్య చాలా కీలక సంబంధాలను పెంపొందించుకోవడం, మరింత ధృడంగా చేయడం కోసం నేను ఎదురు చూస్తున్నానని అన్నారు. ప్రధాని మోదీతో భేటీ తర్వాత గోర్ మీడియాతో మాట్లాడారు. భారత్‌లో అమెరికా రాయబారిగా నియమితులైన సెర్గియో గోర్ ఇవాళ దిల్లీకి వచ్చారు. విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశమయ్యారు. అనంతరం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. వాణిజ్యం, రక్షణ, ఖనిజాలు తదితర అంశాలపై చర్చించినట్లు ప్రధాని మోదీతో సమావేశం అనంతరం ఆయన వెల్లడించారు.

## తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని పేర్కొంది. ఉత్తర కోస్తాంధ్ర, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని.. దక్షిణ ఒడిశా నుంచి ఏపీ తీర ప్రాంతం మీదుగా ఉత్తర తమిళనాడు వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని చెప్పింది. శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో.. సోమవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## ప్రధాని మోడీతో రామ్ చరణ్ దంపతుల భేటీ

ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వరస్వామి జ్ఞాపికతో పాటు, ప్రత్యేకంగా తయారు చేయించిన విల్లును మోదీకి



అందించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను రామ్‌చరణ్ పంచుకుంటూ, 'పీఎం మోదీజీ మార్గ నిర్దేశకత్వం, క్రీడలపై ఆయనకున్న ఆసక్తి విలువిద్యను ప్రపంచవ్యాప్తం చేయడానికి ఉపకరిస్తుంది. అథ్లెట్స్ అందరికీ శుభాకాంక్షలు. ఈ క్రీడలో మరింత మంది వచ్చి చేరతారని ఆశిస్తున్నాం' అని పేర్కొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై సుప్రీంను ఆశ్రయించండి

### ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యిందన్న కవిత

హైదరాబాద్,అక్టోబర్ 11(ప్రజాజ్యోతి): తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో, ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన స్టేపై సుప్రీంకోర్టును రేవంత్ సర్కార్ ఆశ్రయించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యిందని.. ఇకనైనా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆమె స్పందించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లతోపాటు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదం తెలిపి 6 నెలలు గడిచిందని గుర్తు చేశారు. ఈ రెండు బిల్లులు రాష్ట్రపతి వద్దకు చేరినా ఆమోదం పొందలేదని తెలిపారు. ఈ బిల్లుల చట్టబద్ధత కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిన్న ప్రయత్నం కూడా చేయలేదని విమర్శించారు. 2018 పంచాయతీ రాజ్ చట్టానికి సవరణ చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించే సవరణ బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉందని చెప్పారు. అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి వద్ద, చట్ట సవరణ బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉండగానే రేవంత్ సర్కార్ తెచ్చిన జీవో నం.9 పై హైకోర్టు స్టే విధించిందని పేర్కొన్నారు. ఈరోజు ఉదయం 8.30 గంటల ప్రాంతంలో హైకోర్టు ఉత్తర్వుల కాపీ అందిందని చెప్పారు. అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన బిల్లులను ఆరు నెలలుగా కోల్డ్ స్టోరేజీలో పెట్టిన కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతిపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించి న్యాయ పోరాటం చేయాలని పేర్కొన్నారు. అటు రాష్ట్ర ప్రభుత్వం సైతం స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా ముందుకెళ్లాలనే దానిపై యోచిస్తోంది. లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో, ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన స్టేపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇందుకోసం అత్యున్నత న్యాయస్థానంలో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. హైకోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేసి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పర్మిషన్ ఇవ్వాలని కోరనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రక్రియ, నామినేషన్ల స్వీకరణ కూడా మొదలైనందున హైకోర్టు జోక్యం సరికాదని సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించనుంది.

## చిన్నారులకు అందించే టీకాల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలి

– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత



**జైపూర్, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) :** చిన్నారులకు ఇచ్చే టీకాల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత అన్నారు,శనివారం జైపూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి పలు సూచనలు అందించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన వాక్సినేషన్ కార్యక్రమాన్ని సందర్శించి పిల్లలకి ఇచ్చే టీకాలను అందుబాటులో ఉన్న వ్యాక్సిన్లను పరిశీలించారు,ఫార్మాసిస్టులు నర్సింగ్ ఆఫీసర్లు వైద్య సిబ్బంది వైద్యులు ప్రతి బుధవారము శనివారం రోజున టీకాల కార్యక్రమం పైన దృష్టి పెట్టాలని టార్గెట్ ప్రకారం గా టీకాలు అందించాలని తమకు అందించిన సమయంలో టీకాలు పూర్తి చేయాలని ఆదేశించారు,ఈ కార్యక్రమంలో ప్రశాంతి డిపిఓ ఫార్మసిస్టులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 20వ తేదీనే దీపావళి, లక్ష్మీ పూజలు

– నిర్మల్ వైదిక బ్రాహ్మణ సంఘం వెల్లడి





**నిర్మల్, అక్టోబర్ 11, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ కేంద్రంలోని స్థానిక బ్రహ్మపురిలోని బ్రాహ్మణ సేవా సంఘంలో పండుగల గురించి నిర్మల్ వైదిక బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో చర్చ జరిపి ఈనెల 20వ తేదిననే దీపావళి పండుగ, నరక చతుర్దశి మంగళహారతులు మరియు ధనలక్ష్మి పూజలను చేసుకోవాలని ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ సందర్భంగా వైదిక బ్రాహ్మణోత్తములైన ఓరుగంటి గుణవంత్ రావు జ్యోషి, ఇందుర్తి ఆచార్య కళ్యాణ్ మాట్లాడుతూ ఈనెల 18న గోవత్స ద్వాదశి, గోపూజలు, శని ప్రదోషం 19న శని త్రయోదశి, ధన్వంతరి జయంతి, మాస శివరాత్రి, పొట్ల భోగి పండుగ. 20న ఉదయాత్ పూర్వం మంగళహారతులు, అభ్యంగన స్నానములు, నరక చతుర్దశి, దీపావళి పండుగ, సాయంకాలం అమావాస్య ఉన్నందున శ్రీ మహా ధనలక్ష్మి, సరస్వతి పూజలు ఆచరించాలని తెలిపారు. 21న దర్శ అమావాస్య పిండపితృకర్మ ఉపవాస తర్పణములు, రాత్రిపూట శ్రీ కేదారేశ్వర వ్రతములు, 22న బలి పాడ్యమి మంగళ హారతులు, శ్రీ మహాలక్ష్మి, సరస్వతి పూజలు గోవర్ధన పూజ మరియు ఆకాశ దీపారాధన ప్రారంభం 23న యమద్వితీయ బదిని హస్తభోజనం పండుగలు ఆచరించాలని వారు తెలిపారు.ఈ విధంగా వైదిక బ్రాహ్మణోత్తములు అందరూ కలిసి ఈ పూజల నిర్ణయం చేసినట్లు వారు తెలిపినారు. ఈ విధంగా సూచించినట్లు ప్రజలు పండగలు పూజలు ఆచరించి ఆ యొక్క ధనలక్ష్మి సరస్వతి లక్ష్మీనారాయణ అనుగ్రహాన్ని పొందాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ వైదిక బ్రాహ్మణులు సిర్గ. రాఘవేంద్ర శర్మ, గాడిచర్ల గౌతమ్ శాస్త్రి, గాడిచర్ల రవి చంద్ర శాస్త్రి, ఓరుగంటి. ప్రశాంత్ జోషి, పట్వారి గోపాలకృష్ణ రావు,జోషి నాలం వెంకటరమణ, నాలం పవన్ కుమార్, తదితర బ్రాహ్మణోత్తములు పాల్గొన్నారు.

## పోలీస్ అక్క

- భద్రతకే కాదు, భవిష్యత్తుకూ తోడుగా పోలీస్ అక్క.
- కేజీబీవీ విద్యార్థులతో ఒక రోజు పోలీస్ అక్క టీమ్స్
- విద్యార్థుల సమస్యలు తెలుసుకున్న పోలీస్ అక్కలు.





**నిర్మల్, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తన వినూత్న ఆలోచనల మేరకు రూపొందిన పోలీస్ అక్క కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి అన్ని పోలీస్ అక్క టీమ్‌లు తమ తమ స్టేషన్ పరిధిలోని కేజీబీవీ పాఠశాలల్లో దసరా సెలవుల నుండి వచ్చిన పిల్లలతో కలిసి 24 గంటలు స్కూల్ లోనే గడపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా పోలీసులు.పాఠశాలలో పిల్లలతో కలిసి భోజనం చేసి రాత్రి అక్కడే బస చేశారు. పిల్లలతో మమేకమై స్నేహపూర్వకంగా సమయం గడిపారు.మహిళల భద్రత, చట్టాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ పై గురించి చెప్పడం జరిగింది.చదువుపై ఆసక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా మోటివేషన్ అందించారు. వారి సమస్యలు, భవిష్యత్తు ఆశయాల గురించి క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి చిరునవ్వులు పంచుతూ, మానవత్వాన్ని చాటారు.ఉదయమే యోగ మరియు ఫిజికల్ ఎక్సర్సైజ్ లు నేర్పించటం జరిగింది.

**ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మాట్లాడుతూ..** విద్యార్థుల హృదయాల్లో భద్రతా భావనను బలపరిచే లక్ష్యంతో 'పోలీస్ అక్క' కార్యక్రమాన్ని ప్రారంభించాము. చిన్నారులతో నేరుగా సమయం గడిపే ఈ కార్యాచరణ ద్వారా, వారు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గరుండి తెలుసుకునే అవకాశం కలుగుతోంది. దీని ఫలితంగా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది, అలాగే వారిలో ఉండే భయభ్రాంతులు, అభద్రతా భావం క్రమంగా తొలగిపోతుంది అని పేర్కొన్నారు.

## పేద ప్రజల ప్రైవేటు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలి

– ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్





**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 11, (ప్రజాజ్యోతి) :** పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రి లలో చికిత్స పొందినప్పుడు ఆ ఖర్చును ప్రభుత్వమే పూర్తి గా భరించే విధంగా చర్యలు తీ సుకోవాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.ఆదిలాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో ఏర్పాటు చేసిన కా ర్యక్రమంలో సిఎంఆర్ఎఫ్ లబ్ధి దారులకు చెక్కులను అందజేశారు. సీఎంఆర్ఎఫ్ లబ్ధి దారులకు రూ.20 లక్షల విలువ గల చెక్కులను అందజేశారు. అత్యవసర సమయాల్లో అండ గా నిలవడానికి ప్రజలు సైతం ఆరోగ్య ఇన్సూరెన్స్‌లు చేయిం చుకోవాలని ఆయన సూచిం చారు. బిజెపి నాయకులు సం తోష్, దయాకర్, సత్యం, కరు ణాకర్ రెడ్డి, రమేష్, దేవన్న, రవి రెడ్డి, మహేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం అర్ధ నగ్న ప్రదర్శన



**మంచిర్యాల, 11, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల్ పట్టణంలోని ఐబి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం దగ్గర జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం బీసీ రిజర్వేషన్ అమలు కోసం అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు. 42 శాతం రిజర్వేషన్లను హైకోర్టు స్టే విధించ డానికి నిరసిస్తూ అర్ధనగ్న ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ నాయకులు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బీసీలకు అనేక హామీలు ఇచ్చి విస్మరిం చిందని, అందులో భాగంగా 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహిస్తామని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ తీరా హైకోర్టుకు వెళ్లి అబాస్ పాలైందని అన్నారు బీసీలను మభ్యపెట్టి మాయ చేసి అధికారంలోకి రావడానికి మాత్రమే అని, కాంగ్రెస్ కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే గవర్నర్ పై ఒత్తిడి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు . ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీకి 50 సార్లు వెళ్లినప్పటికీ ఏ ఒకసారి కూడా బీసీ అంశాన్ని ప్రధానీ దృష్టికి , కేంద్ర మంత్రులు దృష్టికి తీసుకువెళ్లిన సందర్భం లేదని, అలాగే రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలతో అఖిలపక్షంగా తీసుకెళ్లి ప్రధాని మోడీపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నామన్నారు . బీసీ పక్షపాతి అని చెప్పుకుంటున్న బిజెపి ఈ రాష్ట్రంలో ఉన్న ఎనిమిది మంది ఎంపీలు ఏనాడు బీసీలకు రిజర్వేషన్లపై పార్లమెంటులో లేవనెత్తిన సందర్భం లేదని, అంటే బిజెపి కూడా బీసీల వ్యతిరేక పార్టీనే అన్నారు మేము రిజర్వేషన్లకు మద్దతు అని చెప్పుకుంటున్న బిజెపి,బిఆరేస్ పార్టీల ఎమ్మెల్యేలు ఏనాడు రిజర్వేషన్లపై ఈ రెండు పార్టీలు 42 శాతం రిజర్వేషన్లపై ఆందోళనలు చేయలేదన్నారు. కానీ ఈ విసయంలో చేయవలసిన బాధ్యత ఈ రెండు పార్టీలపై ఉన్నదని, బీసీల సంఘాలుగా ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడి అలాగే రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వచ్చేటువంటి ఉద్యమాలు చేసి 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా రాబోయే రోజుల్లో మా ఉద్యమాలు ఉంటాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, గజ్జెల్లి వెంకటయ్య, వేముల అశోక్, చెలిమెల అంజయ్య, రాగి రాజేష్ ,నిన్నెలా నర్సయ్యా ,చంద్రగిరి చంద్రమౌళి, కంపరి వేణుగోపాల్,కీర్తి బిక్షపతి, అంకం సతీష్ ,జంబో శ్రీనివాస్, వడ్డే రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మ దహనం



**మంచిర్యాల, 11, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ వేమనపల్లి మండల అధ్యక్షులు ఏటా మధుకర్ ఆత్మహత్యకు కారకులు అయిన కాంగ్రెస్ నాయకులను, అక్రమ కేసులు పెట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో రాష్ట్ర మంచిర్యాల జిల్లా కేంద్రం ఐ బి .చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ముందు ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ ను దహనం చేశారు . ఈ సందర్భంగా నాయకులు గాజుల ముఖేష్ గౌడ్, అమిరిశెట్టి రాజుకుమార్, పల్లి రాకేష్, ఆకుల అశోక్ వర్ధన్ లు మాట్లాడుతూ, వేమనపల్లి మండల అధ్యక్షులు ఏటా మధుకర్ మృతికి కారకులైన కాంగ్రెస్ పార్టీ నాయకులను, వారి ఒత్తిడి లకు తలొగ్గి అక్రమంగా కేసు నమోదు చేసిన పోలీసులపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. తాను చేయని తప్పుకు అక్రమంగా తనపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారని మానసికక్షోభకు గురై ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక దాడులు, అక్రమ కేసులు ప్రతిపక్ష పార్టీలపై నమోదు చేస్తున్నారని , ప్రజలువీటిని గమనిస్తు న్నారని , ఏటా మధుకర్ మృతికి పూర్తి బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వహించి వారి కుటుంబానికి అండగా నిలిచి వారి ఆత్మహత్య కారకులైన కాంగ్రెస్ పార్టీ నాయకులను తక్షణమే అరెస్టు చేసి జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. గతంలో మంచిర్యాల నియోజకవర్గంలో కూడా ఇలాంటి దాడులకు పాల్పడితే బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్‌లు పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర డిజిపిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అధికారం శాశ్వతం కాదని, అధికార మదంతో అధికారమే శాశ్వతం అనే భ్రమలో ఉన్న కాంగ్రెస్ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. తెలంగాణలో రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే అన్నారు. ఏటా మధుకర్ కుటుంబానికి భారతీయ జనతా పార్టీ పూర్తి అండగా ఉంటుందని , మృతికి కారకులైన వారిని శిక్షించే వరకు భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుంది అన్నారు . ఈ కార్యక్రమంలో నస్పూర్ జోన్ అధ్యక్షులు గొర్రె చక్రవర్తి, శ్రీరాంపూర్ జోన అధ్యక్షులు సత్రం రమేష్, హాజీపూర్ మండల అధ్యక్షులు స్వామి రెడ్డి, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ బిర్లా సైన్స్ మ్యూజియంలో సింగరేణి పెవిలియన్ ప్రారంభం

- సింగరేణిలో లభించిన లక్షల ఏళ్ల నాటి స్టెగోడాన్ రకం ఏనుగు అవశేషాలతో ప్రత్యేక పెవిలియన్
- ప్రారంభించిన సీఎండీ ఎన్.బలరామ్, - బిర్లా సైన్స్ సెంటర్ ఛైర్ పర్సన్ శ్రీమతి నిర్మల బిర్లా






**మంచిర్యాల, 11, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని తవ్వకంలో సందర్భంగా లభ్యమైన 110 లక్షల సంవత్సరాల నాటి స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాల అవశేషాలు, డైనోసార్ కాలానికి చెందిన శిలాజ కలపను పొందుపరుస్తూ బిర్లా సైన్స్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సింగరేణి పెవిలియన్ ను శనివారం సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, జి.పి. బిర్లా పురావస్తు, ఖగోళ, వైజ్ఞానిక సంస్థ ఛైర్‌పర్సన్ శ్రీమతి నిర్మల బిర్లాలు శనివారం ప్రారంభించారు. నాలుగేళ్ల క్రితం రామగుండం-1 ఏరియాలో మేడిపల్లి ఓపెన్ కాస్టు గని లో మైనింగ్ కార్యకలాపాలు జరుపుతున్న సందర్భంగా రెండు భారీ ఏనుగు దంతాలు, దవడ ఎముకలు శిలాజ రూపంలో లభ్యమయ్యాయని సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు . ఇది గోదావరి పరివాహక ప్రాంతంలో 110 లక్షల సంవత్సరాల క్రితం సంచరించిన అనంతరం అంతరించిపోయిన స్టెగోడాన్ జాతికి చెందిన ఏనుగు అవశేషాలుగా శాస్త్రజ్ఞులు గుర్తించారని, చరిత్ర పూర్వ యుగానికి చెందిన ఈ అవశేషాలను ప్రజలు, విద్యార్థులు వీక్షించడానికి అనువుగా ప్రతిష్టాత్మకమైన బిర్లా సైన్స్ సెంటర్లో ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని సీఎండీ వివరించారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథమైన ఆలోచనను కలిగించేందుకు విశేషమైన కృషి చేస్తున్న బిర్లా సైన్స్ సెంటర్‌కు సిఎండి ధన్యవాదాలు తెలియజేశారు. దేశం కోసం బిర్లా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ విజ్ఞాన కేంద్రాలు విద్యార్థుల మేథో శక్తిని పెంచడానికి దోహదపడుతున్నాయి. ప్రాచీన కాలంనాటి అవశేషాలతో నాటి చరిత్రను, ఖగోళ, భూగోళ పరిశోధనలు, ఆవిష్కరణలు మొదలైన వాటితో సమాజంలో, విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు, దృక్పథాన్ని కల్పించడం చాలా గొప్ప విషయమని, ఈ సంస్థ అభివృద్ధికి సహకరిస్తున్న ఇస్రో, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, అటామిక్ ఎనర్జీ కమిషన్ ఆఫ్ ఇండియా, వంటి సంస్థల సరసన తాము కూడా చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా బి.ఎం. బిర్లా ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ కె.మృత్యుంజయ రెడ్డి మాట్లాడుతూ, ప్రాచీన కాలంనాటి ఒక గొప్ప చారిత్రక ఆనవాలును సింగరేణి సంస్థ భద్రపరిచి, తమకు అందించడం పై సంతోషం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో గతంలో లభ్యమైన భారీ డైనోసర్ ఎముకలతో బిర్లా మ్యూజియంలో డైనోసార్ అస్థిపంజరాన్ని పునఃప్రతిష్టించామనీ, దాదాపు అదే కాలంలో సంచరించిన స్టెగోడాన్ ఏనుగు అవశేషాలు సింగరేణి ద్వారా లభించగా వీటిని డైనోసర్ పెవిలియన్ పక్కనే ఏర్పాటు చేశామన్నారు.

**నాటి ఏనుగు దంతాలు ఎలా దొరికాయి అంటే....** రామగుండం-1 ఏరియా పరిధిలో గోదావరి నదికి పక్కన నాలుగేళ్ల క్రితం మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని క్వారీ తవ్వుతున్న సందర్భంగా పొడుగాటి కొమ్ముల మాదిరిగా ఉన్న నాలుగు శిలాజాలను గుర్తించారు. ఇవి పాతకాలం నాటి జంతు అవశేషాలుగా భావించి ఉద్యోగులు యాజమాన్యానికి తెలియజేశారు. యాజమాన్యం వారు వీటిని పరిశోధకులకు చూపించగా ఇవి సుమారు 110 లక్షల సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో జీవించి, 6000 సంవత్సరాల క్రితం భూమి నుంచి అంతరించిపోయిన స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాలు అని గుర్తించారు. సాధారణంగా ఇప్పటి ఏనుగు దంతాలు రెండు లేదా మూడు అడుగుల పొడవు మాత్రమే ఉంటుండగా, నాటి ఏనుగు దంతాలు సుమారు 12 అడుగుల పొడవు వరకు ఉండేవని, ఏనుగు 13 అడుగుల ఎత్తు, 12.5 టన్నుల బరువు కలిగి ఉండేదని తెలిపారు. ఈ స్టెగోడాన్ జాతి ఏనుగుల అవశేషాలు గతంలో నర్మదా నది ఉపనది ప్రాంతంలోనూ, ప్రపంచంలో నాలుగైదు ప్రదేశాల్లో మాత్రమే లభించాయి. సింగరేణిలో లభ్యమైన స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాలలో ఒక జత దంతాలను బిర్లా మ్యూజియం వారికి తాజాగా అందజేయగా, మరొక జత దంతాలను నెహ్రూ జూలాజికల్ పార్క్ వారికి గతంలోనే సింగరేణి యాజమాన్యం అందజేసింది.

## కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు



**మంచిర్యాల, 11, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ బాకీ కార్డును బిఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం మంచిర్యాలలో విడుదల చేశారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంచిర్యాల మాజీ ఎంఎల్ఏ నడిపెల్లి దివాకర్ రావు నాయకత్వంలో మంచిర్యాల పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్, కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాదె సత్యం, మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ నాయకులు, తటిబిజికీస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం ఐఎన్టియుసి పోరాటం



**మంచిర్యాల, 11, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం ఐఎన్టియుసి నిరంతరం పోరాటం చేస్తుందని ఐఎన్టియుసి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు మరియు శ్రీరాంపూర్ బ్రాంచ్ ఇంచార్జ్ జెట్టి శంకర్రావు అన్నారు .శనివారం ఎస్ఆర్పి-1 గనిలో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యూనియన్ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆదేశాసాలతో సభ్యత్వ నమోదు కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఈ గని పిట్ కార్యదర్శి శ్రీధర్, పిట్ కమిటీ నాయకులు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెట్టి శంకర్రావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. సింగరేణి కార్మికుల హక్కులు సాధించడమే తమ యూనియన్ ఏకైక లక్ష్యమన్నారు. బి.జనక్ ప్రసాద్ సారథ్యంలో, సింగరేణిలో పరిష్కారంకాని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సహకారంతో ముందుకేలుతున్నామని కార్మికులకు తెలియజేశారు. గుర్తింపు సంఘం యాజమాన్యంతో కుమ్మక్కవడంతో అధికారులు కార్మికులపై పని భారం మోపుతున్నారన్నారని, ఉద్యోగ భద్రత కొరవడిందన్నారని, వారి నిర్లక్ష్యంతోనే సింగరేణిలో అనేక సమస్యలు పెరుక పోయాయాన్నారు. తమ యూనియన్ కృషితోనే కార్మికుల సంక్షేమం, సంస్థ కొత్త ప్రాజెక్టుల అనుమతులు సాధ్యమవుతోందని స్పష్టం చేశారు. ఈ గనిలో పని చేసే ఉద్యోగులు, సూపర్‌వైజర్లు మరియు మహిళా ఉద్యోగినిలు పెద్దఎత్తున పాల్గొని ఐఎన్టియుసి యూనియన్‌కు స్వచ్ఛందంగా సభ్యులుగా చేరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు భీమ్ రావు, గరిగే స్వామి, తిరుపతి రాజు, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ మారేపల్లి బాపు, ఏరియా సెక్రటరీలు రావుల అనిల్, మద్దెల వెంకటేష్, ఎంబటి తిరుపతి, చుక్క అజిత్ షిఫ్ట్ ఇంచార్జ్, టి యుగేందర్ షిఫ్ట్ సెక్రటరి, ఎం డి సిరాజ్ ఆర్గనైజయింగ్ సెక్రటరీ పాల్గొన్నారు.

## నేడు శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం సిఈఆర్ క్లబ్బులో..

క్రీడాకారులు, రిటైర్డ్ మెంట్ క్రీడాకారులు, ప్రజెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్, కోఆర్డినేటర్‌ల సమావేశం




**మంచిర్యాల, 11, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ క్రీడాకారులు రిటైర్డ్ మెంట్ క్రీడాకారులు, ప్రజెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్, కోఆర్డినేటర్, జనరల్ క్యాప్టెన్, ఆల్ ఈవెంట్స్ కెప్టెన్స్ ల సమావేశం శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం సిఈఆర్ క్లబ్బులో నిర్వహిస్తున్నాట్లు డబ్లుపిఎస్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ప్రజెంట్ స్పోర్ట్స్ కమిటీ, టైర్మెంట్ స్పోర్ట్స్ కమిటీ కన్వీనర్ జి.యాదిరెడ్డి తెలిపారు. సాయంత్రం 4 గంటల నుంఛి 6 గంటల వరకు ఈ సమావేశం జరుగుతుందని, నవంబర్‌లో భారీ ఎత్తున జరుగ బోయే క్రీడాకారులు, రిటైర్డ్ మెంట్ క్రీడాకారులు, ప్రజెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్, కోఆర్డినేటర్ ల ఆత్మీయ సమ్మేళనం కు సంబంధించిన పలు అంశాలపై అలాగే దీనికి ఒక కమిటీని వేయాలని ఆలోచనతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడమైనది కావున శ్రీరాంపూర్ క్రీడాకారులు, రిటైర్మెంట్ క్రీడాకారులు సకాలంలో ఈ సమావేశానికి హాజరై తమతమ విలువైన సలహాలు సూచనలు చేయవలసిందిగా కోరారు.


## బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు సమరమే

– సాధనబోయిన కృష్ణ, బీసీ జేఏసీ నాయకుడు




**చెన్నూరు అక్టోబర్ 11(ప్రజాజ్యోతి) :** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ప్రకటించే వరకు నిరంతరం పోరాడతామని బీసీ జేఏసీ నాయకుడు సాధనబోయిన కృష్ణ అన్నారు. రిజర్వేషన్ల ప్రకటనను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ శనివారం రోజున చెన్నూరు పట్టణ కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ, అగ్రవర్ణ కులాల నాయకులు బీసీలకు తీరని అన్యాయం చేస్తూ, 42శాతం బీసీల రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని, తమను అన్ని రంగాలలోనూ అణగదొక్కే కుట్రలు చేస్తున్నారని, రాష్ట్రంలో బీసీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేటాయించాలని, లేని పక్షంలో నాటి తెలంగాణా ఉద్యమ స్ఫూర్తితో రిజర్వేషన్లు సాధించేంత వరకు పోరాడతామని కృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు సిద్ధి రమేష్, తుమ్మ రమేష్, దోమకొండ అనిల్, వేల్పుల మహేందర్, జడల మల్లేష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు చోరీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జపటేల్



**ఖానాపూర్ అక్టోబర్ 11(ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఓట్ చోరీ సంతకాల సేకరణ ప్రచార కార్యక్రమాన్ని నిర్మల్ జిల్లా ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ శనివారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ ఓటు దొంగతనాన్ని అడ్డుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తమ తమ డిక్లరేషన్ లను తెలియచెప్పేందుకు ప్రజల్ని చైతన్యవంతులను చేసి సంతకాలు సేకరించాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఓటు చోరీ డిక్లరేషన్ పత్రాల లతో ప్రజల్లోకి వెళ్లి సంతకాలు సేకరిస్తామని కాంగ్రెస్ శ్రేణులు అన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పత్తి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**– సిపిఎం జిల్లా నాయకులు గోపాల్ అంజిలయ్య గౌడ్**



**దామరగిద్ద అక్టోబర్ 11(ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండల కేంద్రం శివారులోని పత్తి రైతుల పొలాలను శనివారం సిపిఎం బృందం పరిశీలించింది. అనంతరం రైతులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో పత్తి పంటకు వైరస్ సోకి నష్టపోవడం వల్ల ఆశించిన పంట రాకపోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా చేతికి అందే పరిస్థితిలో లేదని రైతులు సిపిఎం బృందం దృష్టికి తీసుకువచ్చి ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి 20నుండి 25వెయ్యిల రూపాయలు పెట్టుబడి అయినప్పటికీ పంట పూతకాత దశలో ఉన్నప్పుడు అధిక వర్షాలు పడటం వల్ల వైరస్ సోకి ఆశించిన పంట చేతికి రావడం కష్టమైందని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు గోపాల్ మాట్లాడుతూ పంట చేతికి వచ్చే సమయంలో అధిక వర్షాలు పడడం వల్ల రైతులకు అపార నష్టం వాటిల్లిందని ప్రభుత్వం వ్యవసాయ అధికారులతో పత్తి పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టం అంచనా వేసి వెంటనే ఎకరానికి 30 వేల రూపాయల పంట నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్పందించకపోతే రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్ నాయకులు నరసింహ కనకప్ప మహేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోగుట్టుకున్న చరవాణిలను బాధితులకు అందజేసిన ఎస్సై నందీకర్



**మల్దకల్ అక్టోబర్ 11(ప్రజా జ్యోతి డివిజన్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం లోని ఆయా గ్రామాలకు చెందిన నందకిశోర్ మద్దెల బండ,కృష్ణయ్య సద్దలోనిపల్లి,సురేంద్ర పెద్దొడ్డి గ్రామాలకు సంబంధించిన వారి సెల్ ఫోన్ లు కొన్ని నెలల క్రితం పోగొట్టుక పోవడంతో వారు అప్పట్లో మల్దకల్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేశారు. దీనిపై మల్దకల్ ఎస్సై నందీకర్ కేసును దర్యాప్తు చేపట్టి కానిస్టేబుల్ విజయరాజు ద్వారా సిగ్నల్ ను ట్రెస్ చేయించి సెల్ ఫోన్ లను రికవరీ చేయించి బాధితులకు అందజేశారు.ఇందుకు బాధితులు ఎస్సై నందీకర్ కు, కానిస్టేబుల్ విజయరాజు కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం

**– కొప్పునూర్ హాస్టల్‌లో స్ఫూర్తిదాయక కార్యక్రమం – హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి**



**చిన్నంబావి మండలం అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి : మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్‌లో శనివారం ఉదయం అంతర్జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ"ఈనాడు మానవుడు విజ్ఞానంలో, సాంకేతికతలో ఆకాశాన్ని తాకుతున్నాడు. నీటిలో చేపలా ఈదగలుగుతున్నాడు. కానీ, నడతలో మాత్రం మార్పు కనిపించడం లేదు. ఇప్పటికీ కొందరు చదువుకున్నవారే ప్రసవానికి ముందే వైద్య పరీక్షలు చేయించి ఆడపిల్ల అని తెలిసిన వెంటనే అబార్షన్ చేయించుకోవడం చాలా విచారకరం. ఇది సమాజం సిగ్గుపడే విషయం," అని అన్నారు.అయన కొనసాగిస్తూ "ఈ రోజుల్లో బాలికలు ప్రతి రంగంలోనూ ముందంజలో ఉన్నారు. కలెక్టర్లు, ఎస్పీలు, ప్రధాన మంత్రులు, రాష్ట్రపతులు, సైంటిస్టులు, పైలట్లు, వ్యాపారవేత్తలు, క్రీడాకారిణులుగా దేశానికి గౌరవం తెస్తున్నారు. గగనతలంలో ధైర్యంగా ప్రయాణిస్తున్నారు. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహిస్తున్నారు. అంతరిక్షానికి చేరి భారతదేశాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తున్నారు. కాబట్టి, మన సమాజంలో సగం అయిన బాలికలను బ్రతకనిద్దాం, ఎదగనిద్దాం. ఇది ప్రతి తల్లి తండ్రి బాధ్యత, కర్తవ్యం," అని పిలుపునిచ్చారు.తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్న రవీందర్ రెడ్డి "నాకు కూడా వరుసగా ముగ్గురు ఆడపిల్లలు పుట్టారు. అయినా ఎప్పుడూ నిరాశ చెందలేదు. వాళ్లు బాగా చదువుకుని మంచి స్థాయిలో ఉన్నారు. ఆడపిల్ల అంటే భారమేమీ కాదు, అదృష్టం," అన్నారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తో పాటు విద్యార్థులు, వర్కర్లు నరేష్, ఆంజనేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 33జిల్లాల నుండి పవిత్ర మట్టి సేకరణ





**గద్వాల అక్టోబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):**స్వర్గీయ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ గారి నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని నిలబెట్టి కట్టడం లో తెలంగాణ లోని అన్ని 33 జిల్లాల నుండి పవిత్ర మట్టి సేకరణ కార్యక్రమంలో భాగంగా జోగిలాంబ గద్వాల జిల్లా సంఘం అధ్యక్షులు పులిపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో మట్టి సేకరించడమైనది.ఈ పవిత్ర మట్టిని హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపనలో ఉపయోగించేందుకు ప్రతి జిల్లా నుండి పవిత్ర మట్టిని సేకరిస్తున్నారు.ఇందులో భాగంగా గద్వాల పట్టణ కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం ఆవరణలో పవిత్ర మట్టిని పూజించి,మట్టిని సేకరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు నామాల శ్రీకాంత్,రాష్ట్ర చేనేత ఐక్యవేదిక కార్యదర్శి మేడం రామకృష్ణ,జిల్లా పద్మశాలి కార్యవర్గ సభ్యులు పోతు లక్ష్మన్న,ఏరువ రఘు,అక్కల విశ్వనాథ్,తిరుమల తిమ్ములు,బీజ్జా కృష్ణ,పట్టణ పద్మశాలి కార్యవర్గ సభ్యులు చిలువరి సురేష్,గడ్డం శ్యాము, ఏరువ రామస్వామి,చేనేత కార్మిక కార్మిక సంఘం నాయకులు కాడిగ రాము, చిన్ని నాగరాజు,బుధవార్పు భాస్కర్,కొంకతి రాజు,కడిగే చైతన్య,నరసింహులు, తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలికాల దినోత్సవం

**– ఇంటి దీపం ఆడపిల్ల సమాజానికి వెలుగు ఆడపిల్ల**



**కొల్లాపూర్ అక్టోబర్ 11 ప్రజా జ్యోతి.** అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 11న నిర్వహించబడుతోంది. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్థాలను నివారించి, వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించింది.ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు (విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహం)పై, వివక్షతపై అవగాహన పెంచడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం.

# అన్నదాతలు ఆర్థికంగా ఎదిగేందుకు అధికారులు కృషి చేయాలి: జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్








**గద్వాల అక్టోబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రధాన మంత్రి ధన ధాన్య కృషి యోజన ద్వారా అన్నదాతలు ఆర్థికంగా ఎదిగేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనకు జోగులాంబ గద్వాల జిల్లా ఎంపికవడంతో శనివారం ఢిల్లీలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించగా,గద్వాల ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా అధికారులు,రైతులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని తిలకించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,నేల సారవంతతను బట్టి రైతులు విభిన్న పంటలు వేసేలా ప్రోత్సహించడం,వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉత్పాదకత పెంచడం,అధిక దిగుబడులు సాధించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు.వ్యవసాయ శాఖతోపాటు మత్స్య,పశు సంవర్ధక, ఉద్యానవన,నీటిపారుదల,బ్యాంకింగ్,తదితర 11 శాఖల సమన్వయంతో ఈ పథకాన్ని జిల్లాలో ముందుకు తీసుకు పోవడం జరుగుతుందన్నారు. పీఎండిడికేయూ ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు,గోదాముల నిర్మాణానికి సైతం అవకాశం ఉందన్నారు. గోదాములు నిర్మించడానికి నాబార్డ్ ద్వారా 50% సబ్సిడీ రుణాలు వస్తున్నందున గ్రామ, మండల స్థాయిలో కూడా ఔత్సాహికులు గోదాములు నిర్మించుకునేలా సంబంధిత అధికారులు ప్రోత్సహించాలన్నారు.జిల్లాలోని రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేసే విషయంలో బ్యాంకర్లు ముందుండాలని,వ్యవసాయ రంగంలో జిల్లా ప్రగతి సాధించేందుకు దోహదపడాలని కోరారు.రైతులు సాయిల్ హెల్త్ కార్డును తీసుకొని వాటికి అనుగుణంగా ఎలాంటి పంటలు వేయాలో వ్యవసాయ అధికారుల సహకారం తీసుకోవాలన్నారు.ఒకే పంటపై దృష్టి సారించకుండా విభిన్న పంటలు సాగు చేస్తున్నప్పుడు ఉత్పాదకత పెరిగి ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉందన్నారు.జిల్లాలో జూరాల,నెట్టెంపాడు,సుంకేసుల ప్రాజెక్టుల ద్వారా 2.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తుండగా మరికొన్ని ప్యాకేజీ పనులు త్వరలోనే పూర్తి చేసి అదనంగా 40 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.జిల్లాలోని రైతులకు ఈ ఏడాది రూ.500 కోట్లకు పైగా వ్యవసాయ రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.వ్యవసాయ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రుణాల విషయంలోనూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు.జిల్లాలో 50 ఎకరాల్లో వ్యవసాయ విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు.జిల్లాలోని రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ప్రతి మండలానికి 20 నుంచి 30 మంది రైతులను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది మిగతా రైతులకు స్ఫూర్తినివ్వాలని పేర్కొన్నారు.ప్రతి 15 రోజులకోసారి పథకం అమలు తీరుపై రివ్యూ నిర్వహించడం జరుగుతుందన్నారు. పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి దేశంలోనే జోగులాంబ గద్వాల జిల్లా మంచి ర్యాంకు సాధించేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,ఇన్చార్జి డిఏఓ జగ్గు నాయక్,ఏడీఏ సంగీతలక్ష్మి,వివిధ శాఖల జిల్లా అధికారులు,ఇతర సిబ్బంది,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# జెపీఎన్‌సీలో ఘనంగా జయ ప్రకాశ్ నారాయణ జయంతి వేడుకలు





**మహబూబ్ నగర్ అక్టోబర్ 11 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** లోక్ నాయక్ భారతరత్న జయప్రకాశ్ నారాయణ 123 వ జయంతి వేడుకలను స్థానిక జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ డా. వి.బాలకిష్టరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో గల లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. అలాగే కళాశాల ఆడిటోరియంలో జయప్రకాశ్ నారాయణ చిత్ర పటానికి పూలమాలలు సమర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వి బాలకిష్టరెడ్డి ప్రసంగిస్తూ లోక్ నాయక్ భారత రత్న జయప్రకాశ్ నారాయణ 123 వ జయంతి సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అతని జన్మ దినం పురస్కరించుకొని కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడము, ఆన్ లైన్ అసిస్మెంట్ కొరకు కంప్యూటర్ ల్యాబ్ ను ముఖ్య అతిథి ప్రారంభించారు. టోఫెల్ మరియు జి.అర్.ఈ లాంటి ఐ.ఈ.ఎల్.టి.ఎస్ లాంటి అంతర్జాతీయ పోటీ పరీక్షలు ఇక్కడ నిర్వహించబడతాయి. మీరు భారత దేశం యొక్క భవిష్యత్ కారకులని తెలిపారు. భారత దేశం సాంకేతిక రంగంలో ముందడుగు వేసి అద్భుతాలు చేస్తుందని తెలిపారు. భారత దేశం ఆర్థిక రంగంలో ప్రపంచంలో 3 వ స్థానం కలిగి ఉన్నదని తెలిపారు. 2047 వ సంవత్సరం లోపల భారత దేశం అభివృద్ధి చెందుతుందని మీరు అందులో భాగస్వామ్యం కావాలని కోరారు. నేటి ప్రపంచములో పోటీతత్వం పెరిగిందని అవకాశాలను అంది పుచ్చుకోవాలని తెలిపారు. 21 వ శతాబ్దంలో భారత దేశం సాంకేతిక పరిజ్ఞానంలో అభివృద్ధి చెందుతుందని ప్రపంచాన్ని శాసించే శక్తిగా ఎదుగుతుందని తెలిపారు. విద్య వ్యవస్థలో మార్పులు తేవడానికి కృషి చేస్తున్నామని మన రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా విద్య రంగాన్ని అభివృద్ధి చేయుటకు కృషి చేస్తున్నారని స్కిల్ యూనివర్సిటీ స్థాపించి విద్యార్థులకు ఉద్యగ అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. కళాశాల చైర్మన్ చైర్మన్ కే.ఎస్ రవికుమార్ మాట్లాడుతూ లోక్ నాయక్ భారత రత్న జయప్రకాశ్ నారాయణ్ ఒక గొప్ప రాజకీయవేత్త అని అమెరికాలో ఎం.ఎస్ పూర్తి చేసుకుని భారత దేశంలో సర్వోదయ ఉద్యమం మరియు భూదాన్ ఉద్యమం లో పాల్గొన్నడని తెలిపారు.జీవితములో ఎలాంటి పదవులు ఆశించకుండా లోక్ సేవక్ గా ఉండి లోక్ నాయక్ గా గుర్తింపు పొందాడని తెలిపారు.1977 వ సంవత్సరంలో ఎమర్జెన్సీ విధించినపుడు సంపూర్ణ క్రాంతి విప్లవం అనే నినాదంతో ఉద్యమం చేశాడని తెలిపారు.కళాశాల సెప్టెంబర్ నెలకు సంబంధించి న్యూస్ లెటర్ ఆవిష్కరించారు. అలాగే ఈ విద్య సంవత్సరములో ఇంజనీరింగ్ విభాగంలో 500 మంది చేరిన సందర్భంగా కేక్ కట్ చేసి సంతోషము వ్యక్త పరిచారు. దానితో పాటు కళాశాలకు చెందిన ప్రొఫెసర్ సాయికృష్ణకు లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయన్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అంద చేశారు. ఈ కార్యక్రమములో కళాశాల కార్యదర్శి వి.వెంకటరామరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కృష్ణమూర్తి, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా వీ.ఈ చంద్రశేఖర్ పరీక్షల నిర్వహణ అధికారి కోటల సందీప్ కుమార్, పాలమూరు బ్లడ్ బ్యాంక్ కార్యదర్శి బాలయ్య, అన్ లైన్ అసిస్మెంట్ ఇంచార్జి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు మొత్తం 85 మంది విద్యార్థులు రక్త దానం చేశారు

## విద్యా నిధి నుంచి వైద్య విద్యార్థినికి ఆర్థికసహాయం

**– 25 వేల రూపాయలను ప్రకటించిన ఎమ్మెల్యే – దాతలు ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపు**
**– విద్యా నిధికి చేయూత ఇవ్వాలని పిలుపు – ప్రియా ఎంజిల్‌ను అభినందించిన ఎమ్మెల్యే**



**మహబూబ్ నగర్ అక్టోబర్ 11 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్ నగర్ నగరానికి చెందిన ప్రజా జ్యోతి దినపత్రిక జర్నలిస్టు శామ్యూల్ సుందర్, పార్వతి ప్రసన్నల కుమార్తె సి.ప్రియా ఎంజిల్ కు నీట్ ఎంట్రెన్స్ టెస్ట్ నందు రాష్ట్ర స్థాయిలో 5600 ర్యాంకు సాధించి, మొదటి ఫేజ్ లోనే వనపర్తి ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నందు ఎంబిబిఎస్ సీటు పొందింది, కానీ తన కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోవడం వలన ఆమె కళాశాల ఫీజును కూడా చెల్లించలేని దీనస్థితిలో ఉన్నట్లు స్థానిక పాత్రికేయ మిత్రులు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి ఇట్టి విషయాన్ని తీసుకుపోగా, ఎమ్మెల్యే సదరు వైద్య విద్యార్థిని క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని మాట్లాడారు. తన కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో టి మొదటి నుంచి కల్వకుర్తి లోని మైనారిటీ ప్రభుత్వ గురుకుల కళాశాల లో నాల్గవ తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుకున్నాని, తనకు ఇంటర్మీడియట్ లో 960 మార్కులు వచ్చాయని, నీట్ లో సైతం రాష్ట్ర ర్యాంకు 5600 వచ్చిందని ఎమ్మెల్యే కి తెలిపారు. డాక్టర్ కావాలన్నది తన తండ్రి ఆశయమని, తన తండ్రి ఆశయం కోసం చిన్నప్పటి నుంచి కష్టపడి బాగా చదువుతున్నాని ఎమ్మెల్యేకు తెలిపింది. తన తండ్రి ఆర్థిక పరిస్థితి బాగా లేదని తన కుటుంబ పోషణ కూడా కష్టంగా ఉందని ఎమ్మెల్యేకు వివరించారు, ఎమ్మెల్యే వెంటనే స్పందించి, విద్యా నిధి నుంచి 25 వేల రూపాయలను వైద్య విద్య కోసం సదరు విద్యార్థినికి అందిస్తామని హామీ ఇచ్చారు. ఇలాంటి సరస్వతి పుత్రికలను ప్రోత్సహించేందుకు నగరంలోని పారిశ్రామిక వేత్తలు, వివిధ వ్యాపార రంగంలో అగ్రస్థానంలో నిలిచిన వారు, ఉద్యోగులు తమవంతుగా విద్యా నిధికి చేయూత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థిని, వారి తల్లిదండ్రులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, పాత్రికేయులు అశోక్, శేఖర్ గౌడ్, రవీందర్, బాలు మరియు విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత



**అడ్డాకుల. అక్టోబర్11( ప్రజా జ్యోతి )** మండల కేంద్రానికి చెందిన బోయ గుజ్జుల నాగమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకొన్న అడ్డాకుల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాజా మైనుద్దీన్ అతని అనుచరులతో మృతురాలుహోకుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ ఘోరీ, సాయి సాగర్, నరేష్ ముదిరాజ్, కుర్మయ్య, మన్నెంకొండ, శ్రీనివాస్ సాగర్, పాల్గొన్నారు.

## నేడు ఉపాధ్యాయ సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం

– ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్ రావు



**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 11 ప్రజా జ్యోతి** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ఎస్టీయూ జిల్లా కార్యవర్గం కౌన్సిల్ సమావేశం ఆదివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్ రావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి రాష్ట్ర సంఘ అధ్యక్షుడు బి.రవి, ప్రధాన కార్యదర్శి జి.సదానంద గౌడ్, పూర్వ అధ్యక్షులు పర్వత్ రెడ్డి,ఎన్నికల అధికారులు శ్రీనివాసరావు కరుణాకర్ రెడ్డి హాజరౌతారని తెలిపారు.సమావేశంలో జిల్లా కమిటీ నివేదిక, సంఘ ఎన్నికలు, ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించనున్నట్లు ఆయన తెలిపారు.జిల్లాలోని అన్ని మండల అధ్యక్ష కార్యదర్శులు,బాధ్యులు, సభ్యులు హాజరుకావాలని ఆయన కోరారు.

## నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా మొగిలిచర్ల మొగిలి ఎన్నిక

శుభాకాంక్షలు తెలిపిన నాయి బ్రాహ్మణ కులస్తులు



**కమలాపూర్, అక్టోబర్ 11 ప్రజాజ్యోతి :** హనుమకొండ జిల్లా కమలాపూర్ నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘం అధ్యక్షుడిగా మొగిలిచర్ల మొగిలి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మొగిలిచర్ల రాజు, కార్యదర్శిగా మొగిలిచర్ల శ్రీనివాస్, కోశాధికారిగా శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మధు, సహాయ కోశాధికారిగా ముత్యాల సతీష్, డైరెక్టర్లుగా రాజేందర్, కన్నయ్య,అశోక్, కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా గెలిపించినందుకు మొగిలి సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడ్డ ప్రతి రూపాయి చెల్లించాలి

– మాజీ సర్పంచ్ రంపీస మనోహర్



**ఆత్మకూరు, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) :** మాయ మాటలు చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు బాకీ ఉన్న ప్రతి రూపాయి చెల్లించాలని తిరుమలగిరి మాజీ సర్పంచ్ రంపీస మనోహర్ డిమాండ్ చేశారు. శనివారం ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రతి ఇంటికి 'కాంగ్రెస్ బాకీ కార్డు'లు అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు జంకుతున్న ప్రభుత్వం బిసిలను తప్పుదోవ పట్టించేందుకే కోర్ట్ కు సరైన సమాధానం ఇవ్వలేక పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కదిరిక రాజేశ్వర్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బూర సాంబయ్య, ప్రధాన కార్యదర్శి ఇర్సడ్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన టీటీడీ ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలు



**హనుమకొండ, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) :** తిరుమల తిరుపతి దేవస్థాన హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో లస్కర్ బజార్లోని ఆనంద ఆశ్రమంలో నిర్వహించిన ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు ఈరోజుతో ముగిశాయి.గత మంగళవారం ప్రారంభమైన ఈ కార్యక్రమాల్లో భాగంగా, మంగళవారం నుండి గురువారం వరకు ప్రముఖ సంస్కృత పండితురాలు శ్రీమతి తెన్నేటి వసుంధర "శ్రీ లలితా సహస్ర నామం"పై ఆధ్యాత్మిక ఉపన్యాసం నిర్వహించారు. శుక్రవారం మహిళల ఆధ్వర్యంలో కుంకుమపూజ కార్యక్రమం నిర్వహించగా, భక్తులు విస్తృతంగా పాల్గొన్నారు. శనివారం భజన కార్యక్రమంతో ఆధ్యాత్మిక శ్రేణి ముగిసింది. ఈ సందర్భంగా టీటీడీ కార్యక్రమ నాయకులు రామిరెడ్డి కృష్ణమూర్తి మాట్లాడుతూ, ఈ కార్యక్రమాలు భక్తి భావనను పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనంద ఆశ్రమ నిర్వాహకులు సి.హెచ్. లక్ష్మీనారాయణ, శ్రీమతి కె.పద్మావతి, ఎన్.నాగమణి, ఎం.రాధిక, టీ.భాస్కర చార్య తదితరులు పాల్గొన్నారు.

## రేగూరి విజయపాల్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



**పరకాల, అక్టోబర్ 11, (ప్రజాజ్యోతి) :** బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తల్లి రేగూరి రంగమ్మ శుక్రవారం మృతి చెందగా శనివారం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి రంగమ్మ పార్ధివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో పరకాల నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## అంతిమయాత్ర పాల్గొన్న సోదా



**పరకాల, అక్టోబర్ 11, (ప్రజాజ్యోతి) :** పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తల్లి రంగమ్మ అనారోగ్యంతో మరణించగా శనివారం రోజు వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొన్న పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు ,మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ, మాజీ కౌన్సిలర్స్ నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు రాజు, అడప రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీ జిల్లా కలెక్టర్







**నర్సంపేట, అక్టోబర్ 11 ప్రజాజ్యోతి :** దుగ్గొండిమండలంలోని గిర్నిబావిలో గల మహాత్మ జ్యోతిబా ;పూలే బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల వసతి సదుపాయాలు, విద్యార్థులకు అందుతున్న భోజనం, తరగతుల నిర్వహణ, హాజరు పట్టికలు, విద్యా ప్రమాణాలు, శుభ్రత వంటి అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు.

ఈ సందర్బంగా విద్యా ర్థులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకున్నారు. వసతి గదులు, డైనింగ్ హాల్, తరగతి గదులు, మరుగు దొడ్ల పరిస్థితులు గురించి అడిగి వివరాలు తీసుకున్నారు. విద్యార్థులకు మంచి భోజనాన్ని వంట సరుకులను ఎప్పటికప్పుడు పండ్లు కూరగాయలు తాజాగా ఉండాలి వంటగది ఆయిల్ పప్పు వంటకు సంబంధించినవి నాణ్యతను ఉండేలా చూడాలని అన్నారు.భోజన నాణ్యతను పరిశీలించి ప్రతిరోజుమెనూ కచ్చితంగా పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్నం భోజనం చేశారు.వసతి గృహంలో అమర్చిన ఫిర్యాదుల పెట్టెను తెరచి ఫిర్యాదులను పరిశీలించారు.

సైన్స్ ల్యాబ్ కావాలని విద్యార్థులు కోరగా వెంటనే ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండుటకు చదువుతోపాటు క్రీడలు కూడా ఆడాలని, విద్యార్థుల కొరకు బాస్కెట్బాల్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, మండల ప్రత్యేక అధికారి జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు తాహసిల్దార్, ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ అమలుపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు

బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి



**నల్లబెల్లి, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇచ్చే విషయంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలన్నారు.అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానం చేసినప్పటికీ గవర్నర్, రాష్ట్రపతి వద్ద బిల్లులు పెండింగ్లో ఉండగా కాంగ్రెస్ మోసపూరితంగా జీవో నంబర్ 9 విడుదల చేయడం ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేసిందని విమర్శించారు.పాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్ మాట్లాడుతూ, హైకోర్టు, సుప్రీంకోర్టులో జీవో నంబర్ 9 నిలబడదని తెలిసినా ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసి బీసీలను అవమానించిందని అన్నారు. కాంగ్రెస్, బిజెపి రెండు జాతీయ పార్టీలు పార్లమెంటులో చట్టం చేసి తొమ్మిదవ షెడ్యూల్ ప్రకారం బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కల్పించాలన్నారు.55 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ఎప్పుడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడలేదని విమర్శించిన ఆయన, రేవంత్ రెడ్డి ఇప్పటికైనా డ్రామాలు ఆపి ఢిల్లీలో రిజర్వేషన్ పెంపు కోసం పోరాటానికి దిగాలని పిలుపునిచ్చారు. బీసీల హక్కుల కోసం అఖిలపక్షాల పోరాటం అవసరమని, ఉద్యమ పార్టీగా బిఆర్ఎస్ కూడా దానికి సిద్ధంగా ఉందని తెలిపారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, మాజీ సర్పంచులు గోనె రాంబాబు, లావుడ్య తిరుపతి, ఊరటి అమరేందర్, గూబ రాజు, గుగులోతు రాము, మాజీ ఎంపీటీసీ లు నూటెంకి సూరయ్య, సపావత్ దేవ్, పార్టీ నాయకులు గూగులోతు గోల్య, నాగెల్లి ప్రకాష్,లతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆకలి అనిపిస్తే బిర్యానీ లభించు.. కుతి గుంజుతే మద్యం లభించు..

- బిర్యానీ సెంటర్ల ముసుగులో లిక్కర్ వ్యాపారం..
- మండల కేంద్రంతోపాటు ఏ గ్రామంలో నైనా ఏని టైం మద్యం విక్రయం...
- పుట్టగోడుగుల్లా పట్టుకోస్తున్న బిర్యాని సెంటర్లు
- కెనాలి కాలువ గట్ల పైనే బిర్యానీ సెంటర్ల నిర్మాణం
- అదునుగా భావించి అందిన కాడికి అమ్ముకుంటున్న వైన్ షాపులు..
- తనిఖీలు మానేసి.. ముడుపులకు వదిగట్టిన అధికారులు..








**పర్వతగిరి, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలానికి చెందిన వడ్లకొండ గ్రామం తోపాటు మండల వ్యాప్తంగా బిర్యానీ సెంటర్లు, కిరణా షాపుల పేరుతో నడిపిస్తు లోపల, రహస్యంగా మద్యం విక్రయాలు జరుగుతున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్న బిర్యానీ సెంటర్‌లలో మరియు కిరాణా దుకాణాలు పాన్ షాప్ లలో మద్యం దందా నడుస్తోంది. స్థానికుల వివరాల ప్రకారం మండలంలో ఈ అడ్డాల వద్ద మద్యం నిత్యం ఏ సమయంలోనైనా దొరకడంతో బెల్ట్ షాపుల నిర్వాహకులకు మూడు పూలు ఆరు కాయలుగా పుట్టగొడుగుల నిత్యం ఓ బిర్యాని సెంటర్ పుట్టుకొస్తూనే ఉంది.

ఏలాంటి ఫుడ్ సేఫ్టీ అధికారులు నుండి అయిన ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా నడిపిస్తున్నారు. ప్రజా జీవనాన్ని భద్రతా, ఆరోగ్య పరంగా ప్రభావితం చేసే ఈ చర్యలపై ఇప్పటికైనా అధికారులు సకాలంలో స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

**కొరవడిన ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ :** మండల వ్యాప్తంగా కొన్ని బిర్యానీ సెంటర్ లకు అవసరమైన అనుమతులు లేవని, అహార నిబంధనల ఉల్లంఘన జరుగుతుందని స్థానికులు ఎన్నోసార్లు ఆరోపించిన, పత్రికా ముఖంగా ఎన్నో వార్త కథనాలు ప్రచురితమైన ఆహార భద్రత ప్రమాణాలను పాటించని వారిపై ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలే లేవని తేటతెలమవుతుంది. ఫుడ్ సేఫ్టీ అధికారులు తక్షణమే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు :** అక్రమ మద్యం విక్రయాలపై చర్యలు తీసుకోని నియంత్రణ కల్పించాల్సిన ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. నెలనెలా వచ్చే మామూళ్ల మత్తులో తులుతున్నారని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. వరదన్నపేట నియోజకవర్గంలో ఓ ఎక్సైజ్ కార్యాలయ డ్రైవర్ బిర్యాని సెంటర్లు మరియు వైన్ షాపులు బెల్ట్ షాప్ ల వద్ద ప్రతినెల నెల అధికారుల పేర్లు చెప్పి ముడుపులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నా కానీ ఏ అధికారులు స్పందించడం లేదని ఇప్పటికైనా ఈ అక్రమ దందాను అడ్డుకోవాలని, బిర్యానీ సెంటర్లు మరియు కిరాణా షాపులు పాన్ షాప్ లపై ఎప్పటికప్పుడు అక్రమ మద్యం నిలువలు ఉన్నాయో..! ఏ వైన్ షాప్ నుండి మద్యం బెల్ట్ షాపులకు విక్రయిస్తున్నారో..!? సరైన ప్రణాళికలో ముకు మూడు దాడులు నిర్వహించి కార్డెన్ సెర్చ్ ద్వారా తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ ఉద్యమకారులు



**రాయపర్తి, 11 అక్టోబర్ ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కిష్టా పురం గ్రామానికి చెందిన ఉద్యమ కారుడు తాళ్లపల్లి మధారు మనుమడు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమ కారుల పోరం మండల అద్యక్షులు ఎనగందుల శ్యామ్ సుందర్. ప్రధాన కార్యదర్శి రావు రాజిరెడ్డి .జిల్లా ఉపాధ్యక్షులు సుద గాని వెంకటేశ్వర్లు .మండల ఆర్గనైజర్ ముత్యం రవి మండల సహాయ కార్యదర్శి ఊడుగుల వెంకన్న. గిద్దె వెంకన్న .కున్ సాత్ ఉపేందర్లు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి తెలంగాణ ఉద్యమకారులు మండల ఫోరం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఉద్యమకారులు పాల్గొన్నారు.

## కత్తితో దాడి - రిమాండ్ విధించిన కోర్ట్

**పలిమెల, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం లోని అప్పాజీ పేట గ్రామంలో కత్తితో దాడి చేసిన వ్యక్తిని రిమాండ్ కు తరలించామని ఎస్సై రమేష్ ఒక ప్రకటన శుక్రవారం రోజున తెలిపారు. మండలంలోని అప్పాజీ పేట గ్రామంలో ఈనెల 8వ తారీకు రోజున పలిమేల గ్రామానికి చెందిన నామని సత్యం కత్తితో అదే గ్రామానికి చెందిన పడాల రమేష్ పై దాడి చేశారని పడాల తిరుపతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించి కేసు నమోదు చేసి ఈనెల 10వ తారీకు రోజున నామని సత్యం ను అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి నిందితుడిని రిమాండ్ విధించగా పరకాల సబ్ జైలు కు తరలించామని ఎస్ఐ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రతి విద్యార్థి సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంపొందించుకోవాలి



**పర్వతగిరి, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) :** భారత పౌరులకు ప్రభుత్వ సంస్థల నుండి సమాచారాన్ని పారదర్శకత జవాబుదారీతనం పెంచడం కోసం సమాచారా హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని న్యాయవాది యాకంబ్రం అన్నారు. సమాచార హక్కు చట్టం 2005 వారోత్సవాలలో భాగంగా పర్వతగిరి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల కళాశాలలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోడకుంట యాకంబ్రం హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు సమాచార హక్కు చట్టం అవగాహన కలిగి ఉండాలని వివరిస్తూ. ఈ చట్టం ద్వారా సమస్యలను ఎలా పరిష్కరించాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ సమస్యలు ఉన్న చోట ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జోష్న, ఉపాధ్యాయుల బృందం సామాజిక కార్యకర్త దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## పుంజు తోక" కవితా సంపుటి ఆవిష్కరణకు ఏర్పాట్లు పూర్తి

– రచయిత కొత్తకోట శ్రీనివాస రెడ్డి, ఐపీఎస్ (రిటైర్డ్) తెలంగాణ డీజీపీ

**హనుమకొండ, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర మాజీ డీజీపీ, కవి కొత్తకోట శ్రీనివాస రెడ్డి, ఐపీఎస్ (రిటైర్డ్) రచించిన "పుంజు తోక" కవితా సంపుటి ఆవిష్కరణ సభ అక్టోబర్ 12 (ఆదివారం) నాడు వరంగల్ నగరంలోని వాగ్దేవి కళాశాల ఆడిటోరియంలో ఘనంగా జరగనుంది.ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీ సన్ ప్రీత్ సింగ్, ఐపీఎస్ పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు. కార్యక్రమానికి ప్రముఖ సాహితీవేత్త శ్రీ అంపశయ్య నవీన్ సభాధ్యక్షులుగా వ్యవహరించనున్నారు. పుస్తక పరిచయాన్ని ఆచార్య బన్న ఐలయ్య, నాగిళ్ల రామశాస్త్రి సమర్పించనున్నారు.రచయిత శ్రీనివాస రెడ్డి గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎస్పీగా సేవలందించారు. వరంగల్ నగరంలోని సాహితీ వాతావరణం, పాఠక వర్గం దృష్టిలో ఉంచుకొని ఈ కవితా సంపుటి ఆవిష్కరణను ఇక్కడ నిర్వహించుకోవాలని నిర్ణయించినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని స్థానిక మిత్రమండలి నిర్వహిస్తోంది. నగరంలోని పలు సాహితీ సంస్థలు ఈ కార్యక్రమానికి తమ సంఘీభావాన్ని తెలియజేశాయి. సాహితీ వేత్తలు, సాహితీ ప్రియులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మిత్రమండలి కన్వీనర్ వి.ఆర్. విద్యార్థి విజ్ఞప్తి చేశారు.

## ఉచిత ఎముకల సాంద్రత (బిఎండి) పరీక్ష శిబిరం

**పరకాల, అక్టోబర్ 11, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణంలోని హుజురాబాద్ రోడ్ లో హిమ పాలి క్లినిక్ లో ఆదివారం రోజున ఎముకల సాంద్రత (బిఎండి) పరీక్ష, యూరిక్ ఆసిడ్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు హిమ పాలి క్లినిక్ నిర్వాహకులు సూర విష్ణు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం రోజున డాక్టర్ బండ నవీన్ కుమార్ ఆర్తో ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత ఓపీ మరియు 2500 రూపాయల విలువగల ఎముకల సాంద్రత (బిఎండి) మరియు యూరిక్ యాసిడ్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 970 4053212 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## బిఆర్ భగవాన్ దాస్ 22వ వర్ధంతి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11, (ప్రజాజ్యోతి) :** బ్రతికున్నంత కాలం పీడిత దళిత బహుజనులు, కార్మిక వర్గాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరితపిస్తూ అలుపెరుగని పోరాటాలు చేసి నేడు కార్యరూపం దాల్చిన కోచ్ ఫ్యాక్టరీ నినాదాన్ని ఎత్తుకొని గల్లీ నుండి ఢిల్లీ దాకా ప్రజలను కలుపుకొని గళం విప్పిన నేత బిఆర్ భగవాన్ దాస్ వరంగల్ జిల్లాలో ప్రతి కార్మికునికి ఒక ట్రేడ్ యూనియన్ ను స్థాపించి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన నేత భగవాన్ దాస్. ఆయన మృతి చెంది నేటికీ 22 సంవత్సరాలు ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడు కూడా హన్మకొండలోని ఆయన విగ్రహం వద్ద నేతలు ప్రజలు నివాళులర్పిస్తారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, మాజీ మంత్రి ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, పోతుల శ్రీమాన్, చీకటి ఆనంద్, రావుల కోమల కిషన్, మైనార్టీ చైర్మన్ అజీస్ మీర్జా, మాజీ కార్పొరేటర్లు విద్యాసాగర్, కానుగంటి శేఖర్, వీరగంటి రవీందర్, జోరిక రమేష్, సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి అధ్యక్షతన జరిగే ఈ యొక్క వర్ధంతి కార్యక్రమానికి కార్మికులు ప్రజలు హాజరై కామ్రేడ్ బి.ఆర్ భగవాన్ దాస్ వర్ధంతిని విజయవంతం చేయాలని కోరారు.

## "పరకాలలో 20 ఏళ్ల కల..

– 9వ వార్డులో కొత్త కరెంట్ పోల్



**పరకాల, అక్టోబర్ 11, (ప్రజాజ్యోతి) :** పరకాల మున్సిపాలిటీ 9వ వార్డులోని ఐడియా ఆఫీస్ ప్రాంతంలో వాహనదారులు, కాలనీవాసులు ఇన్నేళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యకు శనివారం ముగింపు పలికింది. గత 20 ఏళ్లుగా ఎన్నో ప్రయత్నాలు జరిగినా, కరెంట్ పోల్ ఏర్పాటు కాలేదు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ, మాజీ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి ఆధ్వర్యంలో కొత్తగా విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో సరిగ్గా కరెంట్ స్తంభం లేకపోవడంతో రహదారి పొడవునా చీకటి వ్యాపించి, రాత్రి సమయాల్లో వాహనదారులు, నడిచే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉండేది. ఈ నేపథ్యంలో, కౌన్సిలర్ పూర్ణచారి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, సంబంధిత శాఖల సమన్వయంతో చివరికి ఈ పనిని సాకారం చేసారు."ఎంతో మంది ప్రయత్నించినా సాధ్యం కాలేదు. కానీ మా కౌన్సిలర్ పట్టు వదలకుండా సుసాధ్యం చేశారు," అంటూ పూర్ణచారికి అభినందనలు తెలిపారు.

## ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

తెలంగాణ నుండి ఎంపిక అయిన జిల్లాలో జనగామ ఒకటి



**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) :** వ్యవసాయ ఉత్పాదకత పెంపు, నీటిపారుదల సౌకర్యాల మెరుగుదల, రైతులకు సులభతర రుణాల కల్పన మొదలగు అంశాల తో రూపొందించిన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకానికి దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన 100 జిల్లాల్లో అమలు చేసేందుకు ఢిల్లీ నుండి వర్చువల్ గా దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ పథకాన్ని శనివారం ప్రారంభించారు. ఈ ప్రారంభ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జనగాం శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, వ్యవసాయ, అనుబంధ శాఖ అధికారులు, పిఏసిఎస్ చైర్మన్, సిఈఓ, సంఘ సభ్యులు, ఆయిల్ ఫెడ్ అధికారులు, ఐకెపీ మహిళలు, అన్ని మండలాల నుండి రైతులు వీక్షించారు.

## ఆరు గ్యారంటీల హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### బండ రామారంలో ఇంటింటికి బాకీ కార్డులు పంపిణీ

తుంగతుర్తి, అక్టోబర్ 11,(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ ఆరు గ్యారెంటీ ల హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సూచనలతో శనివారం మండల పరిధిలోని



బండ రామారావు గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ఆడపడుచులను, అన్నదమ్ములను, వృద్ధులను, రైతులను నేరుగా కలిసి ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేస్తూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో.. మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశాలతో వాడవాడలా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని రంగాల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ పాలనపై కోపంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు వదిలిపెట్టేది లేదన్నారు. కేసీఆర్ కంటే గొప్పగా అభివృద్ధి చేస్తామని మాయమాటలతో ఆశలు పెంచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఇకపై ఏ ఎన్నికలు వచ్చినా తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఆకారపు భాస్కర్, కొల్లూరి మహేందర్, పులుసు బక్కయ్య, ఉప్పుల వెంకన్న, చల్ల కృష్ణమూర్తి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## దామోదర్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### రాష్ట్ర వ్యవసాయ, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి

తుంగతుర్తి, అక్టోబర్ 11,(ప్రజా జ్యోతి): మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్



కోదండరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో మాజీ మంత్రి దామోదర్ రెడ్డి నివాసంలో ఆయన చిత్రపటానికి కమిషన్ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోదండ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉన్న ఒక గొప్ప నేత దామోదర్ రెడ్డి అని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. వారి వెంట కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్,భూనీల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పుకు కాంగ్రెస్ పార్టీయే బాధ్యత వహించాలి

నాంపల్లి, అక్టోబర్,11(ప్రజా జ్యోతి): బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పుకు కాంగ్రెస్ పార్టీయే పూర్తి బాధ్యత వహించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న



పేర్కొన్నారు.శనివారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా వెంకన్న హాజరై మాట్లాడారు. బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలనే ఉద్దేశం కాంగ్రెస్ కి లేదన్నారు.బీసీ రిజర్వేషన్ పై హైకోర్టులో ఇచ్చిన తీర్పుకు పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీయే బాధ్యత వహించాలన్నారు.కాంగ్రెస్ ప్రజల్లో నమ్మకం కోల్పోయింది. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్‌కు డిపాజిట్ కూడా వచ్చే పరిస్థితి లేదని, బీఆర్ఎస్ చేసిన అరాచకాన్ని ప్రజలు మరిచిపోలేదని, గత ప్రభుత్వంలో సర్పంచుల చావులకు కారణమైన బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పాలని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల సర్వే వివరాలను పబ్లిక్ డొమైన్ లో ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. గ్రామాలను సైతం గంగలో ముంచిన కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టి బిజెపికి ఓటు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పకీరు మోహన్ రెడ్డి, జిల్లా రెండవ పట్టణ అధ్యక్షులు మిర్యాల వెంకటేశం, బీజేవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పోలగోని శ్రీకాంత్, యువ మోర్చా మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ పాల్గొన్నారు.

# రాజకీయాల కోసమే బీసీ వాదాన్ని వాడుకుంటున్నారు

**పదవుల కోసమే బీసీ వాదాన్ని వాడుకుంటున్న ఆర్ కృష్ణయ్య**

**అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాలరాస్తున్న రాజకీయ నాయకులు**

**మునగాల మండల సిపిఎం కార్యదర్శి బుర్రి శ్రీరాములు**

మునగాల, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి): సగభాగానికి పైగా ఉన్న బీసీలకు స్థానిక ఎన్నికలలోనే కాకుండా అసెంబ్లీ, పార్లమెంట్ మరియు చట్టసభలలో కూడా ఇదే విధంగా రిజర్వేషన్లను కేటాయించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మునగాల మండల కేంద్రంలోని సుందరయ్య భవన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలలో గందరగోళాన్ని సృష్టించే విధంగా రాజకీయ నాయకులు ఉన్నారని, బీసీలకు కేటాయించిన 42% రిజర్వేషన్లను అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయంతో అసెంబ్లీలో 42 శాతం బీసీల రిజర్వేషన్లు అనే జీవోను పాస్ చేసి పార్లమెంటుకు పంపించగా, బీసీ జాతీయ నాయకుడు అని, జాతీయ అధ్యక్షుడిని అని చెప్పుకునే ఆర్.కృష్ణయ్య ప్రధానమంత్రి మోడీతో మాట్లాడి ఎందుకు పార్లమెంటులో పాస్ అయ్యే విధంగా కృషి చేయడం లేదో తెలపాలని, బీసీల పేరు చెప్పుకొని అనేక పార్టీలు మారుతూ ఎమ్మెల్యేగా,రాజ్యసభ సభ్యుడిగా పదవులు అనుభవిస్తున్నారు తప్ప బీసీల కోసం, బీసీల హక్కుల కోసం ఎలాంటి కృషి చేయడం లేదని అన్నారు. బీసీల కోసం బిజెపి నాయకులతో కొట్లాడి అయిన 42 శాతం రిజర్వేషన్ను పార్లమెంటులో



ఆమోదించేలా చేయాలని లేదంటే వెంటనే రాజ్యసభకు రాజీనామా చేయాలని అన్నారు. బీసీలను అడ్డం పెట్టుకొని పదవి మీద వ్యామోహంతో వ్యవహరిస్తున్నారే తప్ప, బీసీలకు న్యాయం చేయాలన్న ఆలోచన ఆయనకు లేదని, బీసీల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. బీసీ హక్కులు గాని, దేశ ప్రజల హక్కులు గాని, కార్మికుల సమస్యల హక్కులు గాని ప్రజల సమస్యలపై పోరాడే విధంగానే రాజకీయ విధానాలు ఉండాలని, అలాకాకుండా ఓట్ల రాజకీయం చేస్తున్న ఇలాంటి వారిని ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. భారతదేశంలోని బిజెపి పాలిత ప్రాంతాలైన పది రాష్ట్రాలలో రాజకీయం వ్యభిచారంగా మారిందని, అదేవిధంగా అన్ని రాష్ట్రాలలో రాజకీయ పార్టీలు అవలంబిస్తున్నాయని, ఆ పార్టీ నుండి ఈ పార్టీలోకి, ఈ పార్టీ నుండి ఆ పార్టీలోకి మారుతూ పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నారని, కిందిస్థాయి నాయకులకు ఎమ్మెల్యేలు ఎంపీలే మారుతున్నారు మేము మారితే తప్పేంటి అని అనుకుంటున్నారని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఇది కాదని, దానిని మరిచి రాజకీయ నాయకులందరూ ప్రవర్తిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశ కార్యక్రమంలో బచ్చలకూర స్వరాజ్యం, కొంపెల్లి వెంకటనారాయణ, మండవ వెంకటాద్రి, బచ్చలకూర మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి

### ధాన్యం కొనుగోలు కేంద్రాల పరికరాల పంపిణీ

తుంగతుర్తి, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి): రైతుల సంక్షేమమే ధ్యేయంగా, రైతును రాజును చేసే విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో



ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి త్వరలో ప్రారంభం కానున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం కొనుగోలు చేయు ఎంఎస్పి పరికరాలను వైస్ చైర్మన్ చింతకుంట వెంకన్నతో కలిసి పంపిణీ చేసి మాట్లాడారు. రైతులకు అన్ని రకాల యంత్రాలు అందుబాటులో ఉన్నాయని, ప్యాడి క్లీనర్లు, మ్యాచర్లు, తార్పాన్లు, కొనుగోలు కేంద్రాలకు నిర్వాహకులు తీసుకుని వెళ్లాలని సూచించారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వము మద్దతు ధర పొందాలని కోరారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తొలి ఏడాదిలోనే ' రైతు రుణమాఫీ' ఎవరికి బోనస్ పథకాలను అమలు చేసిన ప్రజా ప్రభుత్వం ఇప్పుడు రైతు భరోసా పేరుతో తమది రైతు పక్షపాత ప్రభుత్వాన్ని సగర్వంగా చెప్పుకునే విధంగా రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందని అన్నారు.



అనంతరం దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో విప్లవం తీసుకొచ్చేందుకు ప్రధాని నరేంద్ర మోడీ స్వీకారం చుట్టిన కొత్త పథకం ప్రారంభ సందర్భంగా మార్కెట్ డైరెక్టర్లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ను వీక్షించారు. రైతులకు అండగా ఉండేందుకు ధాన్య యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భూక్య మధు నాయక్, సగ్గం నర్సయ్య, వాసం వెంకన్న, అమృతమల్లు, బానోత్ శ్రీను నాయక్, సిబ్బంది రమేష్, అఖిల్, లింగరాజు, ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బీసీలకు అన్యాయం జరిగితే ఊరుకోం

### బీసీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి వల్లోజు వసంత కుమార్

మునగాల అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను హైకోర్టులో పిటీషన్ వేసి ఎన్నికలు జరగకుండా స్టే విధించి అడ్డుకోవడం అనేది సహించరాని కుట్ర అని ఇకనైనా బీసీలపై కుట్రలు చేసే విధానాన్ని మానుకోవాలని లేదంటే బీసీలందరం ఏకమై పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని బీసీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి వల్లోజు వసంత కుమార్ అన్నారు. నాడు అగ్రకులాల వారికి ఏడు శాతం ఉన్న రిజర్వేషన్ను 10




శాతం కు పెంచి ఏబిసి విధానాన్ని అవలంబిస్తే అడ్డుకోలేదని నేడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తే అడ్డుకొని బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని అలాంటివారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, ఎన్నికల సమయంలో బీసీల ఓట్లు కావాలి గాని బీసీలకు రిజర్వేషన్ ప్రకటిస్తే అడ్డుకుంటున్నారని 42 శాతం బీసీల రిజర్వేషన్ పై అన్ని రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో ఏకమై మద్దతు ఇవ్వాలని ఆయన రాజకీయ పార్టీలకు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో గడ్డం వినోద్, ఎస్కే జానీ, గరపాకుల నాగరాజు, మేడిపల్లి సతీష్, గంజి వీరబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆకుల శేషమ్మ మృతి బాధాకరం

అనంతగిరి,అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ సీనియర్ మహిళ నాయకురాలు ఆకుల శేషమ్మ మృతి బాధాకరమని మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి అన్నారు.మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో కాంగ్రెస్ నాయకురాలు ఆకుల శేషమ్మ ఇటీవల అనారోగ్యం కాలంతో మృతి చెందారు.కాగా శనివారం ఆకుల శేషమ్మ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన దశదినకర్మలో పాల్గొని ఆకుల శేషమ్మ కు అశ్రునివాళిలు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆకుల శేషమ్మ కుటుంబం కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు.కుమారుడు ఆకుల నాగేశ్వరరావు వ్యాపార రీత్యా వేరే ప్రాంతంలో ఉన్నప్పటికీ పార్టీకి తను అందిస్తున్న సహకారం అభినందనీయం అన్నారు.స్థానిక నాయకుల సహకారంతో శేషమ్మ కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చుందూరు




వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు,స్టేట్ లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ బోడపూడి సత్యనారాయణ, బాదే రమేష్, రామినేని లక్ష్మీనారాయణ, రామినేని వెంకటనారాయణ, ఆకుల నాగేశ్వరరావు, సీఐ ఆకుల రమేష్, మేకల అంజయ్య, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన చెవిటి వెంకన్న యాదవ్

తుంగతుర్తి, అక్టోబర్ 11,(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని గానుగుబండ గ్రామానికి చెందిన



విశాలాంధ్ర రిపోర్టర్ భూపతి సైదులు, అరుణల దంపతుల కుమారులు భూపతి హర్షసాయి, వరుణ్ తేజ్ ల పంచ కట్టు మహోత్సవానికి రాష్ట్ర వ్యవసాయ, రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రెతీనేని శ్రీనివాసరావు, పోలెపోక రామచంద్రు, తీగల వెంకన్న, ఉబ్బని రఘుపతి తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

## నైతిక విలువలతో కూడిన విద్యను అందించిన విద్యా సంస్థ సిసిఆర్

**50 ఏళ్లుగా వేలాదిమంది విద్యార్థులను తీర్చిదిద్దిన విద్యాసంస్థ**

**విద్యా కుసుమాలను వికసింప చేసిన అత్యుత్తమ విద్యాసంస్థ సిసిఆర్**


**ఏసుప్రభువు బోధనలే విద్యాసంస్థకు పునాది**

**అంబరాన్ని అంటిన సిసిఆర్ స్వర్ణోత్సవ వేడుకలు**

కోదాడ టౌన్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి): పాఠశాల ఆవిర్భావం నాటినుండి నేటి వరకు నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తూ వేలాది మంది విద్యార్థులను తీర్చు దిద్దుతున్న విద్యా సంస్థ సేంట్ జోసఫ్ సిసిఆర్ అని బిషప్ ధమన్ కుమార్ అన్నారు. శనివారం కోదాడ సిసిఆర్ విద్యా నిలయంలో పాఠశాల స్వర్ణోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యతోనే వినయం, క్రమశిక్షణ అలవడుతాయని సిసిఆర్ ఉపాధ్యాయులు ఉన్నత విలువలతో కూడిన విద్యను గత 50 ఏళ్లుగా విద్యార్థులకు బోధించారన్నారు. ఏసుప్రభు బోధనలు ప్రేమా, శాంతి, కరుణా, జాలి, దయ పాఠశాల స్వర్ణోత్సవాలకు ఆనాటి పూర్వ





విద్యార్థులు చేరుకోవడానికి ప్రధాన భూమిక అన్నారు. ఎంతోమంది త్యాగమూర్తుల సేవల ఫలితంగానే దిగ్విజయంగా ఈ పాఠశాల నేటి వరకు కొనసాగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన క్రమశిక్షణ పట్ల శ్రద్ధ వహించాలన్నారు. కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ మాట్లాడుతూ ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో సిసిఆర్ పాఠశాల సఫలీకృతమైందన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ పాఠశాల తల్లిదండ్రుల అభిమానాన్ని పొందిందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆన్ జ్యోతి మాట్లాడుతూ పాఠశాలలో గత 50 ఏళ్ల నుండి వేలాదిమంది విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసి దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. సంస్థ నిబంధనలకు అనుగుణంగా పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఉన్నత ప్రమాణాలు, విలువలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పాఠశాలలో అమలు చేస్తున్నామని అన్నారు. పాఠశాల నివేదికను సమర్పించారు. స్వర్ణోత్సవాల సందర్భంగా విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, సుపీరియర్ జనరల్ జపమాల వట్టే, ప్రోవిన్షియల్ సుపీరియర్ ఉడుముల శేరీలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### అయ్యప్ప స్వాములకు 5వ రోజు అన్న ప్రసాద వితరణ

అనంతగిరి ,అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని తెలంగాణ శబరిమల శ్రీ హరిహరపుత్ర



అయ్యప్ప స్వామి ఆలయంలో ఐదవ రోజు అన్నదాన కార్యక్రమం కొనసాగింది.అయ్యప్ప దీక్ష చేపట్టిన 260 మంది స్వాములు అన్న ప్రసాద వితరణ బిక్ష స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొండపల్లి వాసు మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు నిత్య అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి ఆశీస్సులతో పాత్రులు కావాలని కోరారు. అన్నదానానికి దాతలుగా వ్యవహరిస్తున్న వారిపై స్వామి వారి కరుణ కటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. అన్న ప్రసాద వితరణ 58 రోజులపాటు కొనసాగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గాదం లింగయ్య, ఐతనబోయిన వెంకటేశ్వర్లు,పి.నరసింహారావు,అల్లెబోయిన కోటయ్య,గాదం శీను,సంగబోయిన ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర విద్యార్థులకు న్యాయం చేయాలి

## - కృష్ణయ్యను కలిసిన జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్



బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) 40 సంవత్సరాలుగా బి సి ల కొరకు అనునిత్యం పోరాటం చేస్తున్న బీసీల ముద్దుబిడ్డ బీసీల నాయకుడు ఆర్ కృష్ణయ్య ని వారి నివాసంలో మర్యాదగపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించిన జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు పిట్ల శ్రీధర్, రాష్ట్ర అధ్యక్షులు వల్లపు శివకుమార్ , జాతీయ గౌరవ అధ్యక్షుడు రూపాని లోకనాథం, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బోదాసు రవి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ జరుపటి రాజు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ముద్దంగుల ఆంజనేయులు , గోగుల రమేష్ అనంతరం జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్ గారు మరియు పెద్దలు ఆర్ కృష్ణయ్య గారితో వడ్డెరుల పలు సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వడ్డెర విద్యార్థులకు గురుకులాలలో మెరిట్ పై కాకుండా కుల ప్రతిపాదికన సీట్లు కేటాయించాలని, ఈ విషయంపై బీసీల గురించి అనునిత్యం పోరాటం చేసే ఆర్ కృష్ణయ్య గారు మా వడ్డెరల తరపున ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి మా వడ్డెర విద్యార్థులకు ఎగ్జామ్ లో మెరిట్ మార్కులు తక్కువ వచ్చిన కూడా సీట్లు కేటాయించేలా చూడాలని కోరడం జరిగిందన్నారు. ఎందుకంటే మా వడ్డెర విద్యార్థుల తల్లిదండ్రులలో ఇదివరకు చదువుకున్న వారు చాలా తక్కువ శాతం ఉన్నారని తెలిపారు. వారు చదువుకోలేదు కాబట్టి ఇంటి దగ్గర పిల్లలకు చదువు చెప్పలేని పరిస్థితి ఎవరైనా కొంచెం చదువుకున్న వాళ్లు ఉన్నా కూడా ప్రతిరోజు వారు ఏదో ఒక కష్టం చేసుకునేదాకా వారికి పొట్ట గడవనిపరిస్థితి పని చేసుకుని ఇంటికి వచ్చి పనుల ఒత్తిడి కారణంగా పిల్లలకు ఇంటిదగ్గర చదువులు చెప్పలేని పరిస్థితి అన్నారు. ప్రైమరీ క్లాసెస్ లో మా పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో అంతంత మాత్రంగానే చదువుకొని ఉంటారనీ గురుకులానికి ఎగ్జామ్ రాసేటప్పుడు ఆ కాంపిటీషన్ ఎగ్జామ్స్ లో మా విద్యార్థులకు మార్కులు కొంచెం తక్కువే వస్తాయన్నారు. అలా కాంపిటీషన్ ఎగ్జామ్స్ లో ఒక్క మార్కు తగ్గినా కూడా మా విద్యార్థులకు సీట్లు ఇవ్వడం లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాక్ గ్రౌండ్లో మా పిల్లలకు చదువుకునేందుకు సరైన అవకాశమే లేదన్నారు. మీరు పెట్టే కాంపిటీషన్ ఎగ్జామ్స్ లో మెరిట్ లేక, గురుకులాల్లో సీట్లు రాక మళ్లీ వెనక్కి వెళ్లి గవర్నమెంట్ స్కూళ్లలో.. చదువుకుంటున్నారన్నారు. ప్రభుత్వం గురుకులాల్లో విద్యార్థులకు కేటాయించే సీట్లలో మా వడ్డెర విద్యార్థులకు మెరిట్ ప్రకారం కాకుండా కుల ప్రతిపాదికన సీట్లు కేటాయించాలని, అలా కుదరని పక్షంలో జిల్లాకు ఒకటి చొప్పున వడ్డెరల కోసం వడ్డెర గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని జాతీయ వడ్డెర సంఘం తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, విజ్ఞప్తి చేస్తూ విషయాలను ఆర్ కృష్ణయ్య ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని కోరమన్నారు. ఆర్ కృష్ణయ్య స్పందిస్తూ సంచార జాతుల వారికి మీరు చెప్పిన ప్రకారంగానే సీట్లు కేటాయిస్తున్నారని, వడ్డెరలు కూడా సంచార జాతికి చెందిన వారేనని, ఎక్కడ పని ఉంటే అక్కడికి వెళ్లి పనిచేస్తూ బతుకుతారని, అలాగే ఇప్పటికీ వడ్డేరులు విద్య పరంగా చాలా వెనుకబడి ఉన్నారని, విద్య అనేది లేనందున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వడ్డెర్లకు చాలా తక్కువగా ఉన్నాయని, కచ్చితంగా మీరు చేసిన ప్రతిపాదన ప్రకారం వడ్డెర విద్యార్థులకు గురుకులాల్లో సీట్లు కేటాయించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, ఈ విషయంపై కచ్చితంగా పోరాటం కూడా చేస్తానని తెలియజేశారు.మా సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఆర్ కృష్ణయ్య జాతీయ వడ్డెర సంఘం తరపున పిట్ల శ్రీధర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

### బ్లడ్ డొనేషన్ షుగర్, హెల్త్ క్యాంప్ పై సమావేశం: సీతలె రమేష్



బీర్కూర్ 11అక్టోబర్ (ప్రజా జ్యోతి) బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ అధ్యక్షులు సితలే రమేష్ మాట్లాడుతూ అక్టోబర్,నవంబర్ నెలలో దిల్ సే చేయబోయే కార్యక్రమాల గురించి లయన్స్ సభ్యులు అందరూ కలిసి షుగర్ క్యాంప్, హెల్త్ క్యాంప్, బ్లడ్ డొనేషన్ క్యాంప్ గురించి లయన్స్ క్లబ్ మీటింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు సీతలె రమేష్, ట్రెజరర్ మేకల గాలయ్య ,జోన్ చైర్మన్ కోట్టురి సంతోష్ , లయన్స్ సీనియర్ సభ్యులు కిషోర్ దాస్ (డి సి), మేకల విఠల్ గారు (ఎం జె ఎఫ్),రషీద్ ,లయన్స్ క్లబ్ సభ్యులు కార్తీక్ పటేల్ ,మైత్రీ కిరణ్ పాల్గొన్నారు.

### కామారెడ్డి వాంబే కాలనీలో సీసీరోడ్డు మంజూరు





కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 11 ప్రజా జ్యోతి కామారెడ్డి పరిధిలో ఈరోజు 20 వాంబే కాలనీ లో గల మజీద్ రోడ్ నుంచి డ్రైవర్ కాలనీ రోడ్డు దాకా సిసి రోడ్డు వేయుటకు ఈరోజు రోడ్డు క్లీన్ చేయడం జరిగింది దీనిని గౌరవ ప్రభుత్వ సలహాదారుడుశ్రీ మహమ్మద్ షబ్బీర్ అలీ గారు సాంక్షన్ చేయడం జరిగింది వారికి 20వ వార్డు ప్రజలతరఫున కృతజ్ఞతలు వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కళ్లెం సత్యం, ఎండి రఫిక్, శ్రీకర్ ,హమీద్ ,జాఫర్, యాదగిరి మరియు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

### జోనల్ స్థాయి క్రీడలకు ఎంపికైన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు



నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 11 (ప్రజా జ్యోతి) జోనల్ స్థాయి క్రీడలకు ఎంపికైన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు. నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం లోని గిరిజన ఆశ్రమం పాఠశాల విద్యార్థులు జిల్లా జోనల్ స్థాయి క్రీడలకు ఎంపికైనట్టు హెచ్ఎం జి. భోజరామ్ పిడి కె .ప్రశాంత్ తెలిపారు. శుక్రవారం ఇందల్వాయి మండలం గన్నారంలో నిర్వహించిన జోనల్ సెలక్షన్లో ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఎంపికైనట్టు తెలిపారు .ఈ క్రీడాలకు ఎంపికైన విద్యార్థుల కు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు. జోనల్ క్రీడలకు ఎంపికైన విద్యార్థులు జి .నితిన్ అండర్ 17 వాలీబాల్ కు జే. రాహుల్ . శ్రీరామ్ అండర్ 14 కబడ్డీ కి ఎంపికైనట్లు తెలిపారు. ఈ ముగ్గురు విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

## గాంధారిలో ఎమ్మార్పీఎస్ నిరసన, కుట్ర దారులను శిక్షించాలని డిమాండ్



గాంధారి, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌పై చెప్పుతో దాడికి ప్రయత్నించి, అవమానపరిచిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేసింది. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు గాంధారి మండల కేంద్రంలో శనివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్ మంథని సామ్యూల్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి యత్నాన్ని ఖండిస్తూ, నిందితుడిని కఠినంగా శిక్షించాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. కుట్రదారులను బయటకు తీసుకురావాలి సామ్యూల్ అన్నారు. ఈ సందర్భంగా మంథని సామ్యూల్ మాట్లాడుతూ, ఈ దాడి యత్నం వెనుక ఉన్న కుట్రదారులను కేంద్ర ప్రభుత్వం వెంటనే బయటకు తీసుకురావాలని కోరారు. భారత రాజ్యాంగ వ్యవస్థపై దాడికి ప్రయత్నించిన ఈ చర్యను ఆయన తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో గంగారం, సాయిలు, బుమయ్యా, సంగయ్య తదితరులు పాల్గొన్నారు. న్యాయవ్యవస్థపై జరిగిన దాడిని ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా పేర్కొంటూ, ఎమ్మార్పీఎస్ తమ నిరసన గళాన్ని వినిపించింది.

## జిల్లా స్థాయికి క్రీడాకారుల ఎంపిక







కమ్మర్‌పల్లి అక్టోబర్ 11,ప్రజా జ్యోతి. కమ్మర్‌పల్లి జోనల్ అంతర్ పాఠశాలల జూనియర్ వాలీబాల్, సబ్ జూనియర్ కబడ్డి బాల బాలికల క్రీడాకారుల ఎంపికలను జిల్లా పరిషత్ పాఠశాల చౌటుపల్లిలో నిర్వహించడం జరిగింది. ఈ ఎంపికలకు మండల విద్యాధికారి ఆంధ్రయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకోవడం జరిగింది. ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరిగే నిజామాబాద్ జిల్లాస్థాయి క్రీడ పోటీలకు కమ్మర్ పల్లి జోనల్ తరఫున ప్రాతినిథ్యం వహిస్తారు. ఈ ఎంపిక కార్యక్రమంలో మోర్తాడు కమ్మర్ పల్లి ఏరుగట్ల మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు, నాగభూషణ్,నాగేష్ ,శ్యామ్, ప్రేమ్ ఆనంద్, రమేష్ గౌడ్ ,మాధురి ,జ్యోతి ,స్వప్న, బాలు సంజీవ్, పాల్గొని క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాస్ ,బంతిలాల్, నరేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై విద్యార్థులకు అవగాహన





నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 11 (ప్రజా జ్యోతి) సమాచార హక్కు చట్టంపై విద్యార్థులకు అవగాహన. నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు శనివారం సమాచార హక్కు చట్టం (ఆర్.టి.ఐ ఏ సిటీ) పై ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంకం నరేష్, మురళి, హాజరై విద్యార్థులకు సమాచార హక్కు చట్టం యొక్క ఉద్దేశ్యం, ప్రాముఖ్యత, పౌరులు దానిని ఎలా వినియోగించుకోవచ్చో వివరించారు.వారు మాట్లాడుతూ .. "సమాచార హక్కు చట్టం ప్రతి పౌరుడికి ప్రభుత్వ వ్యవస్థల్లో పారదర్శకత, బాధ్యత, ప్రజాస్వామ్యాన్ని బలపరిచే శక్తి ఇస్తుంది" అని పేర్కొన్నారు. అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, పలు ప్రశ్నలు అడిగి చట్టం గురించి లోతైన అవగాహన పొందారు.విద్యార్థులకు మరింత అవగాహన కొరకు సమాచార హక్కు చట్టం యొక్క కరపత్రాలను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమ%శీ% లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం రాజేష్ రెడ్డి, ఉపాధ్యాయులు సౌమిత్రి, రమేష్, గంగరాజు, కవిత,సాహిత్య , ఇంటర్ విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఓట్లు మావి సీట్లు మీవా

## - బిసి 42% రిజర్వేషన్ కొరకై రాస్తారోకో - హైకోర్టు లాయర్ వెంకటరెడ్డి దిష్టిబొమ్మ దహనం



బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 11 బీబీపేట మండల కేంద్రంలో చౌరస్తా వద్ద మండలంలోని బీసీలందరూ కలిసి బీసీలకు కేటాయించిన 42% రిజర్వేషన్ కొనసాగించాలని ఓట్లు మావి సీట్లు మీవా అనే నినాదంతో ధర్నా మరియు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా బీబీపేట్ మండల్ బిసి ఐక్య కార్యాచరణ కన్వీనర్ దేవునిపల్లి దేవరాజ్ మాట్లాడుతూ మొన్న హైకోర్టులో వేసిన జీవో 9 కి వ్యతిరేకంగా 9% ఉన్న అగ్ర వర్ణాలు బీసీలను రాజకీయంగా అభివృద్ధి చెందకుండా చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్‌పై గవర్నర్ సంతకం చేయాలి అని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కులగణన పూర్తి చేసిన అనంతరం రాష్ట్ర మంత్రివర్గం తీర్మానం చేసి, అసెంబ్లీ, మండలిలో బిల్లు ఆమోదించిన తర్వాత అన్ని పార్టీల మద్దతుతో గవర్నర్ వద్దకు పంపిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లుపై గవర్నర్ వెంటనే సంతకం చేయాలని గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న ఆర్డినెన్స్‌పై త్వరితగతిన సంతకం చేయడం ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు అడ్డువచ్చే అగ్ర వర్గాలకు ఖబర్దార్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ ఇలానే అగ్రవర్ణాలు కానీ హైకోర్టు తీర్పు గాని బీసీలకు వ్యతిరేకంగా వస్తే ఎంతకైనా తెగిస్తామని డిమాండ్ చేశారు. అనంతరం హైకోర్టులో బీసీలకు వ్యతిరేకంగా పిటిషన్ వేసిన హైకోర్టు లాయర్ మాధవరెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల బిసి కార్యాచరణ కన్వీనర్ దేవునిపల్లి దేవరాజు, మాజీ ఎంపిటిసి దుంప భూమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రమేష్, యెంబరి గంగాధర్, బాయికాడి బాలయ్య, ఆది రాజయ్య, ఏంబరి వెంకటేశం, కుర్ల వెంకటేశం పెనుగండ్ల రవి మరియు పుర ప్రముఖులు మరియు వివిధ కుల సంఘాల అధ్యక్షులు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### రోడ్డుల మీద ధాన్యలను అరబెటవద్దు

- ఎస్ఐ అనిల్ రెడ్డీ







కమ్మర్‌పల్లి అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి) నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండల పరిధిలోని గ్రామాలలో రోడ్లపై ధాన్యాలను ఆరబెట్టడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారాని ఎస్సై అనిల్ రెడ్డి అన్నారు. మండలంలోని ప్రధాన రహదారులు,గ్రామీణ రోడ్లపై రైతులు మక్కజొన్న, వరి,సోయా ఇతర పంటలను ఆరబెట్టడమే కాకుండా రాళ్లు కూడా రోడ్లమీద అడ్డం పెట్టడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందాని అన్నారు. రోడ్లపై మక్కలు, వరి ధాన్యం ఆరబెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై అనిల్ రెడ్డి స్పష్టం చేశారు.

## సెల్ ఫోన్ల రికవరీ



కమ్మర్‌పల్లి అక్టోబర్ 11,ప్రజా జ్యోతి. కమ్మర్ పల్లి మండల పరిధిలో ఇటీవలి కాలంలో దొంగతనానికి గురైన రెండు మొబైల్ ఫోన్లను గుర్తించి, వాటిని బాధితులకు కమ్మర్పల్లి యస్.ఐ గా %+%.అనిల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా యస్.ఐ మాట్లాడుతూ.. మొబైల్ ఫోన్లు చోరీకి గురైన బాధితులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా తమ ఫోన్లను ట్రాక్ చేసి తిరిగి పొందే అవకాశం ఉందని వివరించారు. చోరీ జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా దొంగతనమైన మొబైల్ ఫోన్‌లను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించవచ్చని అలాగే చోరి అయిన ఫోన్ ల వివరాలను పోర్టల్ లో ఎంట్రీ చేసి రికవరీ లో సహాయపడిన పోలీస్ కానిస్టేబుల్ %+%. వసుధ ను ఎస్సై జి అనిల్ రెడ్డి అభినందించారు.

### నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

- ఎస్సై బొజ్జ మహేష్



ఎల్లారెడ్డి అక్టోబర్- 11 (ప్రజా జ్యోతి) నేరాల నియంత్రణ, కేసులు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎస్సై బొజ్జ మహేష్ అన్నారు. శనివారం ఎల్లారెడ్డి ముస్లిం వెల్ఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మదర్సలో ముస్లిం సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మహేష్ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రిచ వచ్చున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని అన్ని మసీదు వద్ద, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ముస్లిం మాత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దుద్దెడ రైతు వేదికలో ప్రధాని ధన్-ధాన్య కృషి యోజన ప్రత్యక్ష ప్రసారం






**కొండపాక అక్టోబర్ 11 ప్రజా జ్యోతి** ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా ప్రధానమంత్రి ధన్%-%ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రధాని ఢిల్లీ నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా స్థాయిలో దుద్దెడ రైతు వేదికలో వీక్షించారు. పథకంలో భాగంగా రైతులకు పప్పు దినుసుల ఉత్పత్తి పెంపుదల, సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యత, అధిక దిగుబడులు సాధించే మార్గాలపై వివరాలు అందించారు. రైతులు సేంద్రియ పద్ధతుల్లో పంటలు పండించి ఆదాయాన్ని పెంచుకోవాలని ప్రధాని సూచించారు. ఈ సందర్భంగ వ్యవసాయ, పశుసంవర్ధక . మత్స్యశాఖలకు సంబంధించిన పలు కొత్త పథకాలను ప్రధానమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి స్వరూప రాణి, పశుసంవర్ధక శాఖ అధికారి కొండలరెడ్డి, ఉద్యాన శాఖ అధికారి కౌసల్య, ఆయిల్‌ఫెడ్ అధికారి భాస్కరరెడ్డి, కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపక శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ బి. పరశురాములు, జిల్లా వ్యాప్తంగా మండల వ్యవసాయ అధికారులు, పశు వైద్యులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, సిద్దిపేట, కొండపాక, గజ్వేల్, చేర్యాల ప్రాంతాల ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలి

**– సీపీఎం నాయకుడు శెట్టిపల్లి సత్తిరెడ్డి**



**కొమురవెల్లి, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఆన్లైన్‌లో ఉన్న లోపాలను తక్షణమే సవరించి, బిల్లులను విడుదల చేయాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల ప్రధాన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి తాడూరి రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సత్తిరెడ్డి మాట్లాడుతూ, కొమురవెల్లి మండలంలోని 11 గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి లబ్ధిదారులను ఎంపిక చేసిందని చెప్పారు. అధికారులు వచ్చి ముగ్గులు వేసి పనులు ప్రారంభించగా, లబ్ధిదారులు బేస్మెంట్ దశ వరకు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. యితే, ఆన్లైన్‌లో ఫోటోలు అప్‌లోడ్ కాకపోవడం, క్యాప్సూల్స్ నమోదు కాని లోపాలు, ఓటిపీ సమస్యల కారణంగా బిల్లులు ఆగిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా లబ్ధిదారులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తీసుకొని ఇళ్ల నిర్మాణం చేపట్టారని, ఇప్పుడు వడ్డీ ఒత్తిళ్లతో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. సంబంధిత అధికారులు తక్షణమే ఆన్లైన్‌లోని సాంకేతిక లోపాలను సవరించి, బిల్లులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అత్తిని శారద, మండల కమిటీ సభ్యులు తాడూరి మల్లేశం, నీల భిక్షపతి, ఉల్లంపల్లి సాయిలు, ఆరుట్ల రవీందర్, ఉల్లపల్లి నర్సవ్వ, తాడూరి భరత్ కుమార్, దాసరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సులభ గణిత బోధన పద్ధతులను రూపొందించుకోవాలి

**– టీఎంఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్**







**సిద్దిపేట, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** విద్యార్థులకు గణితం సులభంగా అర్థమయ్యేలా బోధనా పద్ధతులను రూపొందించుకోవాలని తెలంగాణ గణిత ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్ ఉపాధ్యాయులకు సూచించారు. టీఎంఎఫ్ సిద్దిపేట జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం శనివారం సిద్దిపేటలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. జిల్లా శాఖ అధ్యక్షుడు వంటేరు సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా, అలాగే గణిత స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ గణితంలో రాణించిన విద్యార్థి మిగిలిన అన్ని విషయాలలోనూ ప్రతిభ కనబరుస్తాడన్నారు. కాబట్టి ఉపాధ్యాయులు గణితాన్ని భయపెట్టే అంశంగా కాకుండా, ఆసక్తికరమైన విధంగా బోధించే పద్ధతులను అభివృద్ధి చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పన్యాల అశోక్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అజయ్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి వెంకటేశ్వర్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనోహర్, ఉపాధ్యక్షుడు పుల్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మొద్దు నిద్రలో కాంగ్రెస్ సర్కారు

**– పంటను అమ్ముకోవడానికి ఇబ్బందులు**
**– బీఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి**







**సిద్దిపేట,అక్టోబర్ 11(ప్రజాజ్యోతి):-** రైతుల సంక్షేమమంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతాంగానికి తీరని అన్యాయం చేస్తుందని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్క జొన్న రైతులు పంట అమ్ముకోవడానికి ఇరవై రోజులుగా పడిగాపులు కాస్తుండటం ప్రభ్యుత్వ మొద్దు నిద్రకు నిదర్శమన్నారు. శనివారం నాడు సిద్దిపేట మార్కెట్ యార్డ్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బి ఆర్ ఎస్ నాయకులు, రైతుల తో కలిసి ఆందోళన చేపట్టారు. మొక్కజొన్న రైతులు పడుతున్న ఇబ్బందులను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు తమ పంటను దళారులకు అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నష్టాల్లో ఉన్న రైతులు దళారులకు అమ్ముకోవడం ద్వారా తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఇంకెప్పుడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తారని ప్రభుత్వానికి లేఖ రాశారని, అయినా ఎలాంటి స్పందన లేదని తెలిపారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారో, ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. ఎన్నికలకు ముందు రైతులకు అన్ని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక కనీసం మద్దతు ధర కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మరొక రెండు రోజుల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోతే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుల నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దరిపల్లి శ్రీను, సత్యం రెడ్డి, భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

**– పది లక్షల భీమా కల్పించాలి – సిఐటియు రాష్ట్ర కార్యదర్శి గోపాల స్వామి**






**సిద్దిపేట అర్బన్,అక్టోబర్11(ప్రజాజ్యోతి):-** మున్సిపల్ కార్మికుల కనీస వేతనం ఇరవై ఆరు వేల రూపాయలు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం పది లక్షల రూపాయలు కల్పించాలని, రిటైర్మెంట్ తర్వాత పెన్షన్ సౌకర్యం కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి డిమాండ్ చేశారు. శనివారం రోజున సిద్దిపేట జిల్లా మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ( సిఐటియు) నాలుగవ మహాసభ గుర్రం నరసింహులు, కొండేటి సతీష్ ల అధ్యక్షతన జరిగింది. మహాసభల ప్రారంభ సూచికగా గోపాల స్వామి జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు గత ప్రభుత్వాలు అనుసరించిన విధానాల మూలంగా వారి జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదని, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి విస్మరించిందన్నారు. మున్సిపల్ కార్మికుల కుటుంబాలు జీవనం కొనసాగించాలంటే నేడున్న పరిస్థితుల్లో కనీస వేతనం ఇరవై ఆరు వేల రూపాయలు ఉండాలని, అందుకుగాను మున్సిపల్ కార్మికులకు తక్షణమే ఇరవై ఆరువేల వేతనాన్ని నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛత తెలంగాణగా మార్చిన మున్సిపల్ కార్మికులకు వారి ఆరోగ్యాల కోసం ఈఎస్ఐ ,పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, ప్రమాదాలు జరిగి మరణిస్తే వాళ్ళ కుటుంబాలకు మరోసారి ఇచ్చే విధంగా కార్మికుల పేరున ఇన్సూరెన్స్ సౌకర్యం పది లక్షల వరకు చేయించాలని అందుకు జీవో తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే పని భద్రత సౌకర్యం కల్పించి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలన్నారు. రిటైర్మెంట్ అయిన తర్వాత వృద్ధాప్యంలో ఉన్నవారికి ప్రతినెల పెన్షన్ వచ్చే విధంగా సౌకర్యాలు కల్పించాలని ,ఈ సౌకర్యాలను కల్పించకపోతే రానున్న కాలంలో మున్సిపల్ కార్మికులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**నూతన కమిటీని ఎన్నిక..**

మునిసిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా కాముని గోపాలస్వామి ,అధ్యక్షులుగా గుర్రం నరసింహులు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొండేటి సతీష్, ప్రధాన కార్యదర్శిగాచొప్పరి రవికుమార్, కోశాధికారిగాగడి మల్ల వినోద ,ఉపాధ్యక్షులుగా డబ్బెట రాజయ్య, గ్యాదరి మహేష్, కనక లక్ష్మి, బూరుగు రవి,ఎలుక పల్లి దుర్గ, సహాయ కార్యదర్శులుగా గడ్డం సత్యం, ఐలేని రాజయ్య, జై విజయలక్ష్మి , అసక నరసింహులు, కమిటీ సభ్యులుగా కవిత ,లత ,బాలవ్వ, గడిపే ప్రశాంత్ ,తైదల రాజేశ్వరి, యాదమ్మ, బి సురేష్ లు ఎన్నికయ్యారు.


## 42 శాతం రిజర్వేషన్‌లు ప్రకటించాకే ఎన్నికలకు వెళ్లాలి

**– బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నర్సింలు యాదవ్**



**తొగుట అక్టోబర్ 11, (ప్రజాజ్యోతి):** బిసిలకు 42 శాతం రిజర్వేషన్ లు ప్రకటించాకే ఎన్నికలకు వెళ్లాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నర్సింలు యాదవ్ డిమాండ్ చేశారు. తొగుట మండలంలోని అఖిలపక్ష బీసీ నాయకులు బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చాకే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు . ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేయకుండా నిర్ణయం తీసుకోవాలని అగ్రవర్ణాలకు ఎటువంటి అన్యాయం జరగకపోయినప్పటికీ వారు కోర్టుల చుట్టూ తిరుగుతూ బీసీల నోటికాడి ముద్దను గుంజుకోవడానికి ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో భారీ ఎత్తున బీసీలమంతా ఏకతాటిపైకి వచ్చి తమ హక్కులను కాపాడుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా అఖిలపక్ష బీసీ నాయకులు బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 13న, బీసీ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో ఈనెల 14న రాష్ట్ర బందుకు పిలుపునిచ్చిన నిమధ్యంలో నేపథ్యంలో బిసి ప్రజలందరూ బందు ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దోమల కొమురయ్య, పాతుకుల వెంకటేశం, సిరినేని గోవర్ధన్, చిక్కుడు రమేష్ , కుర్మ యాదగిరి, చిప్ప నరసింహులు, బండారు రమేష్ గౌడ్, గొడుగు ఐలయ్య, కృష్ణగౌడ్, బొడ్డు తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## వద్ద కారు ప్రమాదం.. ఇద్దరికి తీవ్ర గాయాలు





**కొండపాక అక్టోబర్ 11ట ప్రజా జ్యోతి** హైదరాబాద్ రాంపల్లి నుండి కరీంనగర్ వెళ్తున్న కారు కొండపాక స్టేజీ రవీంద్ర నగర్ దగ్గర బర్రెను తప్పించబోయి రోడ్డు కిందకు దిగి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజాహంస, ప్రతాపరెడ్డి తీవ్రంగా, మల్లారెడ్డి స్వల్పంగా గాయపడ్డారు. సమాచారం తెలిసిన వెంటనే కొండపాక 108 సిబ్బంది మహేందర్, రమేష్ అంబులెన్సులో గాయపడిన వారిని సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించాలి

**– బీఆర్ఎస్ నాయకులు చార్వాక కుమార్**



**మిడిదొడ్డి, అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి):** రైతులు పండించిన మొక్కజొన్న పంట ను విక్రయించుకోవడం కోసం ప్రభుత్వం తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు చార్వాక కుమార్ డిమాండ్ చేశారు. శనివారం మిరుదొడ్డి విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్‌లో మొక్కజొన్నకు తక్కువ ధర లభిస్తోందని, ఉత్పత్తి వ్యయం కూడా రాని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కజొన్న పంటకు తగిన ధరలు రాకపోవడంతో రైతులు నష్టాలను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం కనీస మద్దతు ధర (%మీస్రా%) వద్ద కొనుగోలు చేపట్టాలని కోరారు. రైతు కష్టానికి గౌరవం ఇవ్వాలంటే వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు.

## ఘనంగా హనుమాన్ ఆలయ మొదటి వార్షికోత్సవం







**రాయికోడ్ అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** మండలకేంద్రమైన రాయికోడ్‌లోని హనుమాన్ మందిరం మొదటి వార్షికోత్సవమును పురస్కరించుకుని శనివారం వేదమంత్రోచ్చరణలతో అర్చకులు మాన్య సూక్తముచే ఆంజనేయస్వామికి అభిషేకం, పూజాకార్యక్రమాలు చేసిన తదుపరి స్వస్తి వచనము,నవగ్రహ మండలం,దేవత ఆహ్వానము, సర్వతోభద్రమండలం, ముఖ్య దేవత స్థాపణము, మహాగణపతి, రుద్రమన్యు హెూమం నిర్వహించి హారతిహళ్ళివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఈ పూజాకార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అంజనేయస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ సన్నిధిలోఅన్నప్రసాదా వితరణ చేశారు.

## 14న భద్రాచలంలో భద్రగిరి ప్రదక్షిణలు

**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**
**శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగును**



**రాయపోల్,అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** ఈ నెల 14న భద్రాచల దేవస్థానంలో శ్రీరామచంద్రుని జన్మ నక్షత్రాన్నిపునర్వసు పురస్కరించుకొని, మంగళవారం ఉదయం భద్రాచల దేవస్థానం ఆధ్వర్యంలో భద్రగిరి ప్రదక్షణ ఉంటుందని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు. ఈ దైవ కార్యక్రమంలో భక్తులందరు వేలాదిగా పాల్గొని సీతారాముల కృపకు పాత్రులు కావాలన్నారు. రామనామం అజేయమైందని శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయన్నారు. రామ నామాన్ని మించిన నామం మరొకటి లేదన్నారు. ప్రతిరోజు రామ నామాన్ని లిఖించి తరించాలని భక్తులకు పిలుపునిచ్చారు.

## రైతులు అభివృద్ధి చెందాలనేదే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లక్ష్యం

- చిరుధాన్యాలు వేయడం వల్లే అధిక లాభాలు
- చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి
- పప్పు ధాన్యాలపై జాతీయ మిషన్ అంటే, ధన్ ధాన్య కృషి యోజనను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ
- రాజేంద్రనగర్‌లోని నార్మ్‌లో ఆన్లైన్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని వీక్షించిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**రాజేంద్రనగర్, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) :** రైతులు అభివృద్ధి చెందాలనేదే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లక్ష్యం అని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన పప్పు



ధాన్యాలపై జాతీయ మిషన్ అంటే, ధన్ ధాన్య కృషి యోజనను దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం దేశవ్యాప్తంగా ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ అకాడమీలోని డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ ఆడిటోరియంలో ప్రారంభోత్సవ చేసి అగ్రికల్చర్ రీసెర్చ్ మేనేజ్మెంట్ రైతులు,నార్మ్ శాస్త్రవేత్తలు, ప్రాజెక్ట్, కాంట్రాక్టు సిబ్బంది,పిజిడిఎం- ఎబిఎం విద్యార్థులు సహాయ సిబ్బంది కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రధానమంత్రి ఆన్‌లైన్ ప్రసంగాన్ని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి వీక్షించారు. నార్మ్ డైరెక్టర్ ఐ/సి, & హెడ్, ఆర్ఎస్ఎం డివిజన్, డాక్టర్ వి.రామ సుబ్రమణ్యం ముఖ్య అతిథిని సత్కరించారు. ముందుగా, డాక్టర్ రమేష్ నాయక్, సీనియర్ సైంటిస్ట్ నార్మ్ సభకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ పర్యావరణ వ్యవస్థకు హాని కలిగించకుండా సహజ పంటలను పండించడంలో ఉత్తమ పద్ధతులకు కట్టుబడి ఉండాలని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ పథకాలను ఆయన వివరించారు. మన స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. దేశవ్యాప్తంగా 2.80 కోట్ల టన్నుల వరి ధాన్యాన్ని పండించడం జరుగుతుందన్నారు. కేవలం మనదేశంలో 40 లక్షల టన్నులు మాత్రమే వినియోగిస్తున్నామన్నారు. రైతులు చిరుధాన్యాలను పండించడం వల్ల అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. రైతులందరూ సమిష్టిగా కష్టపడి పంటలు పండించి అభివృద్ధి చెందాలని సూచించారు.

## రాజేందర్ నగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను సందర్శించినజిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి




**రాజేంద్రనగర్, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) :** శనివారం రంగారెడ్డి జిల్లా రాజేందర్ నగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్ర స్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్‌కు వేసిన సీళ్లను పరిశీలించి, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమం లో రాజేందర్ నగర్ తహశీల్దార్, వేర్ హౌస్ ఇంచార్జ్ రాములు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలే చంద్రశేఖర్ పార్థవ దేహానికి ప్రముఖుల నివాళులు

- ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్
- రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి
- పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్
- ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి
- కార్పొరేటర్లు వెంకటేశ్వర్ రెడ్డి - మొద్దులచ్చిరెడ్డి
- దరిపల్లి రాజశేఖర్ రెడ్డి





**ఎల్బీనగర్, అక్టోబర్ 11 ప్రజాజ్యోతి ప్రతినిధి :** ఉన్నత చదువుల కోసం అమెరికా లోని డల్లాస్ వెళ్లిన పోలే చంద్రశేఖర్ ను ఈ నెల 3వ తేదీన గుర్తు తెలియని దుండగులు జరిపిన కాల్పుల్లో చనిపోయారు వారి పార్థివదేహానికి ఐటీ శాఖా మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మల్రెడ్డి రామిరెడ్డి ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి వనస్థపురం కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి బి.యన్.రెడ్డి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి దరిపల్లి రాజశేఖర్ రెడ్డి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి ఎల్ బి నగర్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సామ రంగారెడ్డి తో కలిసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్ర దేశం అని చెప్పబడే అమెరికాలో ఇతర దేశాల నుండి చదువుకోవడానికి, ఉద్యోగం చేసుకోవడానికి, వ్యాపారం కోసం వెళ్ళినవారిని అకారణంగా, అన్యాయంగా గన్ కల్చర్ తో చంపే నీచమైన సాంప్రదాయం కొనసాగుతుందని చంద్రశేఖర్ ఎమ్ డి ఎస్ కోసం అమెరికా వెళ్తే అక్కడ అకారణంగా కాల్చి చంపారు. ఇది అత్యంత బాధాకరం. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను, ఇలాంటి సంఘటనలు అమెరికా లాంటి దేశాలలో కొనసాగకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రావు, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి గణేష్ రెడ్డి మెరుగు రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు రాజకీయ రంగంలో అవకాశం కల్పించాలి

బూర కొండ సత్తయ్య ముదిరాజ్



**కుల్కచర్ల, అక్టోబర్ 11 ( ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం నాయకులు బూరకొండ సత్తయ్య రాజకీయరంగంలో అడుగులు వేయడానికి గ్రామం తరపున ముందుకు రావడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు యువతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కుల్కచర్ల గ్రామ ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే పుట్టిన గడ్డకు మేలు చేసి,గ్రామాన్ని అభివృద్ధి పరచడానికి సర్పంచి అభ్యర్థిగా ఒక్క అవకాశం ఇవ్వాలని కోరినారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని నేటి యువత సద్వినియోగపరుచుకొని రాజకీయ రంగంలోకి రావాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో జరుగుతున్న అవినీతి రాజకీయాలకు అంతం పలకలి అంటే ప్రతి ఒక్క పార్టీ యువతకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.గ్రామ ప్రజలు ఒకసారి సర్పంచ్ అభ్యర్థిగా నాకు అవకాశం ఇస్తే ఈ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ముందుకు వస్తానని అన్నారు.భారతదేశాన్ని సరిహద్దుల్లో కాపాడడానికి 17 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల యువకులు సైనిక దళంలో పాల్గొని దేశానికి రక్షణ కల్పిస్తున్నారు. అలాంటప్పుడు నేటి యువతకు రాజకీయ రంగంలో ఒక అవకాశం కల్పిస్తే గ్రామాలు అన్నీ అభివృద్ధి పథంలో నడిపించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.కాబట్టి ప్రతి రాజకీయ పార్టీలు నేటి యువతకు అవకాశం ఇవ్వాలి.నేను పుట్టిన గడ్డకు నా గ్రామ ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని గ్రామ ప్రజలు నాకు కల్పించి ఒక్కసారి ఆశీర్వదించి నన్ను సర్పంచ్ అభ్యర్థిగా ఒక అవకాశం ఇస్తే వారికి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.

## ప్రైవేట్ పరిశ్రమల్లో కార్మిక హక్కులు పాలు పోతున్నాయి



**మోమిన్‌పేట్ అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల పరిధిలోని పెన్నార్, వోల్టా గ్రీన్, కార్తికేయ వంటి ప్రముఖ పరిశ్రమల్లో కార్మికులకు కనీస వేతనాలు, ప్రాథమిక సౌకర్యాలు కల్పించడంలో నిర్వాహకులు విఫలమవుతున్నారని సిటియు జిల్లా అధ్యక్షులు ఆర్. మహిపాల్ తీవ్రంగా విమర్శించారు. సిటియు ట్రేడ్ యూనియన్ బృందం నేడు ఈ పరిశ్రమలను పర్యటించి, మేనేజ్‌మెంట్‌తో పాటు కార్మికులతో సమావేశమై, వారి సమస్యలను తెలుసుకుంది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ – "ప్రభుత్వం నిర్దేశించిన కనీస వేతనాలు, ఎనిమిది గంటల పని విధానం, వారాంతపు సెలవులు అమలు చేయకపోవడం తీవ్రంగా ఖండనీయమని" అన్నారు. అతను ఇంకా మాట్లాడుతూ – "ప్రైవేట్ కంపెనీలు కార్మికుల రక్తాన్ని పీలుస్తున్నాయి. పెరిగిన ధరల పరిస్థితుల్లో కార్మికులు బతకలేని స్థితికి చేరారు. ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు, ప్రమాద బీమా (యాభై లక్షలు), బోనస్‌లు, ఫెస్టివల్ అలవెన్సులు ఇవ్వడం మేనేజ్‌మెంట్ బాధ్యత. కానీ కంపెనీలు దీనిపై చులకన ధోరణి అవలంబిస్తున్నాయి," అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాదు, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి పనిచేస్తున్న కార్మికులకు తగిన వసతి, నీరు, విద్యుత్, భద్రతా సదుపాయాలు కూడా కల్పించాల్సిన అవసరముందని సూచించారు. కంపెనీలలో పనిచేస్తున్న సెక్యూరిటీ వర్గం నుండి ఉత్పత్తి విభాగం వరకు అందరికీ సమాన వేతనాలు, గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిపాల్ మాట్లాడుతూ %--% "కంపెనీలు 12 గంటలు పని చేయిస్తున్నాయి, ఇది కార్మిక చట్టాల ఉల్లంఘన. వెంటనే 8 గంటల పని విధానం అమలు చేయాలి. డ్యూటీ సమయంలో కార్మికులకు బెల్లం, టీ, యూనిఫాం, బూట్లు ఇవ్వాలి. ఈ అంశాలపై జిల్లా కార్మిక శాఖ అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ జరపాలని, లేకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరించారు." ఈ కార్యక్రమంలో సిటియు నాయకులు సుదర్శన్, సతీష్, అగ్వోర్ కంపెనీ కార్మికులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగుల ఆశాజ్యోతి ముత్తినేని వీరన్న





**మోమిన్ పెట్, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) :** వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరన్న రాష్ట్ర వికలాంగులకు ఆశాజ్యోతి అని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం, జాతీయ వికలాంగుల హక్కుల వేదిక వికారాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మురహరి అన్నారు. ముత్తినేని వీరన్న పుట్టినరోజును పురస్కరించుకొని జాతీయ వికలాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో మోమిన్ పెట్ మండలం, ఎన్కతల గ్రామంలో కేక్ కట్ చేశారు.

ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ వికలాంగులకు అనేక సంవత్సరాలుగా అపరిష్కృత సమస్యలు అనేకం ఉన్నాయన్నారు. వాటన్నింటినీ ఇప్పటికే ముత్తినేని వీరన్న దృష్టికి తీసుకెళ్లామని, పరిష్కరించేందుకు సానుకూలంగా స్పందించారని అన్నారు. సమస్యలను సావధానంగా వినడమే కాకుండా, పరిష్కారం కోసం కృషి చేస్తున్న వీరన్న భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. వికలాంగులు ఐక్యమత్యంతో ఎప్పటికప్పుడు సమస్యలపై పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వికలాంగు లకు అన్ని రంగాలలో ప్రాధాన్యతనిస్తూ సముచిత స్థానం కల్పించడంతోపాటు వారి సంక్షేమం కోసం సమగ్రమైన విధివిధానాలు రూపకల్పన చేసి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎన్కతల గ్రామ కార్యదర్శి పోతురాజు బిచ్చయ్య, కార్యనిర్వాక కార్యదర్శి కోళ్ళ రంగారెడ్డి, నాయకులు బోయ వెంకటయ్య, చిన్న జగన్, ప్యాట కిష్టయ్య, మన్నె శ్రీనివాస్, బోయిని నర్సింలు, బోయ లక్ష్మయ్య, మంగలి అనంతమ్మ, ఎర్ర అంజయ్య, మునగాల సంగయ్య, బొడ్డు పాపమ్మ, మోకిల స్వరూప, బొడ్డు ఈశ్వరమ్మ, చెర్ల అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మ్యాజిక్‌బ్రిక్స్ హోమ్ ఇంటీరియర్స్ మెగా ఎక్స్‌పోకు హైదరాబాద్‌లో అద్భుత స్పందన

### డిజైన్ ఆధారిత ఇన్నోవేషన్, మాడ్యులర్ లివింగ్, స్మార్ట్ హోమ్ సొల్యూషన్‌ల ప్రదర్శన







**శేరిలింగంపల్లి, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) :** దేశంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ పోర్టల్ అయిన మ్యాజిక్‌బ్రిక్స్, హైదరాబాద్‌లో నిర్వహించిన హోమ్ ఇంటీరియర్స్ మెగా ఎక్స్‌పో అద్భుత విజయాన్ని సాధించింది. గృహ యజమానులు,డిజైన్ ప్రేమికులు, ఇంటీరియర్ రంగ నిపుణుల నుండి అపూర్వమైన స్పందన లభించింది.ఈ ఎక్స్‌పోలో దేశంలోని విశ్వసనీయమైన కొత్తగా ఎదుగుతున్న ఇంటీరియర్ బ్రాండ్లు హోమ్‌లేన్, హోమ్‌లేన్ లక్స్, ఇంటీరియర్ ప్లస్, లివిన్ ఇంటీరియర్, డ్రీమ్ మాడ్యులర్, డిజైన్ ఇన్నోవేషన్, హోంవిజ్ ఇంటీరియర్స్, దిశా ఇంటీరియర్,స్టైల్స్ కిచెన్స్ ఒక్క వేదికపై తమ ప్రదర్శనను ఇచ్చాయి. మాడ్యులర్ కిచెన్లు, వార్డ్‌రోబులు, ఫర్నిషింగ్స్, స్మార్ట్ హోమ్ టెక్నాలజీలు వంటి విభిన్న సొల్యూషన్‌లను చూపిస్తూ నగరంలోని డిజైన్-ఫార్వర్డ్ జీవనశైలిపై పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబించింది. ఇది ఆహ్లాదకరమైన, సామాజిక,హోస్ట్-రెడీ హోమ్‌లపై ప్రజల అభిరుచి పెరుగుతున్నదనాన్ని సూచిస్తుంది. మ్యాజిక్‌బ్రిక్స్ సీఈఓ సుధీర్‌పై మాట్లాడుతూ...హైదరాబాద్ నుంచి వచ్చిన స్పందన చాలా ఉత్సాహభరితంగా ఉంది. బెంగళూరులో విజయవంతమైన ఎక్స్‌పోల తర్వాత, ఇక్కడ కూడా అదే స్థాయి చురుకుదనం కనిపించింది. మ్యాజిక్ ఇంటీరియర్స్ ద్వారా వినియోగదారులు నమ్మదగిన బ్రాండ్లను పరిశీలించేందుకు, ఉత్తమ ఆప్షన్‌లు ధరలను అంచనా వేయేందుకు, సులభమైన అనుభవాన్ని పొందేందుకు అవకాశం కల్పించడమే మా లక్ష్యం. ఈ ఎక్స్‌పో వినియోగదారులను సరికొత్త ప్రాయోజనకరమైన బ్రాండ్లతో అనుసంధానం చేసింది అని తెలిపారు.హైదరాబాద్‌లో విజయవంతంగా ముగిసిన ఈ ఎడిషన్‌తో,మ్యాజిక్‌బ్రిక్స్ దేశవ్యాప్తంగా ఇలాంటి ఈవెంట్‌లను కొనసాగిస్తూ, వినియోగదారులు డిజైన్ ఇన్నోవేషన్‌ల మధ్య వారధిగా నిలవాలనే సంకల్పాన్ని వ్యక్తం చేసింది.

## అక్రమ నిర్మాణాలకు అడ్డా చందానగర్ సర్కిల్ 21 జిహెచ్ఎంసి

### అక్రమ నిర్మాణాలు నిర్మిస్తాం మమ్మల్ని ఎవ్వరు ఏమి చేయలేరు



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ సర్కిల్ 21 లో చాలా అక్రమ నిర్మాణాలు జరుగుతుండగా వాటిపై పలు ఫిర్యాదులు వచ్చినా పత్రికలలో వార్తలు వచ్చిన తూతూ మంత్రంగా వెళ్లి వాటిని సీజ్ చేసినట్లు డ్రామా ఆడి ఆడుతున్నారని కసిరెడ్డి భాస్కర్ రెడ్డి మండిపడ్డారు. సీజ్ చేసిన భవనాలలో యదేశ్చగా వారు నిర్మాణాలు కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు.అనుమతి లేదు. కనీస రోడ్డు సౌకర్యం లేదు. కానీ ఓ 30, 40 ఫ్లాట్ల నిర్మాణాలు నిరాటంకంగా జరుగుతూనే ఉన్నయి. ఓ వారం క్రితం సర్కిల్ 21 ఏసీపి నాగిరెడ్డి తన మందీమార్బలంతో వెళ్లి సీజ్ చేసిండు.అదీ కొన్ని పేపర్లు వెలుగులోకి తెచ్చాక, కుప్పలు తెప్పలుగా ఫిర్యాదులు అందాక ఆ పని చేయడం విశేషం. సీజు చేసిన వారంలోపే పని జరుగుతున్న విషయాన్ని 'జనం కోసం' గమనించింది. నేషనల్ హైవే పైన రెండవ బిట్టు. సీజ్ చేశాక కూడా వీడింత బరితెగించి రెండు రోజుల సెలవు రోజులను చూసుకొని పని ప్రారంభించాడంటే జీహెఎంసీ అధికారులు బాగా మింగైనా ఉండాలి. లేదా.. ఏదైనా అదృశ్య హస్తం పనైనా ఉండాలి. సామాన్యుడైతే ఇప్పటికే నేలమట్టం చేసేవారు. వెంటనే టౌన్ ప్లానింగ్ అధికారులు, డిప్యూటీ కమిషనర్ చందానగర్, వెస్ట్ జోన్ జోనల్ అధికారులు, జోనల్ కమీషనర్ శేరిలింగంపల్లి స్పందించి బాద్యులను కటకటాల్లోకి పంపాలని 'జనం కోసం' డిమాండ్ చేస్తున్నది.

## పప్పుధాన్యాల్లో ఆత్మనిర్భరత అవగాహన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే టిఆర్ఆర్





**పరిగి, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలం నస్కల్ గ్రామంలోని రైతు వేదికలో "పప్పుధాన్యాల్లో ఆత్మనిర్భరత" అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం కీలకమైన స్థానం కలిగి ఉందని అన్నారు. ముఖ్యంగా పప్పుధాన్యాల ఉత్పత్తిలో రైతులు ఆత్మనిర్భరులుగా మారాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఉత్పత్తి పెంపుతో పాటు మార్కెటింగ్ వ్యవస్థలో పారదర్శకతను తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా పప్పుధాన్యాల పంటలకు మార్కెట్ విలువ పెరగాలంటే సమయానికి విత్తనాలు, సరైన నిల్వ సదుపాయాలు తోపాటు రైతు సమూహాల మధ్య సమన్వయం అత్యంత అవసరం అని ఎమ్మెల్యే తెలిపారు. రైతులకు పంటలపై అవగాహన పెంచుకొని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలతో పంటలకు సరైన ఎరువులు అలాగే మందులు వాడడం ద్వారా ఉత్పత్తిని పెంచి ఎక్కువ లాభాలు పొందవచ్చని ఎమ్మెల్యే సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు కూడా గ్రామాల్లోకి వెళ్లి రైతులకు పండించే పంటలపై అవగాహన కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అయ్యుబ్, పూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేంద్ర ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు దండు అశోక్, శ్రీధర్, చంద్రయ్య, బాదం శ్రీనివాస్ గుప్తా, వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సమూహాల ప్రతినిధులు, అలాగే స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎస్ పురాణ్ కుమార్‌పై కుల వివక్షతో వేధించిన వారిని శిక్షించాలి

- ప్రజాసంఘాల డిమాండ్



**పరిగి, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) :** హర్యానా రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దళిత ఐపిఎస్ సీనియర్ అధికారి పురాన్ కుమార్ పై కులవివక్షకు గురిచేసి ఆయన ఆత్మహత్యకు కారణమైన రాష్ట్ర డిజిపి శత్రుజిత్ సింగ్ మరో ఉన్నత పోలీస్ అధికారిపై హత్య నేరం కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని శనివారం పరిగి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం ముందు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటయ్య, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవినాయక్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎర్రన్ పల్లి శ్రీనివాస్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, అంబేద్కర్ సంఘాల నాయకులు సాలేటి వెంకట్ మాట్లాడుతూ కులాలవక్షతకు గురిచేసి మానసికంగా అవమానపరిచి ఆత్మహత్యకు కారణమైన ఆ రాష్ట్ర డిజిపి, మిగతా అందరిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం దోమ మండల అధ్యక్షులు సత్తయ్య, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వం

- మండలం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జి,రాములు,



**ధారూర్ అక్టోబర్ 11(ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం తక్షణమే తమ వైఖరిని మార్చుకోవాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ధారూర్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జి,రాములు. అన్నారు. ఇటీవలే కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లు ప్రకటిస్తూ 9 జీవో విడుదల చేసి,అదే కాంగ్రెస్ లాయర్ల ద్వారా కోర్టుల్లో పిటిషన్లు వేయించడం ఒక రాజకీయ నాటకం అని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ బిడ్డలందరూ కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పటికైనా రాజకీయ కపటం మానుకుని నిజాయితీగా బీసీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల వాటా బీసీలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. హైకోర్టు లో జీవోపై స్టే విధించడంతో సుప్రీంకోర్టు కు వెళ్లి బీసీ బిడ్డలంతా సిద్ధంగా ఉన్నారాని ఇకపై ఇలాంటి చిల్లర రాజకీయాలు చేసి బీసీలకు అన్యాయం చేయాలనుకునే ప్రయత్నాలు చేస్తే,కాంగ్రెస్ పార్టీకి రాజకీయ భవిష్యత్తు ఉండదని బీసీల బిడ్డల తరపున ప్రభుత్వాని హెచ్చరించారు.

## కోట్ పల్లి ప్రాజెక్ట్ అందాలు ఎంతో ఆనందాన్ని కలిగించాయి



**ధారూర్ అక్టోబర్ 11(ప్రజాజ్యోతి) :** వికెండ్ వచ్చిందంటే చాలు ఎందరో పర్యాటకులు స్నేహితులు,కుటుంబ సభ్యులు,పిల్ల జెల్లల్లతో కలిసి కోట్ పల్లి ప్రాజెక్ట్ ను సందర్శిస్తుంటారు.రెండవ శనివారం సెలవు కావడంతో వికారాబాద్ పట్టణం నుంచి ఫ్రెండ్స్ అండ్ ఫ్యామిలీ అసోసియేషన్ సభ్యులు సకుటుంబ సపరివారముతో కోట్ పల్లి ప్రాజెక్టును సందర్శించిన సందర్భంగా ప్రజా జ్యోతి తో మాట్లాడారు. ఈ ప్రకృతి రమణీయమైన సోయగాలు,నీటి అందాలు ఎంతో ఆనందాన్ని కలిగించాయని,ప్రాజెక్టు నీటిలో బోటింగ్ చాల అద్భుతంగా ఉందని,పిల్లలు,పెద్దలు చాలా ఆనందంగా గడిపామని,ఇంత చక్కటి వాతావరణం ఎంతో ఆనందాన్ని కలిగించిదని వారు అన్నారు.

## సిఎం సహాయ నిధి నిరుపేదల పాలిట వరం

### ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,అక్టోబర్ 11,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో పట్టణానికి చెందిన 55 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 15 లక్షల రూపాయల విలువగల చెక్కులను





లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ బీద మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా సీఎం సహాయ నిధి అనిఅని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,అడువాల లక్ష్మణ్,బాలే శంకర్,తాజా మాజీ కౌన్సిలర్ లు,పట్టణ నాయకులు,యూత్ నాయకులు,మహిళలు, తదితరులు

## రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించిన విద్యార్థికి సన్మానం

జగిత్యాల టౌన్, అక్టోబర్ 11,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని 25వ వార్డు తులసి నగర్ కి చెందిన దేశవేని రాజేష్ సిపి గెట్ పీజీ ప్రవేశ పరీక్షలో ఎంఏ రాజకీయ శాస్త్ర విభాగంలో రాష్ట్ర స్థాయి 28వ ర్యాంకు సాధించిన సందర్భంగా శనివారం రోజున గంగపుత్ర లు కలిసి అభినందనలు



తెలియజేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దేశవెని రాజేష్ చిన్ననాటి నుండి తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా వుంటూ కష్టపడుతూ ఇష్టంతోనే చదువుకొని మంచి ర్యాంకును సాధించడం గొప్పతనం అలాగే ర్యాంక్ సాధించి నియోజకవర్గం ప్రతిష్టను పెంచాడు అని కొనియాడారు. భవిష్యత్తులో ఈ విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో తులసినగర్ మాజీ కౌన్సిలర్ తనయుడు ఆరుముళ్ళ పవన్ ,మాజీ కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్, చిట్యాల గంగారాం,ఆరుముళ్ళ ఉమేందర్ , చిట్యాల గంగారాం, బట్టు రాకేష్,శివనూరి అంజన్న , పల్లికొండ విజయ్ తదితరులు పాల్గొన్నారు..

## దశబ్దాలుగా బీసీలకు ద్రోహం

- **బీసీలారా! ఇకనైనా ఏకమవుదాం!బీసీల ఐక్యతను చాటుదాం!!**
- **మ్యాడ శ్రీనివాస్ పటేల్ (మున్నూరుకాపు యూత్ అధ్యక్షుడు బీర్ పూర్ మండలం)**

బీర్ పూర్, అక్టోబర్ 11, (ప్రజాజ్యోతి)
తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 9 పైన హైకోర్టులో స్టే



విధించడం మన బీసీలకు తీవ్ర అన్యాయం అని రాష్ట్ర ప్రభుత్వం సరైన రీతిలో రిజర్వేషన్ బిల్లు పై ప్రక్రియ జరుపకుండా రెండేళ్లగా నాటకాలు ఆడిపకోర్టులో నిలబడని జీవో తీసుకొచ్చి బీసీ వర్గాల ప్రజలకు నోటికాడి ముద్దను లాగేసారని రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు వల్లే తమకు అన్యాయం జరిగిందని విమర్శించారు. నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే కాంగ్రెస్ జాతీయ నేతలతో ఢిల్లీ వేదికగా కొట్లాడి 42%బీసీ రిజర్వేషన్ బిల్లు అధికారికంగా అమలు చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అలాగే తెలంగాణ లోని బీసీ సమాజం ఇప్పటికైనా ఏకతాటిపైకి వచ్చి మన హక్కుల కోసం ఉద్యమించకపోతే మన భవిష్యత్తు మన ముందు తరాల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని బీసీలపై చిన్న చూపు చూస్తు బీసీలను అనుగాదొక్కాలనిపచూస్తున్న అగ్రకుల నాయకత్వంపై తిరుగుబాటు చేయాలని అప్పుడే మన రాజ్యాధికారం మన హక్కులను సాధించుకుంటామనిపేర్కొన్నారు.

# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు

### ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని ఇళ్లు పూర్తి చేసుకోవాలి

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కోనరావుపేట: అక్టోబర్.11(ప్రజా జ్యోతి)

పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..శనివారం కొనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారు గృహ ప్రవేశం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేసారు.. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముందుకు పోతుందని అన్నారు.. ఇప్పటికే నిర్మాణలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు.. గ్రామాల్లో ఆనాడు కాంగ్రెస్ ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లే తప్ప గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా కట్టించలేదని విమర్శించారు. రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు చూపిస్తే మేము ఓట్లు అడగం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేని ఊరు మేం చూపిస్తాము మీరు ఓట్లు అడగకుండా ఉ ండాలి అని సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో మేం చేసిన సవాలను స్వీకరించలేదని పేర్కొన్నారు. ఆనాడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేరుస్తూ ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు..



ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న వారు సంతోషంగా తాము పదిలంగా అల్లుకున్న ఇందిరమ్మ ఇల్లు అనీ ఆనందంతో అంటున్నారని విప్ పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఆనాడు చేసినట్లుగా నేడూ గృహ ప్రవేశ సమయంలొ నూతన వస్త్రాలు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయలు జమ చేశామని అన్నారు. రైతు భరోసా క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల జమ చేశామని, రైతు బీమా కు 3 వేల కోట్ల అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జగన్ రెడ్డి మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా కోనరావుపేట ప్యాక్స్ చైర్మన్ బండ నరసయ్య నాయకులు సాగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కార్యకర్తలు పాల్గొన్నారు

## కాలం చెల్లిన చెట్లకు మోక్షం ఎప్పుడు?

మానకొండూర్ అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)
మానకొండూరు మండలం పచ్చునూర్ నుండి ఊటూర్ వెళ్లే ప్రధాన రహదారి పొడవునా సుమారు 60 చెట్లకు పైగా భారీ వృక్షాలు ఎప్పుడు పడిపోతాయోనని చుట్టుపక్క గ్రామాల వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ వ్యవహారం చాలా రోజుల నుండి జరుగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నచిన్న గాలి వానలకు చెట్ల కొమ్మలు రోడ్డుపై విరిగి పడుతున్నాయి. ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి కాలం చెల్లిన చెట్లను తొలగించాలని గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు.



## శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గం

ముస్తాబాద్ :అక్టోబర్ 1( ప్రజా జ్యోతి )
ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామం లో శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గంను శనివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా ఊరడీ రాజు.ఉపాధ్యక్షుడిగా బొమ్మనా దేవయ్య, కోశాధికాలు మ్యాకల మల్లేష్, గాంతుల బాలరాజు,కోటగిరి రాజు, బైతి మహేష్ ఎన్నుకున్నారు.ఈ



సందర్భంగా అధ్యక్షుడు ఊరడీ రాజు మాట్లాడుతూ రానున్న కాలంలో సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కుల బాంధవులు పాల్గొన్నారు.

## కేవికేలో పీఎం ధన్ ధాన్య కృషి యోజనపై రైతులకు అవగాహన

రామగిరి, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) :

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ న్యూఢిల్లీలోని పూసాలో దేశవ్యాప్తంగా పప్పు ధాన్యాల స్వావలంబన మిషన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులు లైవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈ పథక ఉద్దేశ్యం దేశంలోని రైతులకు రూ.42 వేల కోట్ల విలువైన వ్యవసాయ ప్రాజెక్టులను అందించడం, అలాగే ప్రకృతి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం. పంట ఉత్పాదకత పెంచడం, పంట మార్పిడి, అపరాల సాగును ప్రోత్సహించడమే కాకుండా, జిల్లా, పంచాయతీ స్థాయిల్లో కోల్డ్ స్టోరేజీలు, గోడౌన్లు ఏర్పాటు చేయడానికి రైతులను అవగాహన కల్పించేందుకని అధికారులు తెలిపారు. రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కెవీకే ద్వారా రైతులు, మహిళల కోసం వివిధ శిక్షణా కార్యక్రమాలు, కొత్త వంగడాల పరిచయం, నూతన సాంకేతికత వివరాలు అందిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ శ్రీనివాస్ మాట్లాడుతూ నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ ప్రాజెక్టును పెద్దపల్లి జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ముందుకు తీసుకెళు _న్నామని, రైతులను అపరాల సాగుకు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రైతులకు కూరగాయలు, పంటల సాగు విధానాలు వివరించడంతో పాటు, ప్రధానమంత్రి ప్రసంగంలోని ముఖ్య అంశాలను తెలుగులో వివరించారు. అనంతరం రైతులు కృషి విజ్ఞాన కేంద్రం ఫామ్ ను సందర్శించి, బంతి పంట సాగు పద్ధతులు, ఆదాయ-వ్యయ వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ ఆంజనీ గారు, మంథని, కమాన్పూర్, రామగిరి, ముత్తారం మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి దన్ ధనోయో కృషి యోచన టెలి కాన్ఫూరెన్స్

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి (అక్టోబర్ 11)
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ని రైతు వేదిక భవన్లో ప్రధానమంత్రి ధన్య కృషి యోచన టెలికాన్సిరెన్స్ ద్వారా రైతులకు శనివారం పనిముట్లపై పలు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి ఏఈఓ ఈశ్వర్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు రైతులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం

తంగళ్ళపల్లి, అక్టోబర్ 11 :(ప్రజా జ్యోతి)
అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా తంగళ్ళపల్లి మండలంలోని సారంపల్లి ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల, జూనియర్ కళాశాలలో ఘనంగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి పి. లక్ష్మీ రాజం హాజరయ్యారు. కార్యక్రమంలో అశ్విని, చందన, అరుణ, అలేఖ్య అనే విద్యార్థినులను వేదికపైకి ఆహ్వానించి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, మంత్రి సీతక్క సూచనలతో మహిళా మరియు బాలికల సంక్షేమానికి కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని తెలిపారు. బాలికలు బాలురతో సమానమని, అన్ని రంగాల్లోనూ వారు ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. బాలికల పట్ల ఎటువంటి వివక్ష చూపరాదని సూచించారు. మహిళలు సనాతన సంప్రదాయంలో శక్తి ప్రతిరూపాలని, రాజ్యాంగపరంగా వారికి సమాన హక్కులు లభిస్తాయని వివరించారు. అలాగే ప్రభుత్వం షీ టీమ్‌లను బలోపేతం చేయడం, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, బాలికల కోసం ప్రత్యేక డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టిందన్నారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, గృహలక్ష్మి, గృహజ్యోతి వంటి పథకాల ద్వారా మహిళా భాగస్వామ్యానికి పెద్దపీట వేస్తోందని వివరించారు.
డిజిటల్, సోషల్ మీడియా మాధ్యమాల్లో జరుగుతున్న మోసాలు,




ప్రలోభాలను అరికట్టడంలో షీ టీమ్‌లు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి. రజిని మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో కృషి చేస్తే ఉ న్నత శిఖరాలను అధిరోహించగలరని పేర్కొన్నారు. పురుషులు, మహిళలు సమానమని, ప్రభుత్వం అనేక చట్టాలు అమలు చేస్తోందని తెలిపారు. సమాన పనికి సమాన వేతనం, ఆస్తి హక్కుల్లో సమానత్వం, లింగ నిర్ధారణ నిషేధం వంటి చట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఇన్‌చార్జి ప్రమీల, హబ్ జెండర్ స్పెషలిస్ట్ దేవిక, సఖి నిర్వాహకురాలు మమత, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు

## ఔదార్యం ప్రకటించిన వంగ మల్లారెడ్డి.....

### ఇస్సాకు భార్యకు లక్ష సహాయం ...

.ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి )
ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో ఇటీవల విధి నిర్వహణలో భాగంగా పెయింటింగ్ పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి రెండు చేతులు కు తీవ్ర గాయాలైనాయి ఈ సందర్భంగా ఇదే గ్రామానికి చెందిన వంగ నారాయణ రెడ్డి కుమారుడు వంగా వెంకట్ రెడ్డి ఒక



లక్ష నగదును ఇసాక్ భార్యకు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుల తోట ఆగయ్య సమక్షంలో అందజేశారు .ఈ సందర్భంగా ఆగయ్య మాట్లాడుతూ మూగ వ్యక్తి విధి నిర్వహణలో రెండు చేతి కోల్పోవడం జరిగిందని ఉదార్త భావంతో వెంకట్ రెడ్డి ముందుకు వచ్చి తన వంతు సహాయాన్ని ప్రకటించి తన అవునత్యాన్ని చాటుకున్నాడని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు తనతోపాటు వెంకట్ రెడ్డి ,తల్లి పద్మ ,నర్సింలు , తదితరులు పాల్గొన్నారు.

## జంగమయ్య శివాలయం కమిటీ ఎన్నికలు

ముస్తాబాద్ :అక్టోబర్ 11 ( ప్రజా జ్యోతి )
ముస్తాబాద్ జంగమయ్య శివాలయం కమిటీ ఎన్నికలు శనివారం నిర్వహించారు చైర్మన్ గా కొండ యాదగిరి గౌడ్, వైస్ చైర్మన్లుగా,అవదూత శేఖర్. బండి శ్రీనివాస్.ప్రధాన కార్యదర్శి గా గందె రామలింగం. కోశాధికారిగా చందా విజయ్ కుమార్.కార్యదర్శిగా ఉప్పల చంద్రం.సహాయ కార్యదర్శిగా పార్వతి రాజు.ప్రచార కార్యదర్శిగా గందె



సత్యనారాయణ. గౌరవ సలహాదారులుగా గందె రమేష్. గందే లక్ష్మయ్యలుఏకగ్రీవంగాఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా బత్తుల వెంకటేశ్వర్లు.దండ బోయిన శ్రీనివాస్.శెట్టి దేవరాజు, బొంగోని రాజం, శీల తిరుపతి ఇరుకుల రాజు, పార్వతీ నవీన్,దబ్బెడ దేవేందర్ మ్యాన మల్లేశం దేశెట్టి రమేష్ , కోయ రమేష్, మెంగని రంగా రత్నం, బండి ఎల్లం గందే శ్రీనివాస్, కృష్ణ మూర్తి మురం శెట్టి బాలరాజు, అర్వపల్లి సుదర్శన్, మెంగని లింగం, మిట్టపల్లి శ్రీనివాస్ ,వేముల రాజేశం, తడుక బాలకిషన్ లు ఎన్నికయ్యారు...

## సేవాలాల్ తండా లో వడ్ల కొనుగోలు ప్రారంభం.

ముస్తాబాద్ :అక్టోబర్ 11 ( ప్రజా జ్యోతి )
ముస్తాబాద్ మండలం గన్నవారిపల్లె గ్రామం సేవాలాల్ తండా గ్రామంలో వ్యవసాయ సహకార పోతుగల్



ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నరసయ్య, చేతుల మీదుగా వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు స్టాపు,వివిధ పార్టీల నాయకులు రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## ఆర్థిక సహాయం చేసిన కేకే మహేందర్ రెడ్డి

ముస్తాబాద్: అక్టోబర్ 11 ( ప్రజా జ్యోతి )
ముస్తాబాద్ మండలం రామలక్ష్మణ పల్లె గ్రామానికి చెందిన భోగిని ఎల్లయ్య ఆరోగ్యం క్షీణించి చనిపోవడం వల్ల



చనిపోవడం వల్ల రాజుల సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి సంబంధిత కుటుంబాన్ని శనివారం రోజున పరామర్శించి రూ 5000 రూపాయల ఆర్థిక సాయం అందించాడు

# ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో ఏ ఎస్ఐగా అబ్దుల్ కలీక్

## హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐగా ప్రమోషన్

ముదిగొండ, అక్టోబర్ 11( ప్రజా జ్యోతి )

ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఎమ్.డి అబ్దుల్ కలీక్ ఏఎస్ఐగా పదోన్నతి పొందారు.ఆయనకు వచ్చిన ప్రమోషన్ అనంతరం అదే ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో కొత్తగా ఏఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. సీఐ మురళి ఉన్న పోలీస్ స్టేషన్



లో పని చేసే అవకాశం రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని అబ్దుల్ కలీక్ తెలిపారు. పోలీసు సిబ్బంది, సహచరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# చిన్న దేవాలయాలకు మంచి రోజులు

ముదిగొండ అక్టోబర్ 11( ప్రజా జ్యోతి)

మండల కేంద్రమైన ముదిగొండతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న చిన్న దేవాలయాలకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మంచి రోజులు వచ్చాయని మాజీ జెడ్పిటిసి మందడపు నాగేశ్వరరావు ఐఎన్టియుసి మండల అధ్యక్షులు ఉసికెల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పారిశ్రమకు ప్రాంతంలో ఉన్న శ్రీ పెద్ద గుట్ట భక్త ఆంజనేయ స్వామి దేవాలయానికి ధూప, దీప, నైవేద్యం కింద ఎంపిక చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం చిన్న దేవాలయాల్లో ఆరాధనలతో హిందూ ధర్మ ప్రచారం జరగడంతో ప్రభుత్వం ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. ధూప, దీప, నైవేద్యం స్కీం వల్ల చిన్న దేవాలయాలకు మంచి



రోజులొస్తాయని, అర్చకులకు కూడా ఉపాధి దొరుకుతుంది తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. రాబోయే రోజుల్లో దేవాలయాలు బాగుపడతాయన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కొమ్ము సుందరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ ఇంచార్జ్ లు కందిమల్ల వీరబాబు, మల్లెల అజయ్ గ్రామ శాఖ అధ్యక్షులు మందడపు ఉపేందర్ రావు, బీసీ సెల్ అధ్యక్షులు బురుగు శ్రీను, సేవా దళ్ ప్రధాన కార్యదర్శి కొమ్ము నర్సింహారావు, గ్రామ నాయకులు మల్లెల ఉపేందర్, తదితరులు ఉన్నారు.

# గుమ్మడికి ఐఎన్టియుసి బృందం పరామర్శ.

సత్తుపల్లి అక్టోబర్11(ప్రజా జ్యోతి)

స్థానిక సత్తుపల్లి పట్టణంలో ఐఎన్టీయూసీ సీనియర్ నాయకులు గుమ్మడి వెంకటేశ్వర్లు ఈపి ఆపరేటర్ జే.వి.ఆర్ ఓసి లో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యం కారణంగా హైదరాబాద్ బంజరా హిల్స్ కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తమ స్వగృహానికి వచ్చినారు. ఆయన అనారోగ్య పరిస్థితి తెలుసుకున్న కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ మరియు ఐఎన్టీయూసీ బృందం సత్తుపల్లి లోని తన స్వగృహంలో కలసి ప్రస్తుత ఆరోగ్య



పరిస్థితులు తెలుసుకొని వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ఏమైనా ఇబ్బంది ఉంటే మన యూనియన్ బృందం ఉంది,సంప్రదించి వారి సహాయ సహకారాలు పొందాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ నాగ ప్రకాష్, సీతారామరాజు, ఫిట్ సెక్రటరీలు రామారావు బాలాజీ ,నాగేశ్వరరావు నాయకులు పోశం శ్రీనివాస్, మల్లారపు కొమరయ్య , కోటి, రఫీ,రషీద్,పొట్టి కిరణ్ , రాజశేఖర్, సీతారామరాజు , రాంబాబు,రత్నకుమార్, తిరుమలరావు,నరేందర్, సందీప్,మురళి, సదానందం,మున్వర్ ఖాన్ ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ విన్నర్ గా రంగాపూర్

పినపాక,అక్టోబర్ 11(ప్రజాజ్యోతి):

పినపాక మండలం తోగూడెం గ్రామపంచాయతీ గోపాలరావుపేట గ్రామంలో దసరా, దీపావళి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. ఫైనల్ మ్యాచ్ రంగాపూర్, కాటాపూర్ జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ పోటీలో విజేతగా రంగాపూర్ జట్టు నిలిచింది. విజేతలకు మొదటి బహుమతి 30 వేల రూపాయలు, షీల్డ్ లూబి మోటార్స్ సంస్థ నుండి అందజేశారు.



రన్నర్ గా నిలిచిన జట్టుకు డీజే సతీష్ జ్ఞాపకార్థం అతని స్నేహితులు 20,000 అందించారు. గోపాలరావుపేట గ్రామానికి చెందిన నాయకులు బుసి శ్రీను, సత్యనారాయణ, సాంబశివరావు, నరసింహారావు, రామచంద్రు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బిల్లా నాగేందర్, సంతోష్,అశోక్, కోటి, దిలీప్, బృహస్పతి, నాగ మల్లేష్, సుధాకర్ రెడ్డి,శ్రీరామ్ నివేదన్, తదితరులు పాల్గొన్నారు

# రెండో భద్రాచలంగా ముత్తారం సీతారామచంద్ర స్వామి టెంపుల్

- **పేరులోనే గొప్ప అభివృద్ధిలో శూన్యం**
- **భారీ వ్యయంతో నిర్మించిన ధ్యాన మందిరం శిథిలావస్థకు**
- **పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్న ధ్యాన మందిరం**

ముదిగొండ అక్టోబర్ 11( ప్రజా జ్యోతి )

ముదిగొండ మండలం ముత్తారం గ్రామపంచాయతీ లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి దేవదాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు 50 లక్షల వ్యయంతో నిర్మించబడిన శ్రీ సీతారామచంద్రస్వామి ధ్యాన మందిరం ప్రారంభోత్సవానికి నోచుకోకుండానే శిథిలావస్థకు చేరుకుంది. ఈ ధ్యాన మందిరం కట్టడం వలన గ్రామ పంచాయతీకి ఏ లాభం చేకూర్చిందో కానీ కాంట్రాక్టర్లు మాత్రం కాసులు దండుకున్నారు ఈ ధ్యాన మందిరం యొక్క ప్రాముఖ్యత ఏమిటి ఇది ఎందుకు



నిర్మించారో ప్రజలకు తెలియని పరిస్థితి 50 లక్షలు ప్రజాధనం వృధాగా పోయిందని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వాలు మారుతున్న ధ్యాన మందిరాన్ని పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ముత్తారం గ్రామంలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని రెండో భద్రచాలంగా ఆనాటి నుంచి ఈనాటి వరకు వాడుకలో ఉంది అయినా గాని ఈ దేవాలయం మీద ప్రభుత్వాలు శీత కన్ను వేశాయి. 50 లక్షల రూపాయలతో నిర్మించబడ్డ ధ్యాన మందిరం ఇప్పుడు పిచ్చి మొక్కలతో గడ్డి తీగలతో దర్శనమిస్తుంది. ఎన్నిసార్లు దేవదాయ ధర్మ శాఖ శాఖకు ఫిర్యాదు చేసిన గాని పట్టించుకోలేని పరిస్థితి ఈ ధ్యాన మందిరాన్ని వెంటనే శుభ్రం చేసి వాడుకలోకి తేవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇకనుండి అయినా ఈ ధ్యాన మందిరం పై సీత కన్ను వీడి దేవదాయ ధర్మాదాయ శాఖ చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# ఈ నెల 13 నుండి 10 రోజుల పాటు నగరంలో యజ్ఞంలాగా పారిశుద్ధ్య పనులు

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **నగర వ్యాప్తంగా రోడ్లు, డ్రైయిన్ పూడికతీత పనులు పూర్తి చేయాలి**
- **ప్రధాన రహదారుల మరమ్మత్తులు చేపట్టాలి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక నగరంలో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టేందుకు ఈ నెల 13 నుంచి పది రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.నగరంలో శనివారం ఉదయం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి బైపాస్ రోడ్,సారధినగర్,ఎఫ్.సి.ఐ. గోడౌన్ రోడ్ ల నందు కలినడకన తిరుగుతూ జిల్లా కలెక్టర్ పర్యటించారు. రోడ్ లకు ఇరువైపులా సైడ్ డ్రెన్ లు, చెత్త, పిచ్చి మొక్కలు, మట్టి పేరుకుపోయిన రోడ్డులను కలెక్టర్ పరిశీలించారు. నగరంలో చేపట్టే ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం ప్రధాన రహదారులు, సెంట్రల్ డివైడర్స్, జంక్షన్ నందు పేరుకపోయిన మట్టిని శుభ్రపరిచే అధునికమైన పవర్ స్వీపింగ్ యంత్రాల పని తీరును ఎఫ్.సి.ఐ. గోడౌన్ రోడ్డులో క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని నగర వ్యాప్తంగా పేరుకు పోయిన చెత్తను శుభ్రం చేసి, మురుగునీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.నగరంలోని



ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లలో ఎక్కడ చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని, వర్షాల వల్ల పేరుకుపోయిన మట్టి తొలగించాలని అన్నారు.కార్మికులు, జవాన్ వారీగా రోజుకు డివిజన్ లో ఏ ప్రాంతంలో ఎంతమేర రోడ్లు, కాలువలు శుభ్రం చేయాలో కార్యాచరణ చేయాలని అన్నారు.మున్సిపల్ శాఖ లోని ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధతో పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని అన్నారు. చెత్త తో ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసే ముందు, శుభ్రం చేసి తర్వాత ప్రజలకు తేడా తెలిసేలాగా ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన అదనపు కార్మికులు, జెసీబీలు, ట్రాక్టర్, స్వీపింగ్ యంత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.నగర వ్యాప్తంగా ఉన్న డ్రైయిన్ ల పూడికతీత పనులు చేపట్టాలని అన్నారు. ఏ రోజు తీసిన పూడికతీత అదే రోజు అక్కడి నుంచి తొలగించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. పబ్లిక్ పార్క్, బస్ స్టాప్స్, పబ్లిక్ టాయిలెట్స్ పూర్తిగా శుభ్రం చేయాలని అన్నారు.రోడ్డు మీద నిర్మాణ వ్యర్థాలు, ఎక్కడ పిచ్చి మొక్కలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.నగరంలో ఉన్న ఫుట్ పాత్ లు,కూడలిలు, డివైడర్ లు శుభ్రంగా ఉంచాలని అన్నారు. ప్రధాన రహదారిపై ఎక్కడా గుంతలు లేకుండా, అధునిక టెక్నాలజీ జోడించి నిర్ధిష్టమైన మరమ్మత్తు పనులు చేయాలని, నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ యజ్ఞం లాగా ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ 10 రోజుల పాటు కొనసాగించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, గ్రీనరీ అధికారిణి రాధిక, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్ లు,జవాన్ లు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల ద్వారానే అభివృద్ధి. న్యూ డెమోక్రసీ.

గుండాల. ప్రజా జ్యోతి. 11.

పోరాటాల ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవు నూరి మధు అన్నారు




శనివారం మండల కేంద్రంలో జెడ్పిటిసి ఎంపీపీ ద్వారా ఐదు సంవత్సరాల అభివృద్ధి కార్యక్రమాలను పుస్తక రూపంలో ముద్రించి ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు మండలంలోని అభివృద్ధితోపాటు భూములు సంపదను నక్కల పాలు కాకుండా న్యూ డెమోక్రసీ అభ్యర్థులను గెలిపించి ప్రజల కాపలాగా నిలబెట్టారని ఐదు సంవత్సరాలు ఎంపీపీ జడ్పిటిసి బాధ్యతను నిలబెట్టు కున్నారని ఆయన అన్నారు మండలంలో అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోనప్పటికీ వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వంతో ప్రభుత్వ అధికారులతో కొట్లాడి తీసుకొచ్చారని తీసుకొచ్చిన ప్రతి పనిని పూర్తిచేసేందుకు సహకరించి కర్తవ్యాన్ని నెరవేర్చుకున్నారని అన్నారు ఒకవైపు ప్రజలను పోరాటాల వైపు నడిపిస్తూ మరోవైపు అభివృద్ధికై పాటుపడ్డారని ఆయన అన్నారు ఐదు సంవత్సరాల కాలంలో మండలంలో వివిధ శాఖల ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేయడం జరిగిందని దాన్ని పుస్తక రూపంలో ప్రజల ముందు ఉంచడం జరిగిందని ఆయన అన్నారు జడ్పిటిసి గా వాగబోయిన రామక్క ఎంపీపీగా ముక్తి సత్యం గెలిచిన నాటినుండి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజాప్రతినిధులుగా నిస్వార్థంగా పనిచేశారని ఆయన అన్నారు న్యూ డెమోక్రసీ పార్టీ ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూనే స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా గెలిచిన జడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీలు సర్పంచులు ప్రజలకు కవచంగా పనిచేశారని రాబోయే స్థానిక సంస్థల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా మండలంలో ఉన్న సమస్యలు సంపదను కాపాడుకోవడం కోసం ప్రయత్నిస్తారని ప్రజలు గమనించి తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వాగబోయిన రామక్క మాజీ ఎంపీపీ ముక్తి సత్యం మాజీ సర్పంచ్ కోరం సీతారాములు పార్టీ నాయకులు యాసారపు వెంకన్న లాలు ఉపేందర్ లాలయ్య ఈసం కృష్ణ మంగన్న సారంగపాణి తదితరులు పాల్గొన్నారు

# మావోయిస్టుల డంప్ స్వాధీనం

**పేలుడు పదార్థాలు ,కుక్కర్లు ,మందులు స్వాధీనం**

చర్ల, అక్టోబర్ 11:(ప్రజా జ్యోతి ):

తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ గరియాబంద్ లో నక్సలిజంపై పోరాటంలో పోలీసులు సి ఆర్ పీ ఎఫ్ భారీ విజయాన్ని సాధించాయి. భద్రతా దళాలు మరోసారి నక్సలైట్ ల కుట్రను భగ్నం చేశాయి. గరియాబంద్ జిల్లాలోని శోభా పోలీస్ స్టేషన్ పరిధిలోని రక్షపత్ర గ్రామ అటవీ ప్రాంతంలో పోలీసులు సి ఆర్ పీ ఎఫ్ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలు, కుక్కర్లు, ఎలక్ట్రిక్ స్విచ్‌లు, టాబ్లెట్లు, ఇంజెక్షన్లు మందులు



స్వాధీనం చేసుకున్నాయి. ఈ ప్రాంతం జిల్లా ప్రధాన కార్యాలయానికి దక్షిణంగా దాదాపు 70 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ మావోయిస్టుల ఉదంటి ఏరియా కమిటీ పోలీసు బృందాలకు గ్రామస్తులకు హాని కలిగించే ఉద్దేశ్యంతో ఐ ఈ డి లను తయారు చేయడానికి పేలుడు పదార్థాలను పారవేసింది. నివేదికల ప్రకారం శనివారం ఒక ఇన్ఫార్మర్ నుండి సమాచారం అందుకున్న తర్వాత, గరియాబంద్ జిల్లా పోలీసు దళానికి చెందిన ఆపరేషన్ టీం ఈ -30, బి డి ఎస్ బృందం, సి ఆర్ పీ ఎఫ్ యొక్క 65వ బెటాలియన్‌కు చెందిన యంగ్ ప్లాటూన్ సంయుక్త బృందం రక్షపత్ర, కోసంబుధ , భలుపాని అటవీ కొండ ప్రాంతాలలో శోధన ఆపరేషన్ నిర్వహించింది. శోధన సమయంలో బి డి ఎస్ బృందం ఒక చెట్టు దగ్గర రాళ్ల కింద అనుమానాస్పద డంప్‌ను కనుగొంది. తవ్విన తర్వాత, వారు సురక్షితంగా దాచిన పేలుడు పదార్థాలు, కుక్కర్లు, వైద్య సామాగ్రి మందులను స్వాధీనం చేసుకున్నారు. నక్సలైట్ల ప్రణాళికలను అడ్డుకోవడంలో ఈ స్వాధీనం ఒక పెద్ద ముందడుగు అని పోలీసులు చెబుతున్నారు. ఆపరేషన్ కొనసాగుతోంది నక్సలైట్ కార్యకలాపాలను నివారించడానికి చుట్టుపక్కల అటవీ ప్రాంతాలలో భద్రతా బలగాలు సోదాలు నిర్వహిస్తున్నారు.

# మా ఓట్లు దొంగతనాన్ని ఆపండి ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి అక్టోబర్11(ప్రజా జ్యోతి)

మా ఓట్లు దొంగతనాన్ని ఆపాలని హైదరాబాద్ లోని గాజుల రామారాం డివిజన్లో ఓట్ చోరీపై కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సంతకాలను ప్రారంభించి, ఎన్నికల కమిషన్ కు వినతి పత్రం అందిస్తామని, వినతిపత్రం



పై సంతకాలు చేసినారు. భారతదేశ పౌరులమైన ఓటర్ జాబితా తారు మారు, హక్కును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఓటు చోరీ ఆపేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి,నర్సారెడ్డి,బండి సత్యనారాయణ రెడ్డి, తిరుమల్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. అనంతరం గ్రూప్ వన్ లో డిఎస్పి ఉద్యోగం సంపాదించిన గోలి శ్రీనివాస్ రెడ్డి కుమార్ హేమ వర్షిణి అభినందించి, ఇంకా మంచి భవిష్యత్తుతో ముందుకు సాగాలని అభినందనలు తెలియజేశారు.

# ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా భద్రాచలంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

భద్రాచలం, అక్టోబర్ 10,ప్రజాజ్యోతి :

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా భద్రాచలంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో మెగా అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ అధికారులు, బలగాలు పాల్గొన్నారు. భద్రాచలం సిఆర్పిఎఫ్ క్యాంప్ నుండి కాలేజ్ సెంటర్ వరకు నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మదన్మోహన్






మాట్లాడుతూ, ప్రస్తుతం సమాజంలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు చిన్నచిన్న విషయాలకే ఒత్తిడికి (స్ట్రెస్) గురవుతున్నారని, దాంతో మానసిక ఆరోగ్యం దెబ్బతింటోందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడి కారణంగా అనేక మరణాలు, ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నది ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రజల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచి, సానుకూల దృక్పథాన్ని కలిగించేందుకు ప్రపంచవ్యాప్తంగా లయన్స్ క్లబ్‌లు ర్యాలీలు, సమావేశాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని ఆయన వివరించారు. ఈ ర్యాలీ ప్రజలను మానసికంగా ప్రశాంతంగా ఉంచేందుకు, జీవితాన్ని సానుకూలంగా చూడటానికి ప్రేరణనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 141 సిఆర్పిఎఫ్ బెటాలియన్ సెకండ్ ఇన్ కమాండెంట్ రాజేష్ యాదవ్, డాక్టర్ రాజశేఖర్ (పిల్లల వైద్య నిపుణులు), కమల (లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు, భద్రాచలం), సతీష్, కురిచేటి శ్రీనివాసరావు, సిద్ధారెడ్డి (లయన్స్ క్లబ్ సెక్రటరీ) ,చల్లగుళ్ళ నాగేశ్వరరావు ,హరిచంద్ర నాయక్ ,రంగారెడ్డి ,గాదె మాధవరెడ్డి ,రంజిత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మండల మహాసభను జయప్రదం చేయండి. పిడిఎస్ యు

. గుండాల. ప్రజా జ్యోతి. 11

ఈనెల 13న జరిగే పిడిఎస్ యు గుండాల మండల మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా




నాయకులు భాస్కర్ ప్రేమ్ కుమార్ లు అన్నారు శనివారం మండల కేంద్రంలో పీడిఎస్ యు ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు విద్యారంగ సమస్యలపై పిడిఎస్ యు ఆధ్వర్యంలో అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రయత్నించిందని విద్యారంగా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ముందు బాగానే ఉందని పిడిఎస్ యు ద్వారానే విద్యారంగ సమస్యలు పరిష్కారం అవుతాయని వారన్నారు ప్రభుత్వం విద్యారంగ నికి నిధులు ఇవ్వకుండా విద్యారంగంపై సవతి ప్రేమ చూపిస్తుందని విద్యార్థులు హాస్టల్లో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని సాలీ సాలని తరగతి గదులతో విద్యను అభ్యసిస్తున్నారని ఈ సమస్యల పరిష్కారానికై పోరాడాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాహుల్ చైతన్య వివేక్ జిగ్నేష్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కృష్ణాగోదావరి జలాల్లో రాజీలేదు

మొదటిపేజీ తరువాయి..

హరీశ్ రావుకు చురకలంటించారు. ఈ 22 నెలల్లో కాళేశ్వరం ప్రాజక్ట్ నయాపైసా కూడా పనికి రాలేదన్నారు. మంత్రి సీతక్కతో కలిసి హనుమకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా ఉంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నుంచి చుక్కనీరు లిఫ్ట్ చేయకుండా మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మూడో పంటలో కూడా భారతదేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించింది. ఈ సీజన్‌లో రాష్ట్ర



వ్యాప్తంగా 108.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పడుతోంది. దాంట్లో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయబోతోంది. భారత దేశంలో ఇంత ధాన్యం ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కొనుగోలు చేయలేదని మంత్రి వివరించారు. హరీశ్ రావు మంత్రిగా ఉన్న సమయంలో గోదావరి జలాలను ఆంధ్రకు అప్ప జెప్పారని గుర్తు చేశారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా నీటిని తాము కాపాడుకుంటామని తెలిపారు. తప్పుడు మాటల ద్వారా అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారంటూ హరీశ్ రావుపై మండిపడ్డారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్ కట్టిన ఏకైక కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ కూలిపోయిందని వ్యంగ్యంగా అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ తుమ్మడిహెట్టి వద్ద తట్టెడు మట్టి ఎత్త లేదని విమర్శించారు. గోదావరి జలాల విషయంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణకు మేలు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. హరీశ్ రావు మాట్లాడిన మాటలలో వాస్తవాలు ఏమి లేవని.. ఈ తరహా ప్రచారాన్ని మానుకోవా లంటూ ఆయనకు ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డుల కెక్కిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. త్వరలో ధాన్యం కొనుగోళ్లు కూడా ప్రారంభమవుతాయన్నారు.గోదావరి, కృష్ణా జలాల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందంటే అది భారత రాష్ట్ర సమితి పాలనలోనే. కృష్ణా జలాల్లో 511 టీఎంసీలు ఏపీ ప్రభుత్వం తీసుకోవచ్చని, తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు చాలని సంతకాలు చేసింది కేసీఆర్ ప్రభుత్వమే. మన నీటి హక్కులు కాపాడే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ముందుకెళ్తున్నాం. నీటి వాటాల విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావు చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలే. గోదావరి– బనకచర్ల ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తోంది. ఇదే విషయాన్ని గతంలో అనేక సార్లు చెప్పాం. కర్ణాటకలో అల్మట్టి డ్యాం ఎత్తు పెంపును కూడా వ్యతిరేకిస్తున్నాం. కృష్ణా జలాల్లో 70 శాతం తెలంగాణకే కేటాయించాలని మేం వాదనలు వినిపిస్తున్నాం. పదేళ్లలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రమే నిర్మించింది. అది కూడా మూడేళ్లకే కూలిందని మంత్రి ఉత్తమ్ అన్నారు. అవాస్తవాలు మాట్లాడుతూ.. తమ ప్రభుత్వాన్ని బద్నాం చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్ రావుకు తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. అబద్దాలను ప్రచారం చేస్తూ ఆరోపణలు చేయడం సరికాదంటూ హరీశ్ రావుకు ఆయన హితవు పలికారు. బనకచర్లపై హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. అంతేకాదు.. బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణానికి పార్టీ వ్యతిరేకమని తాము మొదటి నుంచి చెబుతున్నామని గుర్తు చేశారు.

# కాంగ్రెస్‌లో మరో ఇద్దరు మంత్రుల పంచాయితీ

మొదటిపేజీ తరువాయి..

పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. వరంగల్ రాజకీయాలతోపాటు దేవాదాయ శాఖలో మంత్రి పొంగులేటి జోక్యం చేసుకుంటున్నట్లు కొండా దంపతులు అందులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఏఐసీసీ అధ్యక్షుడు



మల్లికార్జున ఖర్గేకి ఫోన్ చేసిన కొండా మురళి ఆయనకు ఫిర్యాదు చేశారు. పొంగులేటి తన సొంత కంపెనీకి పనులు ఇప్పించుకుంటున్నారని తెలిపారు. ఆయన వల్ల జిల్లాలో తాము ఇబ్బంది పడుతున్నామని వెల్లడించారు. అదేవిధంగా జిల్లా రాజకీయాలను ఖర్గేకి వివరించారు. పార్టీ పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లారు. హైకమాండ్ నుంచి సానుకూల స్పందన వచ్చిందని కొండా దంపతులు పేర్కొన్నారు. కాగా, ఇటీవల మేడారంలో పర్యటించిన సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి.. పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వరంగల్ జిల్లా రాజకీయాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జోక్యం చేసుకుంటున్నారంటూ కాంగ్రెస్ నేత కొండా మురళి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో పొంగులేటి పెత్తనం ఏంటని ఆయన ప్రశ్నించారు. దీనిపై ఏఐసీసీకి ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖలో పొంగులేటి జోక్యంపై పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేకు ఫిర్యాదు చేశారు. మేడారం టెండర్ల వ్యవహారంపై ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పొంగులేటి సొంత కంపెనీకి పనులు ఇప్పించుకున్నారని అందులో ఆరోపించారు. ఈ వ్యవహారంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీలతోపాటు మీనాక్షి నటరాజన్‌కు సైతం కొండా మురళి ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో హైకమాండ్ నుంచి సానుకూల స్పందన వచ్చినట్లు ఆయన తెలిపారు.

# మఖ్తల్ లో ఘనంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు

## ఆకట్టుకున్న స్వయం సేవకుల పథ సంచలన్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి):





వ్యక్తిని మహోన్నత వ్యక్తిగా వసుదైక కుటుంబం నిర్మాణానికి దేశ ధర్మ ఐక్యతకు పాటుపడే విధంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పనిచేస్తుందని సంస్కార భారతి ప్రాంత సహకార దర్శి చక్రవర్తి వేణుగోపాల్ అన్నారు. వ్యక్తి నిర్మాణం సంస్కరణతో దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమన్నారు . వంద సంవత్సరాలే కిందట ఐదు మంది స్వయం సేవకులతో ప్రారంభమై నేడు లక్షలాది శాఖలతో కోట్లాదిమంది స్వయం సేవకులతో దేశానికి ధర్మానికి స్వయంగా తన్ను తానుగా అర్పించుకోవడమే లక్ష్యం వైపు ఆర్ఎస్ఎస్ వ్యక్తిని సంస్కరిస్తుందని ఆయన అన్నారు. మఖ్తల్ పట్టణ కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణలో శనివారం సాయంత్రం 6 గంటలకు రాష్ట్రీయ స్వయంసేవక సంఘ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి.
ఉత్సవాల్లో భాగంగా పథ సంచలన్ కార్యక్రమాన్ని రేడియంట్ పాఠశాల నుండి నుంచి ప్రారంభమై పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం. అంబేద్కర్ నగర్. బురాన్ గడ్డ,ఆజాద్ నగర్ చౌరస్తా,నేతాజీ నగర్, మారుతి నగర్,యాదవ నగర్ ప్రధాన రహదారి గుండా శతాబ్ది ఉత్సవాలు జరిగే బహిరంగ సభ వరకు కొనసాగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ 1925లో మహారాష్ట్రలోని నాగపూర్ పట్టణంలో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా. విదేశాలలో విస్తృత శాఖలతో, విభిన్న రంగాల్లో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాల్లో పనిచేస్తుందని ఆయన అన్నారు.




హిందువుల్లో ఐక్యతనుఆర్ఎస్ఎస్ శాఖ ఆధారంగా సంఘం పెంపొందిస్తుం దన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయ పరిచే సనాతనధర్మ జీవన విలువలు హిందుత్వంలో ఉన్నా యన్నారు. అందుకు నేటి యువత స్మార్ట్ ఫోన్లో కాలం వృధా చేయకుండా రోజు గంట శాఖలకు వెళ్లి వ్యక్తిగా సంస్కరించుకోవాలని దేశాభిమానం పెంపొందించు కొని వ్యక్తి సంస్కర్ణ నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పథ సంచలన్ దాదాపు 600 మంది స్వయం సేవకులకు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ శ్రీరామ్,డాక్టర్ అనిల్,మహిళలు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 14న బీసీ కులాల బంద్..

మొదటిపేజీ తరువాయి..

రాజకీయ పార్టీలు, కుల సంఘాలు బంద్‌కు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బంద్‌కు బీజేపీ మద్దతు ఇవ్వాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరడం జరిగిందని తెలిపారు. దీనిపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కిషన్ రెడ్డి చెప్పారని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక కోర్టులు జోక్యం చేసుకోవడం ఏంటని ప్రశ్నించారు. బీసీ సంఘాలు ఇప్పటికే పెద్ద ఎత్తున రౌండ్ టేబుల్ సమావేశం, నిరసనలు, ధర్నాలు చేస్తున్నారని ఎంపీ ఆర్.కృష్ణయ్య వెల్లడించారు.

# బెంగాల్లో మరో దారుణ ఘటన

మొదటిపేజీ తరువాయి..



యువతి శుక్రవారం రాత్రి పానీపురి తినేందుకు తన స్నేహితుడితో కలిసి కాలేజీ నుంచి రాత్రి 8:30 గంటల సమయంలో బయటకు వెళ్లింది. చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో గమనించిన రాకాసిమూకలు దుర్మార్గానికి ఒడిగట్టారు. అమ్మాయితో ఉన్న అబ్బాయిని పక్కకు నెట్టేసి గట్టిగా కొట్టారు. ఆ అమ్మాయిని దుర్మార్గులు కాలేజీ వెనకాల ఉన్న అడవిలోకి లాక్కెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం బాధితురాలి ఫోన్ లాక్కుని దూరంగా పడేసి అక్కడి నుంచి పారిపోయారు. విద్యార్థిని స్నేహితుడు జరిగిన విషయమంతా తన హాస్టల్ లోని విద్యార్థులకు చెప్పగా అందరు కలిసి బాధితురాలిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. బాధితురాలి పేరెంట్స్‌కు జరిగిన విషయం తెలియజేయగా.. ఒడిషాలోని జలేశ్వర్ నుంచి బయల్దేరి పశ్చిమ బెంగాల్ కు చేరుకున్నాయి. తమ కూతురికి జరిగిన ఘటనపై గుండెలవిశేలా రోదించారు. తక్షణమే ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కాలేజీలో సరైన భద్రతా చర్యలు లేవని యాజమాన్యంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మరోవైపు ఈ ఘటనపై దుర్గాపుర్ న్యూ టౌన్‌షిప్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. పశ్చిమ బెంగాల్ మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి షశి పంజా మాట్లాడుతూ.. విద్యార్థిని చికిత్స పొందుతోందని, వైద్యులు అప్రమత్తంగా ఉండి చికిత్స అందిస్తున్నారని చెప్పారు. యువతిపై సామూహిక అత్యాచారం చేయడం దారుణమని పేర్కొన్నారు. పోలీసుల విచారణపై తల్లిదండ్రులు నమ్మకంతో ఉన్నారన్నారు. ఇలాంటి నేరాలను రాజకీయం చేయవద్దని కోరారు. మరోవైపు కాలేజీ నుంచి రాష్ట్ర ఆరోగ్య శాఖ నివేదికను కోరింది. మహిళా జాతీయ కమిషన్ ఒక బృందం దుర్గాపుర్‌కు వెళ్లి బాధితురాలు, ఆమె తల్లిదండ్రులను కలవడం కోసం సిద్ధమవుతోంది.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పోరేషన్

మొదటిపేజీ తరువాయి..

వల్ల శ్రమ దోపిడీకి గురవుతున్నారు. ప్రైవేటు రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇవ్వడం లేదు. సుమారు 20శాతం వరకు వేతనాల్లో కోత విధించడంతో పాటు.. జీతాలు కూడా ఆలస్యంగా ఇస్తున్నారు. ఉత్తర్ ప్రదేశ్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ఇటీవల కేబినెట్ తీర్మానం చేసింది. తెలంగాణలో కూడా అదే తరహా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో చిన్నారెడ్డి వివరించారు. దంఈఓత నిరుద్యోగులకు ఊరట దక్కుతుందని అన్నారు. అలాగే అవసరమున్నచోట ప్రభుత్వమే రిక్రూట్ చేసుకోవచ్చన్నారు.

# రేవంత్ నల్లమల పులి కాదు.. నల్లమల పిల్లి

మొదటిపేజీ తరువాయి..

మహారాష్ట్ర 74 టీఎంసీల నీటిని ఆపుకుంటే మన పరిస్థితి ఏంటి? కింద గోదావరి, పైన కృష్ణా నీళ్లు వాళ్లు తీసుకుపోతే మనతెలంగాణకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు.మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. హరీష్ రావు మాట్లాడుతూ.. "రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు... నల్లమల పిల్లి" అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పొరుగున ఉన్న రాష్ట్రాలు కృష్ణా, గోదావరి జలాలను తరలించుకుని పోతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి మాత్రం తెలంగాణ ప్రయోజనాల్ని కాపాడటంతో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఇటీవల రేవంత్.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను పరామర్శించేందుకు ఇటీవల కర్ణాటకకు వెళ్లిన రేవంత్ రెడ్డి, అక్కడి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి శివకుమార్‌తో ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపు అంశంపై ఎందుకు మాట్లాడలేదని హరీశ్ రావు ఏకీపారేశారు. ఆల్మట్టి డ్యామ్ వల్ల తెలంగాణ ఎడారిలా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.సొంత పార్టీ అధికారంలో ఉన్న మరో రాష్ట్రంకు.. రేవంత్ రెడ్డి కనీసం కూర్చుని మాట్లాడి సమస్య పరిష్కరించలేని స్థితిలో ఉన్నారన్నారు. కనీసం రాహుల్ గాంధీతో అయిన మాట్లాడిఈ సమస్యకు పరిష్కారం కోసం చొరవ చూపలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి కేవలం ఢిల్లీకి బ్యాగులు మోయడమే కాదని, కానీ తెలంగాణ బాగోగులను కూడా పట్టించుకోవాలని సెటైర్ లు వేశారు. ముఖ్యంగా.. ఏపీ 463 టీఎంసీలు, కర్ణాటక 112 టీఎంసీలు, మహారాష్ట్ర 74 టీఎంసీల నీటిని ఆపుకుంటే మన పరిస్థితి ఏంటి? కింద గోదావరి, పైన కృష్ణా నీళ్లు వాళ్లు తీసుకుపోతే మనతెలంగాణకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. తరచూ తనను తాను 'నల్లమల బిడ్డ' అని చెప్పుకునే తిరిగే రేవంత్ రెడ్డి.. కనీసం నల్లమలను ఆనుకుని ప్రవహించే కృష్ణా నదికి, మహబూబ్ నగర్ జిల్లాకు నష్టం జరుగుతుంటే ఏంచేస్తున్నారని మండిపడ్డారు. అందుకే రేవంత్.. నల్లమల పులివా, పిల్లివా, ఎలుకవా?.. అంటూ ఏకీపారేశారు. ఒక వేళ పులి అయితే గర్జించేవాడివి. పిల్లివి, ఎలుకవు కాబట్టే మౌనంగా ఉన్నావంటూ హరీష్ రావు ఏకీపారేశారు.

# 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

## బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు

హైదరాబాద్,అక్టోబరు11(ప్రజాజ్యోతి): తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మరోసారి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు



42శాతం రిజర్వేషన్‌ల జీవోను, ఎన్నికల నోటిఫికేషన్ అమలుపై హైకోర్టు స్టే ఇచ్చినందున సుప్రీంకోర్టుకు వెళ్లి అప్పీలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అక్కడ వెసులు బాటు దొరుకుతదని ఆశిస్తున్నట్లు తెలిపారు. రిజర్వేషన్లు ఆపటంలో అసలైన ముద్దాయి బీజేపీ అని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. గవర్నర్ దగ్గర బిల్లుని పెండింగ్ లో ఉంచారని.. గవర్నర్‌ను నియమించేది ఎవరని ప్రశ్నించారు. మూడు చట్టాలు ఒక ఆర్డినెన్సు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. బీసీలకు నోటి దాకా వచ్చిన ఫలాలను అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉందన్న ఆయన.. మోదీ బీసీ ప్రధాని అని చెప్పుకునే బీజేపీ నేతలు, బీసీ రిజర్వేషన్ బిల్లుపై ఎందుకు ఒత్తిడి తీసుకురావటం లేదు? అని ప్రశ్నించారు. ఏపీ ప్రాజెక్టు బనకచర్ల విషయంలో చేయాల్సింది అంత చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ఉదాసీనత వల్ల జీవో ఇచ్చారని దుయ్యబట్టారు.

అశ్రునివాళి



కీ॥శే॥ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి గారు
మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి
శ్రీరాంసాగర్ జలాల ప్రదాత, మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మా నాన్న కీ.శే. రాంరెడ్డి దామోదర్‌రెడ్డి గారి అకాల మరణం తీరని లోటు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..
శోకతప్త హృదయాలతో...
కుమారుడు - కోడలు
రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి - శిరీష
మనుమడు
రాంరెడ్డి శ్రీయాన్
కార్యస్థలం - సంతాపసభ - ఇష్టబంతి
తేది. 12-10-2025 ఆదివారం, మినీ స్టేడియం హైవే ప్రక్కన, తుంగతుర్తి, జి॥ సూర్యాపేట.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967